
ఆంధ్రసచిత్రవారపత్రిక



27-12-71
55 పైసలు


అధిక దిగుబడికి
అధిక
పోషణనిచ్చే
ఎరువులు ముఖ్యం
గ్రోమోర్
14-35-14
GROMOR
N-P-K
14-35-14
GROMOR
AMMONIUM PHOSPHATE
28-28-0
గ్రోమోర్
28-28-0
చేనుకు చేవ,
కు రొక్కం-గ్రోమోర్
AIYARS CF 479 TL
coromandel
gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

National నిప్పో

లీక్-ప్రూఫ్ బ్యాటరీలు

చిరకాలపు మన్నికతో కూడిన సాటిలేని శక్తిగలవి

నిప్పో హైపర్ మరియు హై-టాప్ బ్యాటరీలలో ఎలక్ట్రోలిటిక్ మేంగనీస్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది బ్యాటరీయొక్క శక్తినీ, మన్నికను అధికం చేస్తుంది. అంతేగాకుండా బ్యాటరీ దానంతటదే శక్తిని పోగొట్టుకోవడాన్ని తగ్గిస్తుంది.

మెటల్ జాకెట్ వలన రక్షణ

పేటెంట్ చేయబడిన లీక్‌ప్రూఫ్ నిర్మాణంగల నిప్పో బ్యాటరీలు లోపల వినైల్ కేసింగ్ గలిగి మెటల్ జాకెట్‌తో నిర్మింపబడ్డాయి. దీనివలన మీ ఉపకరణములకు హాని చేసే తేమ, లీకేజ్ నిరోధింపబడుతుంది.



జపాన్ దేశపు నేషనల్ వారి సాంకేతిక విజ్ఞానంతో

ఇండో నేషనల్ లిమిటెడ్ వారిచే తయారుచేయబడినవి

లోకం పోకడ — ఊమెన్



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం ; 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం : 27-1
ఆనందనామ సం. మార్గశిరమాస ఐ. త్రయోదశి
సంపుటము : 68 సంచిక : 15
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
★
సంవత్సర చందా – రు. 31–20 పై.
ఆరుమాసాల చందా – రు. 15–60 పై.
విడిప్రతి వెల 55 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.

విషయానుక్రమణిక

అట్టమీదబొమ్మ :
జయసుధ
(ఫొటో : కె ఆర్. వి. భక్త)

పై వారమే

కన్నప్రేమ - కొన్నప్రేమ (కథ)

మనలో మాట

మా పాఠకులకు, రచయితలకు, ప్రకటన కర్తలకు, ఏజెంట్‌లకు అందరికీ క్రిస్‌మస్ శుభాకాంక్షలు.

ఈ వారం నుంచీ శ్రీ సూరత్తు వేణుగోపాలరావుగారి నాటకం డైవోర్స్ – '70 ప్రారంభించాము. రచయిత లోగడ(25–1–'74) గాలి పటాలు అనే నాటకంద్వారా మా పాఠకులకు సుపరిచితులు. అత్యున్నత స్థాయి పోలీసు ఉద్యోగి (ఇనస్పెక్టర్ జెనరల్ ఆఫ్ పోలీసు) అయినా సాహిత్యరంగంలో మంచి ప్రవేశం కలిగి అనేక నాటకాలు వ్రాస్తూంటారు. "నేరస్తులు – నేరాలు" వీటికి సంబంధించి కూడా వారెన్నో గ్రంథాలు వ్రాశారు.

*　*　*

సినిమా తారల చిరునామాలు కోరుతూ కొందరు రాస్తున్నారు. తారల చిరునామాలు యివ్వటం ఎంత మాత్రం మాకు సాధ్యం కాని పని.

రెండూ - ఒకటి

— డా॥ సి. నారాయణరెడ్డి

మేకులలో
శోకంలో
నిందలలో
నెత్తురులో
　　　　ఒక దరహాసం
శాంతిలో
సహనంలో
ఆహుతిలో
ఆత్మ ధృతిలో
　　　　ఒక ఆర్తనాదం
ఏమిటది ?
ఒకటి క్రీస్తులా ఉంది.
అయితే మరొకటి – గాంధీ ★

శ్రీ జలగం వెంగళరావు పాలనలో ఒక ఏడాది : సమీక్ష

— తిరుమల రామచంద్ర


"ఆంధ్రప్రదేశ్ విభజన ప్రసక్తే లేదు. ఏ ఉద్యమాలు వచ్చినా, ఆంధ్రప్రజలను చీల్చలేవు. ఆంధ్ర ప్రజలలో వైషమ్యాలు కలిగించేవారు తమ కుట్రలను మానుకోవడం మంచిది" అనిముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పదే పదే అంటూండడం తెలుగువారికందరికీ తెలుసు. ఈ మాటలే ఆయన నిరుడు 1973 డిశంబర్ 10 వ తేదీన రాత్రి 7—45 కు ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించి నప్పుడు తొలిసారిగా ప్రకటించారు. అప్పుడు పలువురు "ఈయన ఏం చేస్తాడో చూద్దాం! మహా చెప్ప వచ్చాడు!" అని వెక్కిరించకనూ పోలేదు. బహుశా వారు హోంశాఖా మంత్రిగా శ్రీ వెంగళరావు సాధించిన విజయాలను, ఉక్కుమనిషని, గట్టిమనిషని యావద్భారతంలోను పొందినపేరును మరచి వుంటారు.

శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా అడుగు పెట్టారో లేదో, తాము పదే పదే అన్న మాటలను చేతలుగా మార్చడానికి పూనుకొన్నారు. తెలుగు వారిలో సర్వసమైక్యం తీసుకురావడానికి మొదటి మెట్టుగా ఆనంద ఉగాదికి అఖిలభారత తెలుగు సాంస్కృతికోత్సవాలను జేగీయమానంగా జరిపారు. దానితో దేశంలో తెలుగు వారంతా తమలోని అపోహలు తొలగించుకొని సమాన భావాలు సమర్థించుకొని ఏకం కావడానికి నారులు పడ్డాయి. ఆ నారులు ప్రపంచ తెలుగు మహాసభగా చిగిర్చి ప్రపంచ తెలుగు సాంస్కృతిక సంస్థగా శాశ్వతంగా ఫలిస్తున్నాయి. తెలుగు అధికారభాషగా తాలూకా స్థాయిలో అమలు పరచడం, అది వచ్చే సంవత్సరం నుంచి జిల్లా స్థాయిలో వ్యాపించడానికి, రాష్ట్రస్థాయిలో వికసించడానికి అధికారభాషా కమిషన్ ఏర్పడింది. భాష రక్తం వంటిది. దానిలాగే జీవనాడులలో ప్రవహించేదీసి. దానిని పట్టుకుంటే సమైక్యం పటిష్ఠం కాగలదన్న రహస్యం గ్రహించారు శ్రీ వెంగళరావు. దీనితో తెలుగుభాషకు గౌరవం పెరిగింది. దీనివల్ల ఇతర భాషల వారు భయపడుతారేమోనని "ఉరుదూను చిన్న చూపు చూడబోము" అని ఆయన స్పష్టంగా చెప్పారు.

ఒకమారు ఒక సోదర పాత్రికేయుడు ప్రశ్నించాడు. "అయ్యా మీరు ఏ ప్రాంతంవారండీ"? అని "నేను అన్ని ప్రాంతాల వాడిని" అని ఆయన శర్షీమని జవాబిచ్చారు. అవును! సమైక్యం వూపిరిగా వున్న వ్యక్తి మరేమి జవాబిస్తాడు?

సమైక్య సాధనకు ఆయన షట్సూత్ర ప్రణాళికను పూర్తిగా అమలు పరచారు. దీని అంగంగా కేంద్ర విశ్వ విద్యాలయం ఏర్పడింది. వైస్‌ఛాన్సలర్ నియమింపబడినారు. ప్రత్యేకాధికారి ఏర్పడ్డారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల అభివృద్ధికి మూడు డెవలప్‌మెంటు బోర్డులు నియమించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకాలు అమలుకావడం ఆరంభమయింది. నిజమే ఆర్థికాభివృద్ధి భావసమైక్యాన్ని బలపరుస్తుంది. పంచవర్ష ప్రణాళికలో ఈ సంవత్సరానికి కేంద్రం 90 కోట్లు కేటాయించడం ముఖ్యమంత్రి ప్రయత్న ఫలితం.

హైదరాబాద్ అభివృద్ధికి సాధించిన పది కోట్లలో కోటి రూపాయలు విడుదలయాయి. "స్థానికుడు" అన్న పదానికి క్లాలేజిలలో స్థానా



వరకు నిర్వచనం జరిగింది. ఉద్యోగాల విషయం త్వరలో జరుగనున్నది. ప్రభుత్వోద్యోగుల జీతాలు పెంచారు.

వ్యవసాయాభివృద్ధి పథకాల ముందంజ చెప్పనక్కర లేదు. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ. లెవీ ధాన్యం సేకరణ ఎక్కువగా జరిగింది. గనుక ఈ ఆధారంపై నాగార్జునసాగర్‌కు 100 కోట్లు అదనంగా ఇవ్వాలని కేంద్రం పై ఒత్తిడిచేయడం జరిగింది. నాగార్జునసాగర్ ఎడమకాలువనీరుహుజూరునగర్ తాలూకాకు వదలడం జరిగింది. ఎడమకాలువకు శ్రీ థార్ నీరువదలారు. కొల్లేరు ప్రాంతం అభివృద్ధికి 10 కోట్ల రూపాయల పథకం తయారయింది. విశాఖ ఉక్కు కర్మాగారం తప్పక వస్తుందనే నమ్మకం కలిగింది. 13 గ్రామీణ ఉక్కు కర్మాగారాల స్థాపన పథకం 'యాచారం'లో ప్రారంభం కావడంతో.

ఇబ్రహీం పట్టణంవద్ద థర్మల్ స్టేషన్ ప్రారంభమయింది. నాగార్జున సాగర్ ఆయకట్టుకు ఎంతో లాభదాయకమైన ఒడికుడి—బీబీనగర్ రైలు మార్గానికి ప్రారంభోత్సవంజరిగింది. గోదావరి రైలు రోడ్డు వంతెనకు ప్రారంభోత్సవంకావడంతో రవాణా వ్యాపారం పెరగడానికి అపార సౌకర్యం కలిగింది.

ఇక పరిశ్రమల రంగంలో చిన్న పెద్ద పరిశ్రమలకు అవసరమైన యంత్రాలకోసం విదేశాలతో ఒప్పందాలు జరిగాయి. విజయవాడ—గుంటూరులు

డాక్టర్ సలహాలు!



పి. యం. గుంటూరు.

నాకు కవల పిల్లలు కలిగారు. కాన్పులో గుర్రపు వాతము వచ్చి 3 రోజులు బాధపడ్డాను. కాన్పుముందు ఒంటికి నీరు వచ్చినది. మరల కాన్పువస్తే తిరిగి గుర్రపువాతము వస్తుందా ?

ప్రతి 'కాన్పు'కి గుర్రపువాతం వస్తుందని ఏ శాస్త్రంలోనూ లేదు.

కవల పిల్లలు కలిగినందువల్ల, గర్భసంచీ మామూలు గర్భిణి స్త్రీలకన్నా పెద్దదిగా ఉండటం వల్ల, కాళ్లకివెళ్లే (లేకకాళ్లనుంచివచ్చే) రక్తనాళములకు అవరోధం ఏర్పడటంవల్ల, వాపులు ఏర్పడవచ్చును. ఇదిగాక ఇద్దరు శిశువులకు 'రక్తం' అవసరమవటంవల్ల తల్లికి 'అనీమియా' ఎక్కువగా ఉంటుంది. ఇలా రావటానికి 'టాక్సీమియా' అనేది మరోక కారణం.

ఏదైనా తిరిగి అలా అవుతుందని ఇప్పటి నుంచే, ఆదుర్దా పడక, గర్భ సమయంలో, తరచూ వైద్యుల చేత పరీక్షింపుకోవటం ఉత్తమం.

ఎన్. పి. ఎస్. వాల్తేరు.

నా భార్య వయస్సు 26 సం.లు. 2 సం. నుండి భోజనానంతరము కడుపులో నెప్పివస్తోంది. అర గంటపైగా ఉంటుంది. డాక్టర్ల సలహాతో మందులు వాడాము. మందు వాడిన 10 రోజులు బాగుంటోంది.

భోజనము చేసిన తర్వాత కడుపునెప్పి రావటం, చిన్న ప్రేవులలోని మొదటి భాగం అయిన 'డుయోడినం'లో పుండు ఏర్పడటం, లేక అక్కడ మార్గ బంధ మేర్పడటం వలన అయి ఉండవచ్చును.

వీటిని గురించి విశదంగా ఆంధ్రపత్రిక— దిన పత్రికలో డాక్టరు కబుర్లు అనే శీర్షికతో (ప్రతి సోమవారం) తెలియ చేశాను. (తేదీలు 12.8.74, 19—8—74, 26—8—74)

పి. ఎస్. శ్రీకాకుళం.

మా నాన్నగారికి నాలుగు నెలలుగా కీళ్లవాతం వచ్చి నడవలేకుండా ఉన్నారు. ఎన్నో మందులు వాడాము గుణం కన్పించలేదు.

కీళ్లవాతం వయసుమీరిన వారిలో—'ఆస్టియో ఆర్థ్రైటిస్' అనే దానివల్ల రావటం— సహజం, ఇదికాకుండా చాలా కాలంగా ఉండే 'రుమటాయిడ్ ఆర్థ్రైటిస్' మొదలగు వాటివల్ల కూడా కీళ్లనెప్పులు రావచ్చును. వయస్సు మీరిన వారిలో వచ్చే కీళ్లనెప్పులు—మామూలుగా ఒక వస్తువును తరచు వాడటంవల్ల అరిగి పోయినట్లుగానే—ఎముకలు రాపిడివల్ల—అరిగిపోయి—అక్కడి నరములు రాపిడిచెంది నెప్పులు ఏర్పడతాయి. వీటికి మందులు వాడితే కొన్ని రోజులు నెప్పులు ఉండవు తిరిగి కొన్నాళ్లకు యధావిధిగా వస్తూ ఉంటాయి.

పి. ఎస్. మద్రాస్.

నా వయస్సు 28 సం.లు 8 నెలల క్రితంపూపిరి తిత్తులు, పొట్టకలిసేచోట నొప్పి రావటము మొదలయింది. మొదట కుడివైపు తర్వాత ఎడమ వైపు వచ్చింది. ఎక్స్‌రే తీయించి, రక్త, మల పరీక్షలు చేయించాము. రక్తంలో ఇస్నోఫీలియా ఉన్నది. మందులు వాడాము నొప్పి మాత్రం తగ్గలేదు. ఇంకా అప్పుడప్పుడూ వస్తోంది.

'ఇస్నోఫీలియా' అనేది రానురాను ఫాషన్ డయాగ్నోసిస్‌గా మారుతున్నది. శరీరంలో ఉన్న రోగం సరిగా పట్టుబడకపోతే నెత్తురులోని తెల్లకణములలో ఒక భాగమైన 'ఇస్నోఫిల్స్'— ఎక్కువగా ఉన్నాయని రోగులకు సర్దిచెప్పటం సహజమైపోయింది. (వైద్యేతరులు ఇలా చెప్పేవారిలో ఎక్కువ) మీరు 'పెప్టిక్' అల్సర్ ఉన్నదా లేదా అని పరీక్ష చేయించుకోవటం అవసరం.

టి. జి. కె. బళ్లారి.

వేసక్టమీ అయిన తర్వాత ఎన్ని సంవత్సరములైన రివర్సు ఆపరేషన్ చేయించవచ్చును ?

'వేసెక్టమీ' తర్వాత తిరిగి పిల్లలు కావాలనుకొంటే—'రివర్సు' ఆపరేషన్‌కి కాలపరిమితిలేదు. ఎప్పుడయినా చేయించుకోవచ్చును.

ఈ ఆపరేషన్, "మెడికల్ కాలేజి హాస్పటల్స్"లో చేస్తారు. ఉదాహరణకు మద్రాసులో కీల్పాక్ మెడికల్ కాలేజి హాస్పటల్—

ఇది ఎందుకు వ్రాసానంటే చాలామంది ఈ ఆపరేషన్ ఎక్కడ చేస్తారు అని ఉత్తరాలు వ్రాయటం వల్లనే! అలా వ్రాసినవారు—వారి సందేహాలను తిరిగి వ్రాయవద్దని కూడా మనవి.

ఎస్. ఆర్. జె. ఎల్— చిత్తూరు.

నాకు 7 సం. క్రితం మా వారినుండి ఒక విధమైన జబ్బు వచ్చింది. మొదట మర్మస్థానములో కొద్దిగా దురదతో చిన్న పుండు లేచింది. తరువాత దానంతట అదే పోయింది ఈ విధముగా 10 నెలలకు సంవత్సరానికి ఒక సారి వస్తోంది. ఇప్పుడిప్పుడు కంటిలో అటువంటి పుండు వస్తూ వుంటుంది. కాళ్ళకు, మోకాళ్ళ క్రింది భాగంలో కొద్దిగా దురదతో పొక్కులు కడుతున్నాయి. ఏ ఏ మందులు వాడాలి తెలుపండి.

సాధారణంగా 'సుఖరోగాలు' పురుషుల మూలంగా స్త్రీలకు అంటుతాయి. మీరు నెత్తురు పరీక్ష (వి. డి. ఆర్. ఎల్) చేయించుకొని— అందులో 'సిఫిలిస్' ఉన్నదని తేలిన తర్వాత—"పి. ఎ. ఎం." ఇంజెక్షన్లు— వైద్యుల పర్యవేక్షణలో వాడవలసి ఉంటుంది. మీరు వ్రాసినదాన్ని బట్టి ఈ రోగం రెండవదశలో ఉన్నట్లు తెలుస్తున్నది.

బి. కె— హైదరాబాద్.

నా వయస్సు 23 సం. లు. గత 4 సం. లుగా విపరీతమైన కడుపు నెప్పితో బాధ పడుతున్నాను. కడుపులో ఏదో ఉండలాగా తిరుగుతూ ఉన్నట్లుంటుంది. సూదులతో పొడుస్తున్నట్లు ఉన్నది. ఎన్ని మందులు వాడినా ఫలితం కనబడటం లేదు.

ఈ లక్షణాలు, 'పెప్టిక్ అల్సర్' ని సూచిస్తున్నాయి ఈ 'కడుపులో పుండు' దీర్ఘకాలంగా ఉండటం వల్ల, ఆ చోట "ఫైబ్రస్ టిష్యూ" ఏర్పడి, ఆహార మార్గానికి అవరోధం ఏర్పడుతుంది. ఇలా జరిగినందువల్ల, కడుపు ఉబ్బరం, ఉండలాగా తిరగటం, వాంతులు రావటం జరుగుతుంది. దీనిని 'బాల్ రోలింగ్ మూవ్‌మెంట్' అంటారు. ఈ పరిస్థితి ఏర్పడిన వారికి శస్త్ర చికిత్స— ఎక్కువగా ఫలితాన్నిస్తుంది. వివరాలకు— ఆంధ్రపత్రిక— దినపత్రికలో 'డాక్టరు కబుర్లు' శీర్షిక ఆగస్టు 12, 19, 26 తేదీలలో చూడండి. ●

మధ్య మంగళగిరి వద్ద పైర్క్ష—ట్యూబులయంత్రాగారం నెలకొంటుంది. సింగరేణి బొగ్గుగనుల ఎంరణ మానుగూరు వద్ద కొత్త బొగ్గుగని త్రవ్వకం జరిగింది. విజయవాడ వద్ద రైల్వేవ్యాగన్ల కర్మాగారానికి శంకుస్థాపన జరిగింది. వజ్రాసామాన్యాని బొగ్గు సరఫరా చేయడం కోసం ఖమ్మంజిల్లా రామకృష్ణాపురంలో, లో టెంపరేచర్ కార్బనైజేషన్ కర్మాగారం నెలకొంటున్నది. భద్రాచలంలో 30 కోట్ల రూపాయలతో కాయితం తయారీ కర్మాగారం, కర్నూలులో కాయితం, వనస్పతి ఫ్యాక్టరు స్థాపిస్తారు. చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి

ఒక ఏడాది సమీక్ష

ఒక కార్పొరేషన్ నెలకొల్పబడింది. దానికి ఒక ప్రత్యేకాధికారి కూడ నియమించబడినారు

నేటి బాలబాలికలే రేపటి పౌరులు గనుక, వారి లేలేతమనసులలో సమైక్య సామరస్య బీజాలు నాటడం కోసం, వారి హృదయాలు వికసించి, వారి బుద్ధి వృద్ధిచెంది, వారు దేశానికి అన్ని విధాల సేవచేయడం కోసం బాలల ఎకాడెమీ స్థాపించబడింది.

ఇలా ఈ సంవత్సరం 1973 డిశంబరు నుండి 1974 డిశంబరు వరకు—జరిగిన మంచి పనులు ఎన్ని ఏకరువు పెట్టగలము? ఆర్థికంగా అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందినప్పుడే సమైక్యం సుదృఢం కాగలదన్న కిటుకును గ్రహించిన శ్రీ వెంగళరావు తలపెట్టిన, తలపెట్టనున్న కార్యక్రమాలను ఎంతని వర్ణించగలము?

ఆనందనామ సంవత్సరం రానున్నదనగా సేహాభిలాషానందంతో ముఖ్యమంత్రిగా అడుగు పెట్టిన శ్రీ వెంగళరావు అక్షయంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూ అక్షయ సంవత్సరంవరకైనా, ఒక పుష్కరంపాటైనా రాష్ట్రానికి సేవ చేయాలని ఆశించడం అన్యాయం కాదనుకుంటాను ★

ముప్పూరు జ్ఞానులు

— గెనిసెట్టి.

అదిగో ! అదిగో ! అల్లదిగో
అంబరమందున మెరయుచున్నది
అందాలొలికే దివ్యతార అది

అవనికంతటికి రక్షకుడై
అవతరించెను ప్రభువంచు
తళ తళ కాంతుల మెరయుచున్నది !

అరుగో! అరుగో! అల్లరుగో
తరలిరి ముప్పురు జ్ఞానులు
ఉష్ట్ర వాహనము లధిరోహించి
ఉడుపు చూపెడి మార్గమునంటి

గగన వీధిని కదలి పోయెడి
తార నిలిచెను పూరి వెలుపలి
పూరి యింటిపై గురుతుగ తాను !

ఒంటెలు దిగిరి ఒసరుగ జ్ఞానులు
ప్రభువును జూడ పశుల శాలలో
ప్రవేశించిరి ప్రమోద మొప్పగ

పాత్తి గుడ్డలతో రాతి తొట్టిలో
పొలుపుగ నుండిన శిశువును గాంచి
ఆనందములో మునిగి పోయిరి !

"ఒగదుద్ధారక! జయకర శీలా !
నీవు పుట్టుటకు నెలవే దొరకక
పశుల శాలలో వసతి కుదిరెనా

విచిత్రమైనది వినోదమైనది
విశ్వదాతయగు ప్రభుని లీల" అని
వినుతించిరి ఘన దేవుని క్రియలను !

జనని మరియకు బాల యేసుకు
జ్ఞానులు ముగ్గురు సాగిల పడిరి
"పుడమిని మర్త్యులు పాప పంకమున
పొరలు చుండగా ఉద్ధరించుటకు

నర రూపమ్మున అవతరించిన
పరమాత్మా ! ఓ పతిత పావనా !
అందుకొనుము మా వందనమ్ములను"

అనుచు క్రీస్తును స్తోత్రము జేయుచు
కనకము బోళము సాంబ్రాణియును
కానుకలిచ్చిరి భక్తి మీరగ !

వారఫలం
మహేష్

27-12-1974 శుక్రవారం మొదలు 2-1-1975 గురువారం వరకు

మేషం :— వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది వారం ఆఖరులో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది

వృషభం — మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది వృత్తిలో అనుకూల వార్తలను వింటారు వారం ఆఖరులో సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషి చేయవలసి వస్తుంది స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి పుణ్యకార్యాలు చేస్తారు


మిథునం — వృత్తి వ్యాపారాలు బాగుంటాయి మీ ప్రయత్నాలు ఫలిస్తాయి ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది వారం ఆఖరులో సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది విలాస వస్తువులుకొంటారు

కర్కాటకం — అనవసరమైన శ్రమ కలుగుతుంది సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభించగలవు స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వ్యతిరేకమైన సమాచారం అందగలదు

సింహం — మీ ప్రయత్నాలు ఫలిస్తాయి వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది వారం మధ్యలో ఉద్యోగంలో శ్రమకు గురికాగలరు మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది

కన్య — మీ కంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసివస్తుంది సజ్జనసాంగత్యం లభిస్తుంది ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో శ్రమ కలుగుతుంది స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది దైవకార్యాలు నెరవేరతాయి

తుల — మీ కార్యక్రమాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది ఎంతానానికి సౌఖ్య సంఘటనలు లభిస్తాయి



వృశ్చికం — మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో వృత్తి వ్యాపారాలుబాగుంటాయి రావలసిన డబ్బు అందగలదు అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి బంధుమిత్రులను కలుసుకొంటారు

ధనుస్సు — మీ ప్రయత్నాలు ఫలిస్తాయి ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారం మధ్యలో అనుకూలమైన మార్పులు వస్తాయి వృత్తిలో ఆదాయం బాగుంటుంది స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు సాటివారిలో గౌరవం లభిస్తుంది

మకరం :— మీ అంచనాలు తారుమారు కాగలవు ప్రయాణాలు వాయిదా పడతాయి భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి ఉద్యోగంలో గౌరవం లభించగలదు వారం ఆఖరులో చికాకులు ఏర్పడతాయి స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి ఆడంబరంకోసం వ్యయం జరుగిందది

కుంభం :— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి మిత్రుల సహాయం లభిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది సాటివారితో వాద ప్రతివాదాలు తగవు వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగానెరవేరతాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది అలంకార వస్తువులు కొంటారు

మీనం :— మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది వృత్తిలో ఆదాయం పెరుగుతుంది సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు మార్పులు రావచ్చు స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు

పోస్ట్ మాన్ అందిచ్చిన శుభలేఖని చదువుకుని, ఉండలా నలిపేసి, పిడికిలిలో బిగించి, పళ్ళు కొరుకుతూ,

"పాతికవేల కట్నంతో నేను తెచ్చిన సంబంధం కాదని, కానీ, కట్నం లేకుండా ఈ సంబంధం చేసుకుంటూరా!? చూస్తా, ఈ పెళ్ళెలా జరుగుతుందో?!" అనుకున్నాడు భూపతి

* * *

పెళ్లి పందిరి పచ్చని తోరణాలతో, మంగళ వాద్యాలతో కళకళలాడుతోంది కొత్తబట్టలు కట్టుకుని, ఆనందంగా, పిచ్చిగా పందిరి క్రింద గంతులేస్తున్నారు చంటిపిల్లలు

ఉదయం తొమ్మిది గంటలైంది


బుగ్గన చుక్కతో, నుదుటిన తిలకంతో, కళ్ల కాటుకతో, కాళ్ళ పారాణితో, నూతన పట్టు వస్త్రాలలో వింతశోభ వచ్చింది, పెళ్ళి కొడుకు విశ్వనాథానికి ప్రతి క్షణం గతం అతని కళ్లముందు కదులుతూ అతన్ని ఆనంద పారవశ్యంలో తేలుస్తోంది తనకు, పెళ్లి కూతురు శోభారాణికీ పరిచయమైనఘట్టము, తమ స్నేహం ప్రేమగా మారటం, తన ప్రేమ వెల్లడించినపుడు శోభారాణి అతని కళ్ళలోకి లోతుగా చూడటం, ఆమె అతనితో చేయి కలిపిన మధుర క్షణము, తమ తమ తల్లి తండ్రులను ఒప్పించు కొనేటందుకు తాము చేసుకున్న ఒప్పందాలు, తమ తల్లి తండ్రులు పెళ్ళికి ఒప్పుకున్న విషయం ఒకళ్ళకి ఒకళ్ళు వ్రాసుకున్న తీరు, అతను శోభారాణికి శుభలేఖ పంపటం, ప్రతిగా ఆమె అతనికి శుభలేఖ పంపటం లాంటి మధుర స్మృతులు అతని మస్తిష్కంలో కదలుచుండగా అతను తన అక్కయ్య ప్రక్కన కూచుని ఉల్లాసంగా కాఫీ త్రాగుతున్నాడు అతని ఊహలకు అంతరాయం కలిగిస్తూ, "అబ్బాయ్! విశ్వం నీ ఫ్రెండ్సొచ్చార్రా!" అన్నారు సుబ్బయ్యగారు, కొడుకు దగ్గరకొచ్చి

"వస్తున్నా నాన్నా!" అంటూ గబగబా పందిట్లోకి వచ్చాడు విశ్వనాథం అప్పుడే స్నేహితులు పందిట్లో అడుగు పెట్టేరు "హల్లో కృష్ణ!, ప్రసాద్! వెల్‌కమ్! వెల్‌కమ్!"

అంటూ సంతోషంగా ఆహ్వానిస్తూ చేతులు కలిపేడు విశ్వనాథం "ఏంట్రా మీరిద్దరే వచ్చారు? మిగతా మనవాళ్ళేరి?!"

పెళ్ళి

శ్రీనివాస్



లడిగాడు ఆశ్చర్యంగా వాళ్ళని చూస్తూ.

"వాళ్ళకేవో అర్జంటు పనులు తగిలేయట, రాలేక పోయినందుకు ఏమీ అనుకోవద్దని, గుడ్ విషెస్ చెప్పమనీ అన్నారు" అన్నాడు కృష్ణ విశ్వనాథం చేతులు పట్టుకుని దగ్గరకు లాక్కుని నెమ్మదిగా, "వచ్చే సంవత్సరం వారసాలకు తప్పక వస్తామన్నారు" అన్నాడు ప్రసాద్ చిన్నగా నవ్వుతూ

"ఇంకా నయం షష్టిపూర్తికి వస్తా మన్నారుగాదు!" అంటూ నవ్వుతూ లోపలికి నడిచేడు, విశ్వనాథం. స్నేహితులు కూడా నవ్వుతూ అతన్ని అనుసరించేరు.

*　　*　　*

"శోభా! జడబాగా ఉందో లేదో చూసుకో" అంది పెళ్ళికూతురు శోభా రాణితో, వదిన శాంతమ్మ, పైకిలేస్తూ

అద్దంలో తన ప్రతిరూపం చూసుకునే సరికి శోభారాణికి ఆశ్చర్యం, సిగ్గు కలిగేయి

నుదుట నామం, బుగ్గన చుక్క, కళ్ళని కాటుక, మెళ్ళో కొత్త ఆభరణాలు, మిస మిసలాడే పట్టుచీర, చేతులకు గోరింట, జడనిండా పువ్వులు, అబ్బ!! ఆ రూపం అలాగే చూసుకోవా లనిపించింది ఆమెకు. కానీ పక్కనే ఉన్న వదిన ఆట పట్టిస్తుందని ముఖం ఇటు త్రిప్పేసింది. శోభను చూసి, ఒక్కసారి మొటిమలు విరచి, ముసిముసిగా నవ్వుతూ మరో పనిలోకి వెళ్ళింది శాంతమ్మ.

"పిన్నీయ్! కవర్లు! కవర్లు!!" అంటూ రెండు గ్రీటింగ్ కవర్లు తెచ్చి, శోభ ఒళ్ళో పడేసి తుర్రు మన్నాడు సాంబుగాడు.

శోభ ఆత్రంగా ఒక కవరు తీసింది.

"శ్రీమతి కాబోతున్న మిస్. శోభారాణికి, సుఖాంత సినిమాలోలాగ ప్రేమించిన వానినే పెళ్ళి చేసుకుంటున్న మీ ఆదర్శ వివాహ శుభ సందర్భంలో, మా హృదయ పూర్వక శుభాకాంక్ష లందచేస్తూ, మీ వైవాహిక జీవితం మరింత ఆదర్శవంతమై ఉండాలని నిత్యము కోరుకుంటూ నీ స్నేహితురాండ్రు బబిత, లత, పూర్ణిమ." దాన్ని మరోసారి చదువుకుని నవ్వుకుంటూ రెండవ కవరు తీసింది శోభారాణి.

ఆమె గుండె ఝల్లుమంది. బుగ్గలు ఎరుపెక్కాయి. ముఖం సిగ్గుతో ముడుచుకు పోయింది. ఆ కవరు పెళ్ళికొడుకు విశ్వనాథం నుంచి "మిస్ శోభారాణీ, ఈ శుభ సంద ర్భంలో నా శుభాకాంక్షలందుకో!" ఒక్కసారి గర్వంగా, తృప్తిగా చూసుకొని, ఎవరో వస్తున్న అలికిడవగా చటుక్కున తీసి దాచ సిందామె ఆ కాగితాన్ని.

*　　*　　*

పందిట్లో ఒక చోట ఊరేగింపుకై కారుని శ్రద్ధగా, అందంగా అలంకరిస్తున్నాడు డ్రయివరు వీరాస్వామి. కొందరు పిల్లలు అతనికి అవీ, ఇవీ అందివ్వటానికి సరదాపడు తున్నారు.

పందిట్లో మరొకచోట పెళ్ళికూతురు మేనమామ రామలింగం, దూరపు బంధువు భూపతి, కబుర్లలో ఉన్నారు.

"ఎంత డబ్బున్నవాళ్ళకైనా డబ్బు చేదా? చెప్పు రామలింగం బావా?" అన్నాడు భూపతి, కనుసన్నల్లోంచి రామలింగాన్ని గమనిస్తూ.

"అలా చేదయితే ఈ పాటికే సోషలిజం వచ్చునయ్యా భూపతీ, దేశంలో!" అన్నాడు రామలింగం నవ్వుతూ

ఆ ఛలోక్తికి రెండు క్షణాలు విరగబడి నవ్వి, "మరి ఈ పెళ్ళికొడుక్కి కట్నం ఎందుకు తీసి కోవటం లేదు?" అన్నాడు ఆసక్తిగా చూస్తూ భూపతి.

"కట్నం తీసుకు తీరాలని శాస్త్రమేదైనా ఉందేమిటయ్యా భూపతీ?" అని నవ్వుతూ, "అబ్బాయి, అమ్మాయి ప్రేమించుకున్నారుట, అబ్బాయి కట్నం తీసుకుందుకు ఇష్టపడలేదు, సరే! 'తథాస్తు' అన్నారు పెద్దలు" అన్నాడు రామలింగం.

"అబ్బాయి వద్దంటే అతని తండ్రి మానేస్తాడుటయ్యా? పోనీ, మీ బావ, కూతురికి కట్నం ఇవ్వలేని స్థితిలో కూడా లేడు కదా?" అన్నాడు భూపతి

"అయితే ఇప్పుడేమిటంటావ్?" అన్నాడు. విసుగ్గా రామలింగం.

"నేనే మంటాను మధ్యలో? అయినా, ప్రేమ గుడ్డిదయ్యా, పూర్తిగా అమ్మాయి ఇష్టానికే వదిలెయ్యకూడదు. పెద్దవాళ్లం మనం కూడా కొంచెం వెనకా, ముందూ చూడాలి కదా! అయినా ఇప్పుడే మనుకుని ఏం లాభం లే" అంటూ నసిగాడు భూపతి

"ఏమిటోయ్ భూపతి? ఇప్పుడే మయింది?" అన్నాడు రామలింగం కొంచం ఖంగారు పడుతూ

"అహ ఏమీ లేదు, నే విన్నదేమంటే, అబ్బాయికేదో గుండె జబ్బుందిట!" నెమ్మదిగా, ముందుకు వంగి అన్నాడుభూపతి

రామలింగం గుండె ఝల్లుమంది

"భూపతీ? ఏమిటీ? నిజమేనా?"

రామలింగం మాటలో ఒణుకు కనిపెట్టి, అతి మామూలుగా జేబులోంచి చుట్ట తీసుకుని నోట్లో పెట్టుకుని "ఏమో బావా! నే విన్నదది ఇప్పటికైనా సమయం మించి పోలేదు కనుక, ఏ డాక్టరుకైనాచూపించచ్చు, నిజమయితే ముఖంమీద అడగొచ్చు, లేకపోతే మంచిదేకదా!" అన్నాడు భూపతి, అగ్గిపుల్లగీసి చుట్టముట్టిస్తూ

"కానీ మా బావ బాధపడతాడయ్యా! ఇప్పుడెలాగ చెప్పడం?" డీలా పడిపోయాడు రామలింగం

"పోనీ బావా! ఊరుకో మీ బావ అతిశయంగా కబుర్లు చెబుతాడుగా, మరి కూతురికి పెళ్లి సంబంధం చూసుకోలేడూ!?" అన్నాడు కసిగా భూపతి

"లేదు భూపతీ! మా బావ పైకి అలా మాట్లాడుతాడు గానీ, అతనికేమీ తెలియదయ్యా, వట్టి భోళా మనిషి. ఉండు నే చెప్పి చూస్తా" అంటూ లేచాడు రామలింగం

పెళ్లి

రామలింగాన్ని ఒక కంట కనిపెడుతూ తనూ లేచాడు భూపతి

* * *


సుబ్బయ్య ఎంత తృప్తిని, సంతోషాన్ని, అనుభవిస్తున్నాడు తన కొడుక్కి తాను కోరుకున్న అమ్మాయిని, అతని కోరికకు అనుగుణ్యంగా కట్నం తీసికోకుండా వివాహం చేస్తున్నందుకు — అలా చేయగలుగు తున్నందుకు! అతని పెదవులు అదే విషయాన్ని స్పష్టంగా చెపుతున్నట్లు ఉన్నాయి

"ఏమిటోయ్ బావా! సంతోషం పట్టలేక పోతున్నావ్?!" అంటూ వచ్చి, సుబ్బయ్య పక్కన తిష్ఠ వేసాడు భూపతి.

సుబ్బయ్య చిన్నగా నవ్వి ఊరుకున్నాడు

"ఇప్పుడు లోకంలో ఒక మంచి పని చెయ్యటానికి కూడా ఎంత గుండె నిబ్బరం కావాలి బావా! మంచికి పోతే చెడు ఎదురౌతుంది, ఆ చెడు నెదుర్కోవాలిగా మరి?"

అన్నాడు ఏదో వేదాంతం చెపుతున్నట్లు భూపతి.



"అందుకే నేమిటోయ్ భూపతీ నువ్వెప్పుడూ మంచికి పోవూ?" అన్నాడు సుబ్బయ్య గలగలా నవ్వుతూ

"నే చెప్పేది వినవయ్యా బావా!" అంటూ ముందుకు వంగి, సుబ్బయ్యలో వినటానికి ఉత్సుకత కలుగచేసి, "మీ అబ్బాయికి కట్నం తీసికోకుండా వివాహం చేస్తున్నావా, దానికి వాళ్లేవో కారణాలు ఊహిస్తున్నారు" అన్నాడు నిగూఢంగా భూపతి

"ఏమంటున్నారేమిటి?" అడిగాడు సుబ్బయ్య లోలోన కొంచం భయంతోచగా.

"మీ అబ్బాయికి గుండెజబ్బుందనీ, డాక్టరు చేత పరీక్ష చేయించుకుందా మనీను" అన్నాడు నెమ్మదిగా భూపతి

"ఆఁ!" క్షణం సేపు అల దిమ్మెక్కింది సుబ్బయ్యకి

"భూపతీ! నిజమేనా? ఎవరన్నారు?" గర్జిస్తున్నట్టుగా అడిగాడు సుబ్బయ్య

"ఏదో వాళ్ళనుకుంటుంటే నా చెవిన పడింది అయినా నాకు మీరిద్దరూ కావల్సిన వాళ్ళేకదా!" దులిపేసుకుంటున్నట్లుగా అన్నాడు భూపతి

ఒక్కక్షణం ఆగి, మళ్ళా అన్నాడు భూపతి, "పోనీ బావా! పరీక్ష చేయించుకోనీ, వాళ్ళ అనుమానమూ తీరుతుంది కానీ మన మాటమీద కూడా నమ్మకం ఉంచటం లేదు వాళ్లు"

"నలుగురిలోనూ, నా కొడుకుని పరీక్ష చేయిస్తాడా ఆయన?" ఇదేమైనా బజారులో ఉన్న వస్తువను కుంటున్నాడేమో, అసలంత వరకు వస్తే ఈ పెళ్ళేజరగదు" కోపంతో ఊగిపోతున్నాడు సుబ్బయ్య

"ఒద్దు బావా! పీటలమీద పెళ్ళి ఆగిపోతే ఇక పాపం ఆ అమ్మాయికి మరి పెళ్ళవుతుందా?" మొసలి కన్నీరు కార్చాడు భూపతి

"మమ్మల్నింత అవమానించటానికి పూనుకున్న తరువాత ఇక ఎలా సహించమంటావు భూపతీ!" అన్నాడు సుబ్బయ్య బాధగా, కోపంగా

"అంతేలే!!" అన్నట్లుగా మూలిగేడు భూపతి

సుబ్బయ్య హృదయం ఉడికి పోతోంది. రత్నంలాంటి తన కొడుకుకి గుండె జబ్బుందంటారా? ఇంతేనా తన మంచి పనికి ప్రతిఫలం? పదేపదే అనుకుని మదనపడ సాగేడు సుబ్బయ్య

"సుబ్బయ్య బావగారూ! ఒక్కసారి లా

వస్తారా?''అని నెమ్మదిగా పిలిచాడురాఘవులు, పెళ్లి కూతురి తండ్రి. వస్తున్న కోపాన్ని అణచుకుంటూ అటువైపువెళ్లాడు సుబ్బయ్య.

రామలింగం ముందుకు వచ్చి. "మీరు మరోలా భావించకపోతే, ఒక్కసారి మా ఫామిలీ డాక్టరు చేత అబ్బాయిని పరీక్ష చేయించుకుంటాం'' అన్నాడు.

"రామలింగం గారూ! మేం చేసినతప్పల్లా బెట్టుచెయ్యకుండా ఈ పెళ్లికి ఒప్పుకోవటమే, కట్నం లేకుండా పెళ్లి చేసుకోవడమే; మా మాటమీద మీకు నమ్మకం లేనపుడు, రత్నం లాంటి మా అబ్బాయిని గురించి మీ రిలా అనుకోవటానికి కూడా సంకోచించనపుడు, మీ స బంధం కూడా మేము కలుపుకోలేము'' అన్నాడు సుబ్బయ్య కోపంగా.

"సుబ్బయ్య గారూ...'' అంటూ ఏదో నచ్చచెప్పబోయేడు రామలింగం; కానీ, రాఘవులు, "సుబ్బయ్యగారూ! మీరు డాక్టరు పరీక్షకు ఒప్పుకోనప్పుడు, మా అనుమానమే బలపడుతుంది. మీ బంగారం మంచిదే అయినపుడు, ఇందులో తప్పేముంది?''అని ప్రశ్నించాడు సూటిగా.

"రాఘవులు గారూ !'' కోపంగా అరిచాడు సుబ్బయ్య.

"ఇంక పదిమాటలనవసరం. ఏదో అబ్బాయి ఇష్టపడుతున్నాడని, ఈ సంబంధం స్థిరపరిచాను గానీ లేకపోతే...''

"సుబ్బయ్యగారూ! మా అమ్మాయి కోరుకున్న సంబంధం అనిగాని, లేకపోతే, జీతం రాళ్లపై బ్రతికే ఇలాటి అబ్బాయికి నాపిల్లను ఇవ్వనే ఇవ్వను''అన్నాడు. విసురుగా రాఘవులు.

అనుకోకుండా మాటలు పెరగటంతో ఎలా సర్ది చెప్పాలో తోచలేదు,రామలింగానికి. విసవిసా పందిట్లోకి వచ్చారు పెద్దలు.

"మేనమామ గారూ! అమ్మాయిని బుట్టలో కూర్చుండబెట్టి తీసుకురండి'' అన్నాడు పురోహితుడు.

పెళ్లికొడుకు దగ్గరగా వచ్చి, "విస్సు! ఈ పెళ్లి జరగదు లేరా అబ్బాయ్'' అన్నాడు సుబ్బయ్య బాధగా.

"నాన్నా!''అంటూ ఒక్క ఉదుటున లేచి, "ఏం నాన్నా ! ఏమిటి ? ఏమైంది ? '' అన్నాడు ఖంగారుగా విశ్వనాథం.

"నేను చెప్తా!- నీకున్న జబ్బుని కప్పెపెట్టి ఈ వివాహం జరుపుకో చూసినందుకు'' అన్నాడు రాఘవులు ముందరకొచ్చి.

పెళ్లి

"నాకు జబ్బా? ఏమిటి ? ఎవరన్నారు?'' అయోమయంగా అడిగేడు విశ్వనాథం.

"ఎవరంటే ఏంలే! మా అదృష్టం బాగుండి మాకు ఇప్పటికైనా తెలిసింది. లేకపోతే పండంటి మా అమ్మాయి జీవితం ఏమయి పోయేది ?!''

"మామగారూ! అర్థం లేకుండా మాట్లాడకండి. అసలు విషయం సరిగ్గా చెప్పండి. ఇవేవో కిట్టని వాళ్లన్న మాటలు'' అనునయంగా అడిగాడు విశ్వనాథం.

"పోనీ బాబూ ! ఏది ఏమైనా ఈ పెళ్ళి జరగటానికి వీల్లేదు''అన్నాడు సుబ్బయ్య పైమీది గుడ్డ దులుపుకుంటూ. రామలింగానికి ఏమనాలో తెలియలేదు. ప్రేక్షకునిగామాత్రమే ఉండిపోయాడు.

"మామగారూ ! ఖంగారు పడకండి. మీ తొందరపాటువల్ల రెండు జీవితాలు బలికానివ్వకండి'' అంటూ తండ్రి కేసి తిరిగాడు విశ్వనాథం. "నాన్నా ! నిండుమనసుతో మా వివాహానికి అంగీకరించారు మీరు. ఈమాటల వల్ల మీ మనసుబాధ పెట్టుకోకండి''అంటూ లోపలికి వెళ్ళాడు.

దెయ్యాల సంతతి ?

బ్రిటన్‌కి చెందిన మెటాఫిజిక్స్ పరిశోధనా సంస్థ ఉనికిలో 457 దెయ్యాలు వున్నట్టు లెక్కగట్టింది. ఈ దెయ్యాల్ని చూసిన ప్రత్యక్ష సాక్షులున్నారు. ఈ 457 దెయ్యాల్లో మగ, ఆడ దెయ్యాలు వున్నాయట. 1933 లో దెయ్యాల జనాభా లెక్కలు సేకరించినప్పుడు 404 దెయ్యాలు వున్నట్టు తేలిందట.

అందరూ అయోమయంగా అటుకేసి చూస్తూ నిలబడి పోయేరు. విశ్వనాథం శోభారాణిని సమీపించి,ఆమెని చూసి, దిగ్భ్రమ చెందాడు. పెళ్లికూతురుగా ఆమె అందం ద్విగుణీకృతమై కళ్లు చెదరేలా ఉంది. శోభారాణికి కూడా విషయం తెలిసి ఖంగారు పడుతోంది.

"శోభారాణీ! మీ నాన్నగారు నా గురించి ఏమంటున్నారో నీకు తెలుసును. దానికి నీ వేమంటావు ? చెప్పు. ఈ వివాహం నీకిష్టమేనా?'' సూటిగా అడిగాడువిశ్వనాథం.

శోభారాణి తలవంచుకుని అంది, "మీరు నన్ను ఇలా అడుగుతున్నందుకు, ఇలా అడగవల్సి వచ్చినందుకు నాకు చాలా బాధగా ఉంది. మా నాన్న ఒట్టి ఖంగారు మనిషి. దయుంచి ఆయన మాటల వల్ల మీ మనసు కష్టపెట్టుకోకండి. ఇపుడు మీరు నా అభిప్రాయం అడగటానికి వచ్చారంటే, ఇంతేనా మీరు నన్ను అర్థం చేసుకున్నది ? '' విశ్వనాథం వెన్ను తట్టినట్లయింది.

"నన్ను క్షమించు శోభా! పెళ్లి ఆగదు'' అంటూ పందిట్లోకి వచ్చాడు విశ్వనాథం.

కోలాహలంగా తయారైన పెళ్లి పందిరి విశ్వనాథం రాకతో నిశ్శబ్దమై పోయింది.

"అమ్మాయి పైన బాగోగులు చూసే వాళ్లం మేము. ఈ పెళ్లి జరగటానికి వీల్లేదు'' అన్నాడు రాఘవులు తిరస్కారంగా.

"మామగారూ ! మీ కిష్టమైతే జరగటానికీ, లేకుంటే ఆగిపోవటానికి, ఇదేమీ బొమ్మల పెళ్లి కాదు. దీనితో రెండు జీవితాలు ముడివడి ఉన్నాయి. నేను చదువుకున్నవాణ్ణి. నాకూ వ్యక్తిత్వం, సంస్కారం ఉన్నాయి. మూఢ నమ్మకాలకూ, అసూయాపరుల మాటలకు నేను లొంగను. ఈ పెళ్ళి జరిగి తీరుతుంది. ఇపుడు మీరు కాదంటే, ఈ పెళ్ళి రిజిస్ట్రారాఫీసులో జరుగుతుంది.'' అని ఒక్కసారి రాఘవులు ముఖంలోకి చూసి, వెళ్ళి పెళ్ళిపీటమీద కూచున్నాడు విశ్వనాథం.

రాఘవులు నిశ్చేష్టుడై నిలబడిపోయేడు.

పెళ్లికూతురు మేనమామ, రామలింగం ముఖంమీద సంతోషం మెరిసింది. భజంత్రీలను వాయించమని సంజ్ఞచేసి, తాను బుట్ట పుచ్చుకుని పెళ్లికూతురు దగ్గరకు వెళ్లాడు.

బుట్ట క్రింద పెట్టి, "రా అమ్మా !'' అన్నాడు రామలింగం.

"మావయ్యా ! నాన్న...'' అంది ఆందోళనగా శోభారాణి.

"మీ నాన్న మాటలకేంలేమ్మా. ఒట్టి ఖంగారు మనిషి, రేపు అతనే తెలుసుకుంటాడులే, నిజమేదో, అయినా ఇందులో పూర్తిగా తప్పు నాదమ్మా. ఏది సత్యమో ఆలోచించలేకపోయేను; విశ్వనాథం ఘటికుడమ్మా! నువ్వు చాలా అదృష్టవంతురాలివి ...'' అన్నాడు బుట్టపట్టుకునిరామలింగం. సిగ్గుతో ముడుచుకుపోయి, బుట్టలో ఒదిగి కూచుంది, పెళ్లికూతురు.


పందిట్లో భజంత్రీల మోత తారస్థాయినందుకుంది.


ఉచితం
ప్రతి 175 గ్రాముల
డబ్బాతోను
300 గ్రాముల
పంచదార
Ricory
INSTANT
FREE
300 gms.
SUGAR
with this tin
HI-STRENGTH
FREE
రికరి
ఇన్‌స్టెంట్
-ప్రత్యేక రుచితో స్పెషల్ కాఫీ
ప్రతి 50 గ్రాముల
సీసాతోను
95 గ్రాముల
పార్లే గ్లూకో బిస్కట్ల
ప్యాకెట్ ఒకటి
Ricory
FREE
One pack of 95 gms
PARLE GLUCO
Biscuits
HI-STRENGTH
PARLE
Gluco
సరుకు
ఉన్నంతకాలం
ఇవ్వబడును

NRCM.3 ITEL

స్వరాజ్యం లేచిపోయింది

జాగర్లమూడి సాంబశివరావు



స్వరాజ్యం నిద్రపోలేదనడం కంటే, ఆమెకు నిద్ర రాలేదనడం సబబు.

తెల్లవారితే పరీక్ష.

మార్చి పోతే సెప్టెంబరు; సెప్టెంబరు పోతే మార్చి అనుకొని సరిపెట్టుకోడానికి వీలులేని పరీక్ష. జాకెట్లో చిట్టాలు పట్టుకు పోడానికి వీలుకాని పరీక్ష.

పాఠం ఒకటే; ప్రశ్న ఒకటే.

మంగళగిరి చేంతాడంత వ్యాసం వ్రాయ నక్కర లేదు. వ్యాకరణంతో పనిలేదు.

స్వరాజ్యం అక్కలిద్దరు, యీ పరీక్షలో సునాయాసంగా కృతార్థులై వెళ్ళారు. మరి— స్వరాజ్యం వాళ్లని కాపీ చేస్తే పోతే?

పాపం! ఆమెకి కాపీ చెయ్యాలనే వుంది, ఆమేరకు అక్కలు ప్రోత్సహించేరు కూడాను.

కానీ—స్వరాజ్యంకూ, ఆమె మనసుకూ యిటీవల అభిప్రాయభేదాలొచ్చాయి. స్వరాజ్యం పక్షాన తల్లి పార్వతమ్మ, స్వరాజ్యం మనసు పక్షాన మేనత్త సుశీలమ్మ, నిల్చుని స్పర్ధలు పెంచారు. అలా జరిగివుండకపోతే స్వరాజ్యం యీ పరీక్షను లెక్క చేసేదికాదు.

అసలేం జరిగిందంటే—

ఆ రోజు తూర్పు ఎర్రబడకముందే, గేటు కిర్రుమనడంతో 'ఎవరా' అని, నిద్రమంచం మీంచి తొంగిచూచిన స్వరాజ్యం — 'అమ్మా! అత్తయ్యొచ్చిందే' అని, లోనికి కేకవేసి, ఎదురేగి సాదరంగా స్వాగతం పలికింది.

కుశలప్రశ్నలైన తర్వాత—'కబురూ, కాకర కాయలేకండా యిలా హఠాత్తుగా వూడిపడతా వని కలలోకూడ అనుకోలేదు'— అంది పార్వతమ్మ నిష్ఠుర స్వరంతో.

'ఔనొదినా, హఠాత్తుగానేవచ్చాను. మా పక్కింటి మాధవరావుగారబ్బాయి- మధు లేడూ—వాడికి యీ వూళ్ళోనే సంబంధం కుదిరింది. ఈ రాత్రికే పెళ్ళి' — అంది సుశీలమ్మ.

'అదీ విశేషం. ఐతే—పెళ్ళివారింటి అడ్రసు కోసం వచ్చావన్నమాట' — అంటూనే పెరడు వైపు తిరిగి— ఒరే రంగా? అమ్మగార్ని పెళ్లివారింటికాడ దిగబెట్టి రారా' అని కేకేసింది.

'అంత తొందరేం లేదు వదినా — పెళ్ళి రాత్రికికదా! అత్యవసరంగా నీతోనే మాట్లాడాలి'—అంది సుశీలమ్మ అవమాన భారాన్ని సహిస్తూ.

'ఏంవిటమ్మో అంత అర్జంటు' — ఈసడింపుగా నవ్వింది పార్వతమ్మ.

కాళ్ళకు నీళ్ళివ్వడం, కూర్చోమనడం లాంటి కనీస మర్యాదలైనా చెయ్యక, నిలబెట్టి అవమానిస్తున్న తల్లి వైఖరిని స్వరాజ్యం హర్షించలేక—'కూర్చోండత్తయ్యా' అని కుర్చీని దగ్గరగా జరిపింది.

'మీ నాన్నగారు పోయాక ఏనాడు మన గుమ్మంలో అడుగు పెట్టింది గనక—కూర్చోడానికి. ఏదో అర్జంటు పనిమీద వచ్చి వుంటుంది' —పార్వతమ్మ వ్యాఖ్యానం విని పేలవంగా నవ్వింది సుశీలమ్మ.

'ఏదో మాట్లాడాలన్నావు...' -కదిపింది పార్వతమ్మ.

'మ రేం లేదు. స్వరాజ్యం పుట్టినపుడే నా కోడలన్నారు. నువ్వేమో వేరే ప్రయత్నాలు చేస్తున్నట్టు విన్నాను. నేను నమ్మలేదనుకో. నా ఆదుర్దానాది'

'బలేవాడివమ్మా. నమ్మకపోవడానికిందులో ఏమి అఘాయిత్యం వుందనీ — నువ్వు విన్న దంతా నిజమే'

'వదినా! ఒక్కసారి ఆలోచించు'

'ఇందులో ఆలోచించడానికేముందనీ— నా కూతురు సుఖం నేనుకాక మరెవరు చూస్తారు? ఆ వల్లకాడు లాంటి పల్లెటూళ్ళో చేతులారా నాకూతుర్ని పడెయ్యలేను. పురుషలక్షణం వున్నవాడి చేతుల్లో దాన్ని పెట్టాలనుకున్నాను' — కట్టె విరచినట్లుంది పార్వతమ్మ ధోరణి.

'నా కొడుకు లక్షణంగా వ్యవసాయం చేస్తున్నాడు. కోటివిద్యలు కూటికొరకే లోకువ. నీకూతుర్ని పువ్వుల్లో పెట్టుకుంటాంవదినా. కూతుళ్ళులేని నాకు అది కూతురులాంటిది. వాడికి స్వరాజ్యం అంటే ప్రాణం'

'మరి. మా స్వరాజ్యానికి ప్రభాకరం అంటే బొత్తిగా సరిపడదే'

సుశీలమ్మ ముఖం చిన్నబోయింది.

'కావాలంటే దాన్నే అడుగు'—పెరట్లోకి ఠళ్ళింది పార్వతమ్మ.

అందాక గుమ్మంచాటున నిల్చుని వింటున్న స్వరాజ్యం, తన గదిలోకి జారుకుంది. సుశీలమ్మ దాపుకు వెళ్ళి అడిగింది—'ఏమ్మా! మీ అమ్మ చెప్పిందంతా నిజమేనా?'

స్వరాజ్యం వంచినతల ఎత్తలేదు.

'నీసుఖం కోరేదాన్ని. నాదగ్గర దాపరికం ఏందుకమ్మా! వాడు పోరుపెడితే యిలా వచ్చాను. నువ్వులేని జీవితం తన కొద్దంటున్నాడు'

స్వరాజ్యం తలెత్తి మేనత్త కళ్ళలోకి చూసింది.

'ఏడుస్తున్నావా! ఎందుకమ్మా! నీకిష్టమైతే ఎవరడ్డొచ్చినా నా కోడలిగా చేసుకు తీర్తాను' స్వరాజ్యాన్ని అక్కున చేర్చుకుంది సుశీలమ్మ.

'నన్ను క్షమించత్తయ్యా! ఇప్పుడే మీ చెప్పలేను. నన్నాలోచించుకోనివ్వండి'- అంది స్వరాజ్యం.

'బాధపడకమ్మా. బాగా ఆలోచించుకొన్న తర్వాతనే నిర్ణయానికి రావడం మంచిది. నీకు శుభం, సుఖం కలగాలి' అని, ఆశీర్వదించి, సూట్‌కేసు అందుకొని; పార్వతమ్మతో చెప్పి, గేటుదాటింది సుశీలమ్మ.

* * *

'పెళ్ళి' అనే పాఠాన్ని తల్లి, మేనత్త వేర్వేరు విధాలుగా బోధించారామెకు.

ఒక్కటే ప్రశ్న; సమస్యలాంటి ప్రశ్న!

(ఇది వున్నవాడినే తెలివిగల వధువు ఎన్నుకొంటుంది-ధనం, గుణం)

ఎంత తేలికైన సమస్య!

నిజానికిది సమస్యకాదు వరం కోరుకో మనడం లాంటిది — అల్లం కావాలా, బెల్లం కావాలా ?అని అడిగినట్లు.

మనిషితో మనసు విభేదించి, ఘర్షణపడినప్పుడే- వరం కోరుకోవడం కూడ ఒక పరీక్ష అవుతుంది.

స్వరాజ్యం బద్ధకంగా ఒడలు విరుచుకుని, దిండును కావులించుకుని, బోర్లగా తిరిగి గట్టిగా కళ్ళు మూసుకుంది. అలాగట్టిగా కళ్ళు మూసినప్పుడల్లా మనోనేత్రం మరింత విశాలమవుతుంది.

* * *

రంగు రంగుల పూలు పరిచిన బాటమీద నడుస్తోంది స్వరాజ్యం. ఉన్నట్టుండి పూల బాట అంతమై దానికి అడ్డంగా అటూ యిటూ రెండు బాటలు వెలిసాయి.

ఎడమవైపు రోడ్డు మొగలో బస్సొకటి ఆగివుంది. కండక్టరు త్వరగా రమ్మని పిలుస్తున్నాడు. కుడివైపు డొంక మొగలో రెండెడ్లబండి నిలచివుంది. అందులో చెలకోల పట్టి కూర్చున్న యువకుడు చిర్నవ్వుతో బండెక్క మంటున్నాడు.

తను తప్పక ప్రయాణం చెయ్యాలి. వెను తిరిగి పోడానికి వీల్లేదు. రోడ్డు బారుగా చూసింది; దూరాన మిన్ను తాకే మేడలు, ఫ్యాక్టరీల గొట్టాలు కనిపించాయి డొంక బారుగా చూసింది; పచ్చని ప్రకృతి కనుల పండుగ చేసింది.

అటు రోడ్డు; యిటు డొంక

అటు బసు ; యిటు బండి

అటు నాగరికత; యిటు ప్రకృతి

తన ప్రయాణం ఎటు? తన బాట ఏది?

'పోనే బస్సెక్కు'—గద్దిస్తోందిపార్వతమ్మ.

'రామ్మా బండెక్కు' — పిలుస్తోంది సుశీలమ్మ.

స్వరాజ్యం దిగ్గున లేచి, కూజా లోంచి మంచినీళ్ళు గ్లాసులోకి ఒంపుకుని గడగడ తాగేసింది. అస్తవ్యస్తంగా తయారైన శయ్యను సరిచేసి, జడను వక్షం మీదికి లాక్కుని, మెల్లగా వెల్లకిల పడుకుని, సుస్థితంగా కళ్ళు మూసుకుంది.

మనోనేత్రం ముందు మరో దృశ్యం మసక మసకగా కదలాడింది.

రమణి బియ్యంలోరాళ్లేరుతూంది.రంగడు దొంగచాటుగావచ్చి దానికళ్ళు మూసాడు. రమణి విసురుగా వాడి చేతులు లాగేసి— 'జాకీటుముక్క తేలేకపోనాడు గాని, సరసాని కొచ్చిండు' అంటూ మూతి విరిచింది.

'మాపటేలకల్లా తెస్తేనేసూడు మల్లా'— రంగడు పతిజ్ఞ చేసాడు

రమణి ముసి ముసిగా నవ్వి- 'పో... పోరా

నా కవితా! నా కవితా!!

వాడి రంగారావు.

కట్టు కడపటి స్థితిలో
కన్ను మూయబోతున్న
నాలో
మృత్యువు చేస్తున్న
సవ్వడి నుండి సచేతనంగా
జనించావు
నీరవ నిస్తబ్ద నిశీధిలో
ఒంటరినై
తుంటరి తలపోతల నడుమ
తెగువలేక చిక్కినపుడు
అండగా ఆత్మీయంగా
నిలిచావు
మనో విపంచినుండి
జాలువారిన రాగ స్రవంతిలో
తట్టుకోలేక కొట్టుకుపోతున్న నాకు
ఆసరాగా నిలిచావు
ఎదలోపలి వేదనలకూ
కదిలే పలు ఊహలకూ
మసకబారిన నా ఎదలో
రూపవిహీనమైన
కోటి భావాలకు
రూపునై
నాలోని చూపునై
మెరిశావు
నా చేతనే, నా నోటనే పలికించావు-
నా కవితా! హో!..

బడాయి బచ్చా'అంటూ, పైటసరిచేసుకుంది.

చిటారు కొమ్మన మిఠాయి పొట్లాన్ని అందుకోలేకపోయిన అర్భకుడిలావెళ్ళిపోయాడు రంగడు.

'అదేమిటే, వాణ్ణి అలా కసరి కొడతావ్. మొదటి మొగుణ్ణి వొదిలి మూణ్ణెల్లయిందో లేదో—అప్పుడే మూడోవాణ్ణి చూసుకుంటున్నావేమిటే?'—పార్వతమ్మ దీర్ఘాలు తీస్తూ అడిగింది—వంటింట్లోంచే.

''మీరు బలేవోరండమ్మగోరూ! నా నిడిసి పెట్టిన యీరిగాడు పుత్త సోమారినాయాలు గదండి! పొద్దస్తమానం వొటేల్లో రెక్కలిర్చుకుని, తిన్నంత తిని, పుత్త సేరుకొత్తి గుడిసికొచ్చేవోడండి! ఆర్నెల్ల కాపరంలో వక్క జాకీటు ముక్క తెచ్చిన పాపాన పోయిండా! యీడు... రంగడు అట్టాంటోడు కాదండి! నెలకో జాకీటు ముక్క తెచ్చిస్తడు.'

'వీడితాగుడికీ, నీ జాకెట్లకీ డబ్బెక్కడిదే?'

'సగం రేతిరిదాకా రిక్సా లాగొస్తడండి'

'ఐతే మరి— వాణ్ణి అలా కసురుకుంటా వెందుకే?'

'యీ మొగనాయాళ్ళ సంగతిమీకుతెల్దండి. యీరిగాడ్ని అబ్బురంగ సూడబట్టె అట్టా సొమార్తైండు—'నవ్వుతూ చెప్తోంది రమణి—రంగడ్ని తనేలా దారికి తెచ్చిందీ సోదాహరణంగా వివరిస్తూ...

* * *

తగుమాత్రం ఆర్జన లేదన్న సాకుతో ఒక భర్తను వదలివేసిన రమణి, రెండవ భర్తను

స్వరాజ్యం లేచి పోయింది

లౌక్యంగా ఆర్జన పరుణ్ణి చేయగలిగింది. తక్కువ జాతి స్త్రీ కాబట్టి అసమర్థుడైన భర్తను అవలీలగా విడిచిపెట్టింది. మరి తమ వంటి దైతే? ఈ ప్రశ్నకు జవాబుగా స్వరాజ్యం తాలూకు జ్ఞాపకాల తెరపై మరో దృశ్యం—రంగులలో పడింది.

భోజనాల గదిలో చిన్నక్క సామ్రాజ్యం, భాస్కరం బావతో ముచ్చట్లాడులోంది.

'ఎవరండీ ఆ పెద్దమనుషులు?'

'ఖద్దరు పంచెలో బొజ్జను దాచుకున్న పెద్దమనిషి ఎమ్మెల్యేగారు. ఆయన వెంట బాడీగార్డులా వున్న గిరజాల జుట్టువాడు స్కిల్‌గేమ్స్ ప్రొప్రయిటరు. పేరుకు వాడు ప్రొప్రయిటరైనా. మూడొంతుల పెట్టుబడి ఎమ్మెల్యేగారిదే'


'రాత్రి జరిగిన కొట్లాట సంగతేనా మాట్లాడుతూంట?'

'కనిపెట్టేశావన్నమాట!' — చిన్నక్క చెక్కిలి నొక్కాడు బావ.

'ఇప్పుడు మీరేం చెయ్యాలట?'

'కేసును తిరకాసు చెయ్యాలట'

'వెధవ స్కిల్‌గేమ్స్ వీళ్ళను. మొన్నటికి మొన్న ఒక విద్యార్థి కాలేజీ ఫీజు జూదంలో పోగొట్టుకుని, రైలు పట్టాలను శరణు జొచ్చాడు రాత్రికి రాత్రేమో రైటింగులో రౌడీల చేతుల్లో చావుదెబ్బలు తిని పదిమంది పౌరులు ఆస్పత్రి పాలయ్యారు. ఎటొచ్చీ ఎమ్మెల్యేగారు స్వయంగా వచ్చారు



కాబట్టి ఫీజు రెట్టింపు చేయండి'

అర్ధాంగి సలహాకు ఉబ్బి తబ్బిబయిన ఎస్. ఐ. భాస్కరం అలవోకగా ఆమెను చేరదీసి— 'ఈ రాత్రి 8 గంటలకు ఎమ్మెల్యే గారి భార్య, లేడీస్ క్లబ్బుదగ్గర నిన్ను కలుసుకుంటుంది—'అన్నాడు రహస్యం చెప్తున్నట్టు.

* * *

మగాళ్ళందరు చిన్నబ్బావలాగ సతివ్రతులు కారు కదా! అప్పుడేం చెయ్యాలి? రమణిని ఆదర్శంగా తీసుకోవలసిందేనా?

ఈ ధర్మ సందేహానికి సమాధానంగా మరొక దృశ్యాన్ని స్వరాజ్యం లీలగా చూడగలిగింది.

పెద్దక్క సౌభాగ్యం సుందరం బావతో ఘర్షణ పడుతూంది.

'మీరు మరీ వాసి చెడిపోయారు. ఇంట్లో పై మనుషులున్నారన్న ఇంగితం కూడలేకపోయె సినిమాకు లేటైం అయిందని నేను ఫోను చేస్తే, ఆఫీసరు గారితోకలసి డిన్నరుకు పోతున్నానని బొంకి, ఎవత్తెనో వెంటేసుకొచ్చి కొంపలోనే కులుకుతున్నారా?'

'అది కులకటం కాదే, రిహార్సల్ నీకు మతిమరుపుజాస్తి. మాఆఫీసరు గ్రంధసాంగుడని చెప్పానా! ప్రమోషన్ కోసం ఆయనకిదొక ప్రెజెంటేషన్ అది నా బంధువుల తాలూకు మనిషైనట్లు, ప్రత్యేకంగా తన కోసం రప్పించినట్లు, నాటకం ఆడి సమర్పించాను ఆ నాటకం రిహార్సల్ కోసమే యింటికొచ్చాం. మీరేమో సినిమాకని వెళ్ళి, పానకంలో పుడకల్లా వచ్చేస్తిరి. మొత్తానికి పని పూర్తయిందనుకో! మా ఆఫీసరు ఆ పిల్లని చూచి, దొండపండు దొరికిన కాకిలా పొంగిపోయి, నాకు షేక్ హాండిచ్చాడు మనకి వచ్చే నెలలో ప్రమోషన్ గ్యారంటీ పై నెలలో స్కూటర్... ఆ పై నెలలో రవ్వల నెక్లెస్...'

'ఇక చాల్లే సరసం ఏం మగాళ్ళురా బాబూ'—గదిలో దీపం ఆర్పేసింది సౌభాగ్యం.

* * *

ఆ రోజు బావరానంటే, అక్క, తను సినిమాకు బయల్దేరిన మాట నిజమే ఐతే—హాలుదగ్గర 'హౌస్ ఫుల్' బోర్డు వెక్కిరించింది. ఇతర సినిమాలన్నీ చూచినవే అందువల్ల హోటల్లో కాఫీగ్రాటాసేవించి, యింటికి చేరేసరికి లోపల ఓ అమ్మాయితో బావగారి రిహార్సల్ సాగుతోంది. వాడిపోయిన

ముఖంతో తలుపుతట్టిన అక్కకు, ఆ అమ్మా యిని తన ఆఫీసు మనిషిగా పరిచయం చేసి, అర్జంటుపని వుందంటూ ఆమెతో సహా బైటికి వెడలిపోయాడు ఆ రాత్రి అక్క తనతో అధికంగా మాట్లాడలేదు అర్ధరాత్రి సమయంలో అక్కా బావల మధ్య జరిగిన సైసంభాషణ స్పష్టంగా వినగలిగింది

భర్త ఎంత ప్రయోజకుడైనా, అర్జనపరుడైనా— అలా ద్రోహం చేస్తుంటే—తనైతే ఓర్చుకోగలదా ?

ఓర్చుకొనక చేసేదేముంది ? కడుపు చించుకుంటామా ! కాపురం కాల్చుకుంటామా ! తాళిబొట్టును తల్చుకుంటూ సర్దుకు పోవాల్సిందే ! సాధ్వీమణి సమతి కుష్టు భర్తను వేశ్యావాటికకు మోసుకెళ్లిందంటే—తాళిబొట్టుకోసం కాదూ ?

'కాదు'— అనగలిగే ధైర్యం ఒక్క సరళకే వుంది అది ఒట్టి పెంకెఘటం కటుక నిజాన్నికూడ ఒక్కోసారి ఓ పట్టాన ఒప్పుకోదు దాంతో చేసిన స్నేహంవల్లనే తనకు తర్కం అబ్బింది లేకుంటే కిమ్మనకుండా అమ్మచూపిన వాడిముందు తలొంచి తాళి కట్టించుకునేదే

సరళ వాదం తల్చుకున్నప్పుడల్లా నవ్వొస్తుంది, ఆ నవ్వు వెనక తర్కంకూడ తన్నుకొస్తుంది

కుష్టు భర్తతో కూడికను ఏవగించుకున్నది కనుకనే సుమతి వేశ్యను ఆశ్రయించిందని సరళ వాదం ఒక విధంగా అది సబబైన వాదమే ననిపిస్తుంది

సుమతిలాగే పెద్దక్కకూడ స్వార్ధదృష్టితోనే బావను సహిస్తుందేమో ! బావకు ప్రమోషన్ రావాలి, అందుకోసం ఆఫీసర్‌ను మెప్పించాలి ఆ ప్రెజంటేషన్ తనే కావలసి వస్తే ప్రమాదం కదూ ! అందుకే భర్తను మందలించలేక పోయిందేమో ?

ఆలోచించేకొద్దీ — భర్తను ఎన్నుకోవడం, అమ్మచెప్పినంత సులభమూ కాదు, అత్తయ్య తేల్చినంత తేలికా కాదనిపిస్తుంది

ఆదర్శంకోసం 'గుణం'కు ఓటేద్దామనుకుంటే — దాన్ని గుర్తించడమెలాగో బోధపడ్డంలేదే !

ఏమో ! ప్రభాకరం బావ మాత్రం సత్య హరిశ్చంద్రుడా ! ఆమాటకొస్తే — హరిశ్చంద్రుడులాంటి మగవాళ్ళంటే తనకు అసలే మంట దర్మరాజైనా-అంతే ఒకరు భార్యను అమ్ముకుంటే, మరొకరు అర్ధాంగిని జూదంలో ఒడ్డారు విళ్ళకంటే పెదబావ నయంకదూ !

ఈ క్లిష్ట సమయంలో సరళ వుంటే, ఉపాయం చెప్పేఉండేది దానికి నెల్లాళ్ళాయె పెళ్ళై హాయిగా హనీమూన్ అనుభవిస్తోంది

దానికేం, ధనం, గుణంకాక, ప్రేమా గట్రా కలిసివున్న మేనమామ కొడుకును కట్టుకుంది సలహా అడిగితే - తననే ఆదర్శంగా తీసుకో మంటుందేమో !

ఈ నూతేండ్ల పంటగురించి యితరుల సలహాలు తీసుకోకూడదు పూర్వం రాజకుమార్తెలు పోటీలు—అవీ పెట్టి స్వయంగా వరించే వాళ్ళుట !

ఇంతకూ తను ప్రభాకరం బావను ప్రేమించిందా ?

ఈడేరిన తర్వాత ఒకే ఒకసారి బావను ఏకాంతంలో కలుసుకున్నట్టు గుర్తు, అదీ పొలంలో అనుకుంటాను ఔను, పొలంలోనె

'రేపె వూరెళ్ళేది' — అంది తను రామ్మనగ చెట్టును పరీక్షగా చూస్తూ

'మళ్ళెప్పుడొస్తావ్' పూహించని ప్రశ్న వేశాడు

'నీ పెళ్ళప్పుడు ' నోరు జారిందను కుని నాలిక్కర్చుకుంది

'నిజంచెప్పు రాజ్యం ! నేనంటే నీకు '

'చచ్చేంత భయం బాబూ ' అనేసింది చటుక్కున

'అబ్బో ! బల్లి పిల్ల ! అందుకేనేమో ఒంటరిగా నావెంటొచ్చింది ' అంటూ, అలా అలా తాకాడో లేదో అత్తిపత్తిలా ముడుచుకుపోయింది

అంతలో అత్తయ్యరావడం, తను ఆమెతో కలిసి ఇంటికి పోవడం జరిగిపోయింది అదే ప్రేమవుతుందా ? సరదాగా బావామరదలు ఆడుకునే సరసం కాదూ ? అంత

(42 వ పేజీ చూడండి)

సూరత్తు వేణుగోపాలరావు

డైవోర్స్-70 నాటకం



పాత్రలు	
పురుషోత్తం	భూస్వామి
సావిత్రి	ఇల్లాలు
అరుణ	వాళ్ల చిట్టితల్లి
వెంకటేసు	నౌకరు
ఈశ్వరయ్య	సావిత్రి మేనమామ
విశ్వం	ఈశ్వరయ్యగారి అబ్బాయి
మాలతి	విశ్వం ప్రేమించిన లైలా
నరహరి	ప్లీడరు
రంగనాథం	న్యాయమూర్తి
సింహాచలం	కోర్టు బంట్రోతు

నాటకంలో కనపడదు కాని ఫోనులో వినపడే పాత్ర రంగనాథంగారి భార్య పేరేమైతేనేం ?

ప్రస్తావన


సూత్రధారుడు —మేమాడే ఈ నాటకం విడాకుల వింత నాటకం! ఆలుమగల పితలాటకం అంతా ఒకబూటకం!

రేడియో :— ఆకాశవాణి! వార్తలు!

పత్రికలమ్మే పిల్లవాడు .— ఆంధ్ర పత్రిక! ఆంధ్ర పత్రిక! భూ పరిమితి చట్టం!

సూత్రధారుడు పురుషోత్తం, కింపురుషోత్తం, చేశావా విడాకుల కాయత్తం? అనుకున్నా విదొక పరిహాసం చివరికి అంతా మోసం!

పురుషోత్తం :— బ్రహ్మాండమైన ఉపద్రవమే వచ్చి పడింది ఈ భూ పరిమితి చటమే వస్తే నాకు మిగిలేదేమిటి?



సూత్రధారుడు — అమ్మనే, అపర సావిత్రమ్మనే
ఈ పుణ్యభూమిలో పుట్టిన బొమ్మనే! ఇవ్వ
న్నానే భూమిలో ఒక అంగుళం, పాడేశానే
పెళ్లికే మంగళం!

సావిత్రి — మా నాన్నగారు పసుపు కుంకుమతో
పెట్టిన పాతికెకరాలూ, మామిడితోటా, పొగాకు
మెట్టా లాక్కుంటారా? వీల్లేదు

సూత్రధారుడు - హరిహరి హరిహరి నరహరిగారూ
తికమక చకపిక లాయరుగారూ
పడ్డది గొంతులో పచ్చివెలక్కాయ
చివరకి మిగిలింది నోట్లోకరక్కాయి!

నరహరి — కిటుకంతా యిందులోనే వుంది!
భార్యాభర్తలు లాంఛనంగా విడాకులు పుచ్చేసు
కుంటే ఎవరి ఆస్తి వాళ్లకి కొంతైనా
దక్కుతుంది!

సూత్రధారుడు — ఈశ్వరయ్యా, కోటీశ్వరయ్యా
కన్ను తెరిస్తే దూర్వాసయ్యా
ఈనాటి కొడుకులూ కోడళ్లు —
నువ్వు మింగలేని రోకళ్లు!

ఈశ్వరయ్య — విశ్వం నా కడుపున చెడ
బుట్టాడు అ దిక్కుమాలిన పిల్లని తప్ప వేరే
చేసుకోడట! చూస్తాగా!

సూత్రధారుడు — విశ్వం, విశ్వం!
విశ్వమంతటా అభ్యుదయం
రానున్నది మహోదయం!
జరజర సాగా ప్రగతి
నిర్ఘటిస్తే దుర్గతి!

విశ్వం — నాకూ ఆశలూ ఆశయాలూ ఉన్నాయి
వాటికోసం త్యాగం చెయ్యగల శక్తికూడా ఉంది

సూత్రధారుడు — మంచీ చెడ్డా చెప్పేవాళ్లు
నీతి నిజాయితీ చాటేవాళ్లూ
జీవితపు విలువలు తెలిసినవాళ్లూ
లేకపోలేదు మన దేశంలో
చచ్చిపోలేదు మన వ్యవస్థలో!

వెంకటేసు — నా పేరు ఎంకటేసు సావి
త్రమ్మ తన బిడ్డ ముకమైనా సూసిందా!

అరుణ — విడాకులు! విడాకులు!! ఏమిటా
ఆకులు?

సూత్రధారుడు — మేమాడే ఈ నాటకం
విడాకుల వింత నాటకం!
ఆలుమగల పితలాటకం
అంతా ఒక బూటకం!
జీవితపు నిత్య నాటకం
అంతులేని జగన్నాటకం!!

[తెర]

మొదటి అంకం

[పురుషోత్తం యింట్లో డ్రాయింగు రూమ్ చూడగానే గొప్పవాళ్ల ఇల్లని తెలుస్తుంది స్టేజికి మధ్యలో వెనకాతలే సింహద్వారం బయట నుంచి వచ్చే వాళ్లందరూ అందులోనుంచే రావటం, పోవట్యం. తలుపు తెరిచివున్నప్పుడు చూచాయగా చిన్న తోట కనపడుతూ వుంటుంది లోపల హాలు చాలా చక్కగా నవీన పద్ధతిలో అలంకరించబడింది పెద్ద కాశ్మీరు తివాసీ, దాని చుట్టూ ఖరీదైన సోఫాలూ, చిన్న చిన్న బల్లలు మధ్య బల్లమీద కట్ గ్లాసు పళ్లెంలో ఇకబానీ శైలిలో పువ్వులు, జముళ్లు పెద్ద సోఫా ప్రక్కనే రేడియోగ్రాం దానిమీద టెలిఫోను రెండు ప్రక్కలా గదుల్లోకి వెళ్లటానికి తలుపులు ఒకటి పురుషోత్తం గదిలోకి, ఇంకొకటి వాళ్ల అమ్మాయి అరుణ చదువుకునే గది ఎడమవైపున వున్న తలుపు భోజనాల గదిలోకి వంటింటి లోకి దారితీస్తుంది తలుపులకీ, కిటికీలకీ అందమైన పరదాలు గోడలకి అవసరమైనచోట ఆధునిక చిత్రాలు అవి ఎవ్వరికీ అర్థం అయేట్లు వుండ కూడదు ఒక పుస్తకాల బీరువా, తగుమాత్రంగా ఫర్నిచర్ పెట్టుకోవచ్చు తెర లేచే సమయానికి ఎవ్వరూ వుండరు సమయం ఏడుగంట లౌతుంది పురుషోత్తం అప్పుడే నిద్రలేచి కళ్లు నులుముకుంటూ ఆవులిస్తూ వచ్చి రేడియో ప్రక్కన సోఫాలో కూర్చుంటాడు పురుషోత్తం వయస్సు ముప్పైఐదు వడ్డూ, పొడుగూ, మంచి విగ్రహం జుట్టు వత్తుగా వుంటుందికాని చెంపల దగ్గర కొంచెం తెల్లబడుతోంది స్లీపింగ్ సూట్ మీద సిల్కు డ్రెస్సింగ్ గౌను వేసుకున్నాడు నోట్లో పైప్]

పురుషోత్తం వెంకటేసూ, వెంకటేసూ, కాఫీ తీసుకురా (టైము చూచుకుంటూ) అరే! వార్తలు రావాలే (రేడియో వేస్తాడు)

రేడియో ఆకాశవాణి వార్తలు చదువుతున్నది అవసరాల ఆశీర్వాదం భావిభారత పుర్యోగమనం దృష్ట్యా సాంఘిక సంక్షేమ కార్యక్రమంలో ప్రాతిపదికగా భూస్వాముల అధీనంలో వున్న వ్యవసాయ క్షేత్రాలని పరిమితం చెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించింది ఈ విప్లవాత్మకమైన సంస్కరణ చేయడానికి వీలుగా తగిన చట్టం వస్తుందని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తోంది —

వెంకటేసు (లోపలినుంచి కాఫీ తీసుకొచ్చి ప్రక్క బల్లమీద పెడతాడు వెంకటేసు అరవయ్యోపడిలో వున్నాడు పూర్తిగా నెరిసిన జుట్టు, చప్పిదవడలు చాలా నమ్మకస్తుడు మాటల్లో కొంచెం గ్రామీణపుయాస) అయ్యా, కాఫీ

పురుషోత్తం (కోపంగా రేడియో ఆపేసి) అవునవును! అత్తసొమ్ము అల్లుడు దానంచేశాట్ట!

వెంకటేసు అదేంటి బాబూ?

(నేపథ్యంలో) పేపరు సార్ (వీధి గుమ్మంలో పేపరు పడుతుంది వెంకటేసు అది తీసి పురుషోత్తానికిచ్చి లోపలకి వెళ్లిపోతాడు)

పురుషోత్తం (తాపీగా కూర్చుని, మధ్య మధ్య కాఫీ తీసుకుంటూ చదవటానికి ఉపక్రమిస్తాడు) న్యూఢిల్లీ ఇవాళ ఉదయం జరిగిన చర్చలనిబట్టి తేలిన విషయమేమిటంటే, భూపరిమితి చట్టం రావడం తథ్యమేకాని, చట్టానికొక విశిష్ట రూపం రాలేదని మా ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు ఒకే సంసారంలో నాలుగైదు భాగాలు పంచేసి తగు జాగ్రత్తపడ్డ దూరదృష్టి గల ఆసాముల ఆటకట్టడం ఎలా అన్న సమస్యమీద తర్జనభర్జన అయ్యాయి స్త్రీ ధనం విషయంలో కూడా అభిప్రాయబేధాలు వున్నట్లు వినికిడి భార్యాభర్తల సంగతి

(లోపలినుంచి సావిత్రి వస్తుంది వయస్సు రమారమి ముప్పై చాలా చక్కనిది తెల్లటి తెలుపు కోటేరేసిన ముక్కు విశాలమైన నేత్రాల్లో కొంచెం చిలిపితనం కనబడుతోంది)

సావిత్రి అదేమిటండోయి, భార్యాభర్తల సంగతంటున్నారు! చిలకా గోరింకల్లా వుండవలసిన భార్యాభర్తలూ పేపరెందుకెక్కారూ?

పురుషోత్తం అబ్బబ్బ! బ్రహ్మాండమైన ఉపద్రవం విరుచుకుపడుతూ వుందని నేను తల్లడిల్లిపోతూవుంటె నువ్వు చిలకలనీ, గోరింకలనీ కలలు కంటున్నావు!

సావిత్రి (కొంచెం ఆదుర్దాగా) ప్రొద్దుట లేచీలేవడంతోనే అంతబెడద ఏమిటొచ్చి పడిందండీ?

పురుషోత్తం ప్రారబ్దం! ప్రభుత్వం తీసుకొచ్చే చట్టం ప్రకారం మన యిద్దరికీ కలిసి ముప్పై ఎకరాలకంటే ఎక్కువ ఉండకూడదు వంశపారంపర్యాంగా నాకు సంక్రమించిన వంద ఎకరాలూ గవర్నమెంటు కైంకర్యమే!

సావిత్రి అ! ఏమటీ?! మా నాన్నగారు పసుపుకుంకుమ క్రింద నాకిచ్చిందికూడా ఊడ

ప్రారంభం!

లాక్కుంటారా? చూస్తాగా! ఇది నా ఆస్తి రిజిష్టరులో ఎప్పుడో నమోదయిపోయింది (నవ్వుతూ) ఈమాత్రందానికి గాబరాపడిపోయారా!

పురుషోత్తం సావిత్రీ, ఇది పురాణకాలం కాదు అప్పుడు నీ పేరిటదే ఒక సాధ్వీమణి నాలుగు చరణాలు కాంభోజీ రాగంలో పాడేసి యమధర్మరాజు లాంటి వాణ్ణి ధిక్కరించడమే కాకుండా, చిత్రగుప్తుని చిట్టా ఆవర్జాలన్నీ తారుమారు చేసేసింది ఇది కలికాలం నువ్వు ప్లేటు మార్చి నాలుగు కాదు—నలభై చరణాలు పాడినా వినే నాథుడు లేడు

సావిత్రి (దిగాలుగా) మరి మన ఆస్తిపాస్తులన్నిటికీ తిలోదకాలు వదులుకోవలసిందే? ఎంత అన్యాయం! ఎక్కడ చూచినా సీలింగే చివరికి రెండు లక్షలు పెట్టి కట్టిన ఈ యిల్లుకూడా లాక్కుంటారా? ఏమిటి? అప్పుడు మన గతి ఏం గాను? మన అమ్మాయి పెళ్లి ఎలా చేస్తాం?

పురుషోత్తం (చిరాకుగా) అరుణ సంగతా? ఎనిమిదేళ్ల పిల్ల — దాని పెండ్లి మాట యిప్పుడెందుకూ?

సావిత్రి బాగానేవుంది! ఇప్పటినుంచీ మన ప్రయత్నంలో మనం వుండకపోతే ఆనాటికి ఆస్తులు ఎక్కడనుంచి వూడిపడతాయి? ఇప్పుడే కట్నాలు ధరలతోపాటు ఆకాశం అందుకుంటుంటే అరుణ పెండ్లీడు కొచ్చేటప్పటికి ఎలావుంటుందో ఆలోచించారా? పిల్లకోసం మనం వెనకవేసుకునే ఆస్తి కాస్తా ప్రభుత్వం అమాంతంగా కబలించేస్తే దాని గతేంకాను?

లోక రక్షకుడు

అప్పుడే తూరుపు
తెల్లవారుచుండె
ఎల్లవారలు "బెతల్ హెమ్"లో
తెల్లబోయి చూచుచుండె
పశువుల పాకలో
శిశువొక ఉదయించె
అపూర్వ కాంతి ఏదో
లోకమంతటిని ఆవహించె !!
కన్నె మరియా కన్నది
సామాన్య మానవుణ్ని కాదు
పాపులైన వారిని మన్నించి
పాలించు పాపాయిని !
మానవాళినంత ఒక్క
మార్గాన నడిపించు
దీక్ష బూనిన లోక
రక్షకుడిని !

—టి. గౌరీశంకర్

పురుషోత్తం : అమ్మమ్మ ! ఇప్పుడర్థ మయిందా ? ఈ చట్టం నిజంగా మన ప్రాణాం మీదకే వచ్చింది.

సావిత్రి : (కొంచెం ధైర్యంగా) మీరు ఊరికే కంగారుపడకండి. చట్టాలు వచ్చినంత మాత్రాన మనం ఆస్తి వదులుకుంటామా ? అవి రాసే వాళ్లకి మాత్రం ఆస్తులు పాస్తులు వుండవా ?

పురుషోత్తం : నీ వాదన్తం ! బంగమీసాలు పెంచుకుని ఏనుగు అంబారీలమీద తిరిగిన మహా రాజాధిరాజులే కిక్కురుమనకుండా మాయమై పోయారు. మనమెంత ?

సావిత్రి : ఆ ! చట్టాలకేం తక్కువ ? కూర్చుంటే ఒకటి, లేస్తే ఒకటి ! కట్నాలు తీసుకోకూడదన్నారుకాని కట్నం లేకుండా ఏ పెళ్ళయినా జరుగుతోందా ?

పురుషోత్తం : కట్నం అంటే ఒకరకమైన నల్లధనం. అలాంటివాటిని హరిహర బ్రహ్మాదులు కూడా పట్టుకోలేరు ఈ సీలింగు చట్టం అలాంటిది కాదుగా ? మనకున్న ఆస్తి వివరాలంతా రిజిస్టర్లలో కరణాల చిట్టాల్లోనూ ఎక్కి కూర్చుంది. అవులిస్తే ప్రభుత్వం అంగుళాలతో సహా లెక్కపెట్టేస్తుంది (కొంచెం ఆలోచించి) ఉండు, ఒక చిన్న ప్లాను (గట్టిగా) వెంకటేసూ, వెంకటేసూ !

వెంకటేసు (ప్రవేశిస్తూ) ఏందె బాబయ్యా ?

పురుషోత్తం వెంకటేసూ నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి — ఆస్తి విషయం

వెంకటేసు బికారి ముండావాణ్ని, ఆస్తి సంగతి నాకెందుకు బాబూ ? . . పాలికో పరకో వున్న నేల మీ మామగారికే తాకట్టుపెట్టేశాను గదండీ ?

డైవోర్స్ – '70

పురుషోత్తం : అలా అనబోకు. కాలం మారి పోతోంది. ఎవరు చూశారు ? నువ్వు రేపు లక్షాధి కారివై పోవచ్చు.

వెంకటేసు : మీకంతా ఏళాకోళం బాబూ. ఇవాళో రేపో కన్నుమూసేవాడిని. నాకెందుకు ఆస్తి ? చిన్నప్పటినుంచీ సాయిత్రమ్మని నా కళ్లల్లో పెట్టుకు పెంచాను. ఈ ఇల్లు వాకిలీ కళకళ లాడుతుంటే, నాకదే చాలు.

పురుషోత్తం : నువ్వంత మంచివాడివి కాబట్టే నా ఆస్తిలో కొంత భాగం నీపేర రాసేద్దామను కుంటున్నాను.

సావిత్రి : (నిర్ఘాంతపోయి) ఆ ! ఆస్తి వెంక టేసుకి రాసి యిస్తారా ?

పురుషోత్తం : (కొంచెం తెలివిగా) వెంక టేసుకి మాత్రం తెలీదూ ? అస్తంతా ప్రభుత్వం పాలు చేసేబదులు వెంకటేసుకి కొంచెం ఇస్తే వాడూ బాగుపడతాడు, మన ఆస్తి పరులపాలు పడకుండా వుంటుంది.

సావిత్రి : ఓహో ! ఏమిటో అనుకున్నాను. మీకుకూడా అప్పుడప్పుడు మంచి ఆలోచనలే వస్తుంటయ్యన్నమాట.

వెంకటేసు : (గాబరాగా) నాకేమీ అర్థం కావడంలేదు బాబూ. నిక్షేపంలాంటి ఆస్తి నౌక రోడికి రాయటవేఁమిటి ?

పురుషోత్తం : ఎవరిదగ్గిరా అనకు, ఇదొక చిన్న ప్లాను. ప్రభుత్వం ఎవరికీ పదిహేను ఎకరాల కంటే ఎక్కువ ఉండకూడదని ఆలోచిస్తున్నదట. ఆ చట్టం నిజంగా వచ్చిందంటే మనకి చేతికి చిప్ప! ముందుగా జాగ్రత్త పడటం మంచిది. నీలాంటి నమ్మకస్తుల్ని చూచి ఆస్తిని నీ పరం చేస్తే, అది మన అధీనంలో వున్నట్లేగా !

వెంకటేసు : అదెలా బాబూ ! నాకు రాస్తే మీ అధీనంలో ఎలా వుంటుందీ ?

పురుషోత్తం : అదేగదోయ్! చెప్పేది! ఏ దారిన పోయేవాడికో ఇస్తామా ? నువ్వెన్నటికీ ద్రోహం చెయ్యవని నాకు బాగా తెలుసు. అందుకే నిన్ను సెలక్టు చేశాను.

వెంకటేసు (తబ్బిబ్బుగా) ద్రోహమా ? ఎంత మాటన్నారు ? నా గొంతులో ప్రాణం వున్నంత కాలం మీకు ద్రోహం చెయ్యడమే !

సావిత్రి : (పురుషోత్తంతో) మీరు తొందర పడకండి వెంకటేసు స్వతహాగా మంచివాడే, కాని డబ్బు పాపిష్టిది

పురుషోత్తం : నేను చెప్పేది పూర్తిగా విను. వెంకటేసూ, ఆస్తి రాసిచ్చేముందు మనం ఒక చిన్న ఒప్పందం చేసుకోవాలి. అంతే

వెంకటేసు : అయ్యో, మీ ఆస్తీ వద్దు, ఒప్పందమూ వద్దు నన్నిలా బ్రతకనియ్యండి.

పురుషోత్తం : ఉండవోయి, అంత భయపడి పోతావేం ? ఆస్తి నీ పేర రాసినంత మాత్రాన నీకు పూర్తిగా కట్టబెట్టేస్తానా ? తగు మాత్రంగా కమిషను ముట్టచెప్తానులే

వెంకటేసు అది మోసంకాదా బాబూ ? తమరంటోళ్ళు సెయ్యొచ్చా ?

సావిత్రి : ఇందులో మోసమేముంది వెంక టేసూ ? — మన స్వార్జితమైన భూమిని ప్రభుత్వం లాక్కుని ఎల్లయ్యకూ, పుల్లయ్యకూ పంచివేయటం న్యాయమేనా ? — నువ్వు నన్ను పెంచావు. ఇప్పుడు అరుణని ఆ చేతుల్తోనే పెంచుతున్నావు. ఉన్న ఆస్తి అంతా గవర్నమెంటు ఊడలాక్కుంటే, రేపు దాన్ని ఏ అయ్య చేతుల్లోనో పెట్టాలా ?

వెంకటేసు : సాయిత్రమ్మా, నువ్వు పట్టణం వచ్చాక శానా మారిపోయావు. ఆస్తికోసం దొంగ రాతలు రాయించుకోమంటావా ? మసి పూసి మారేడుకాయ చేద్దామనుకుంటే పెబుత్వం ఊరు కుంటుందమ్మా ? వద్దమ్మా, వద్దు ...

పురుషోత్తం : ఆ లావాదేవీలన్నీ నేను చూచు కుంటాగా ! నువ్వు 'సరే' అను ... మన నరహరిని పిలిపించి ఇవాళే వ్యవహారం ఫైసలుచేయిస్తా.

వెంకటేసు : అదేంటి బాబూ ... తెలియక ఆమె ఏదన్నా అన్నా మీరుకూడా, తొందరపడ తారా ! ఆస్తి చేతిలోకొచ్చాక మీకు పంగనామాలు పెట్టేస్తే ఏం చేస్తారు బాబూ ? సాయిత్రమ్మ అన్నట్టు నేనూ మామూలు మనిషినే ... ఏ పాడు బుద్ధి పుడుతుందో —

పురుషోత్తం : నువ్వలా ఎన్నటికీ చెయ్యవని నాకు పూర్తిగా నమ్మకం వుంది.

వెంకటేసు : పోనీలెండి. నేను సెయ్యక పోవచ్చు. నా బిడ్డ లూరుకుంటారా ! మా పెద్దోడు — అసలే మొండిముండావాడు. ప్రతి ఎలక్షనులోనూ అదే — మనం నోరెత్తితేచాలు భూస్వాములు నశించాలని గావుకేక వేస్తాడు. నాకు మీరు ఆస్తి రాసిచ్చారని ఆడికి తెలిస్తే నా గొంతు పిసికి లాక్కుంటాడు. (లోపలికి వెళ్లిపోతాడు.)

సావిత్రి : మా వెంకటేసు ఎంత నిక్కచ్చి మనిషో చూశారా ? పైగా మొండిఘటం.

పురుషోత్తం : వాడు మొండిఘటమో కాదో గాని, నువ్వు మాత్రం అయోమయం. నేను వెంక టేసుని టెస్టు చెయ్యడానికి అన్నానుగాని, ఆస్తి ధారపోయటానికి బలిచక్రవర్తినా ఏమిటి ? ఒకసారి చెయ్యిజారిపోతే, కాంతా, కనకం మళ్ళీ దొరక వంటారు.

సావిత్రి (చిటపటగా) నేను మీ చెయ్యి జారి పోనులెండి ఆ భయం మీకేమీ అక్కర్లేదు ముందు ఆ కనకాన్ని కాపాడుకోండి

పురుషోత్తం : (అదుర్దాగా) ఏ కనకం ?

(బయట నుంచి పురుషోత్తంగారూ)

పురుషోత్తం : ఓహో ! నరహరిగారేనా ? రాండి

(నరహరి ప్రవేశిస్తాడు వయస్సు నలభై. ప్లీడరు దుస్తులు కొంచెం లావుగా పొట్టిగా వుంటాడు బట్టతల, కళ్ళద్దాలు) ఏమిటి సంగతి ! ప్రొద్దుటే బయలుదేరారు ? (సావిత్రితో) నరహరి గారికి కాఫీ తీసుకురా —

సావిత్రి అలాగే — ప్లీడరుగారు సమయానికే వచ్చారు అయన్ని సంప్రతించకూడదూ ?... (లోప లికి వెళ్తుంది)

నరహరి : మీ అర్జెంట్ ఏదో మాట్లాడాలంటు న్నారు. అర్జెంటుగా ఒక డైవోర్సు కేసుమీద వెళు

న్నాను... దారేకదా మిమ్మల్ని చూచిపోదామని వచ్చాను

పురుషోత్తం : డైవోర్సా! (గొంతు తగ్గించి) మనకు తెలిసినవాళ్ళ కారుగదా!—

నరహరి : క్లయింట్ల సంగతి ఇతరులకి చెప్ప కూడ దనుకోండి... కాని, (నెమ్మదిగా) నోరు విప్పి అడిగారా — చెప్పకపోతే ఏమనుకుంటారో! ఎవరో ఏమిటి ? — మీ ప్రక్కింటివాళ్ళే...

పురుషోత్తం : (ఆశ్చర్యంగా) ఆ! ఏమిటీ! మా ప్రక్కింటి పరంధామయ్య పెళ్ళాన్ని డైవోర్సు చేస్తున్నాడా ?

నరహరి : వాడి మొఖం! వాడు డైవోర్సు చేయటమేమిటి ? ఆయన భార్య పారిజాతం ఇక పరంధామయ్యతో కాపరం చెయ్యనని భీష్మించు క్కూర్చుంది —

సావిత్రి : (కాఫీ తీసుకొస్తూ) ఏమిటేమిటీ? పారిజాతం పరంధామయ్యతో కాపరం చెయ్యదా ?

పురుషోత్తం : (గతుక్కుమని) పడింది, నీ చెవుల్లో పడింది! ఇక కొంపలంటుకున్నట్లే!

నరహరి : ఫరవాలేదులెండి. సావిత్రమ్మ తొందరపడి ఎక్కడా అనే మనిషి కాదు...

పురుషోత్తం : (హాస్యంగా) మా ఆవిడ సంగతి నాకంటే మీకే బాగా తెలిసినట్లుందే ?

సావిత్రి : చెప్పారులెండి, పెద్ద రహస్యం! ఆ యింట్లో సంగతులు వాడవాడలా తెలుసు ... ఇలాంటిదేదో భాగవతం జరుగుతుందని మన పని మనిషి రవణమ్మ నాకెప్పుడో చెప్పింది ...

పురుషోత్తం : ఇంతకీ నరహరిగారూ, నిజంగా కాలవైపరీత్యమనే చెప్పాలి లేకపోతే ఈ విడాకులేమిటి ? రామ! రామ! ... పూర్వం మూడుముళ్ళూ ఒకసారి పడితే యిక జన్మ జన్మలకీ ఆ భర్తే లభించాలని కోరుకున్న మహాపతివ్రతల దేశం యిది ...

సావిత్రి : బాగానేవుంది! ఆనాడు వాళ్ళలా అనుకునేవాళ్ళు కాబోలు ... ఈనాడు పారిజాతానికి ఈ జన్మలోనే పరంధామయ్య బోరుకొట్టివుంటాడు. ఎవరి ఇష్టం వాళ్ళది!

నరహరి : మాంచి లాపాయింటే ... మనలో మాట ... చచ్చిపోతూ మా అమ్మ చెప్పిన ప్రకారం మా ఆవిడని చేసుకున్నాను స్త్రీ లోకంలో రత్నం అంటే నమ్మండి. వంకాయ పుల్లగూర, ఇంగువ పోపువేసిన పప్పుచారూ చెయ్యటంలో అఖండురాలు. అంతమాత్రాన వచ్చే జన్మల్లో కూడా ఆవిడే నాకు భార్య కావాలనుకునే చవటననటండీ ? —

సావిత్రి : మీరే అలా అనుకుంటే, మీ ఆవిడేమనుకోవాలి ? సాధక బాధకాలు యిద్దరికీ వుంటాయి ... (పురుషోత్తంతో) .. మీరు నరహరిగార్ని సలహా అడుగుతానన్నారుగా... కొంచెం కనుక్కోండి.

పురుషోత్తం : (కొంచెం చిరాగ్గా) ప్లీడరు గారు తొందరగా వెళ్ళాలట. మరోసారి ...

నరహరి : (ఆశగా) వ్యవహారమేమైనా వుందా ? ... అడిగెయ్యండి ... నేనెలాగో సర్దు కుంటాను మీకంటే పరంధామయ్యగారు ఎక్కువ టండీ! ... యింతకాలంగా స్నేహితులుగా వున్నాం నేనంటే అమాత్రం నమ్మకంలేదా ? —

పురుషోత్తం : (నసుగుతూ) అసలు సంగతి చెప్పాలంటే నోరు రావడంలేదు ... విషయం అటు వంటిది ..

నరహరి : అబ్బెబ్బే! నేను పరాయివాడి నటండీ ? ... మీ విషయంలో – అటు సూర్యు డిటు పొడిచినా యింకొకడికి తెలియనిస్తానా ?

సావిత్రి : నరహరిగారింత నిక్కచ్చిగా చెప్తుంటే యింకా నీళ్ళు నములుతారేమిటండీ ?

పురుషోత్తం : నరహరిగారూ, రాబోయే భూసంస్కరణ చట్టం మమ్మల్ని చాలా యిరుకున పెట్టేసింది. పెద్దలు సంపాదించిన వంద ఎకరాల మాగాణీ, మా ఆవిడకి పసుపుకుంకం క్రింద యిచ్చిన పాతిక ఎకరాలూ, గవర్నమెంటు కైంకర్యమే నంటారా ? ఏదో ఒక దారి వుంటుందిలే, వూరికే బెంబేలు పడొద్దని మా ఆవిడకి ఎంత నచ్చచెప్పినా, అదే మనస్సులో పెట్టుకొని బాధ పడతావుంది.

నరహరి : శ్రీరంగనాథా! ఇంత ఆలస్యం చేశా రేమిటండీ! ఐదారు నెలల క్రిందట నా చెవిలో వేస్తే అంతా పకడ్బందీగా చేసేసేవాడిని. అందుకే, దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నారు పెద్దలు!

సావిత్రి : మా ఆయన పట్టి సత్యకాలపు మనిషండీ అయినా ఏమనుకొని ఏం లాభం ? మన కెలా రాసుందో అలా జరుగుతూంది. (కొంచెం బాధగా) మా జీవితాలు ఎలాగో వెళ్ళిపోతాయి. కాని మా అరుణ సంగతే నాకు పెద్ద సమస్యయిపోయింది

పురుషోత్తం : ఇంతకీ నరహరిగారూ, ఈ సమస్యకేమీ పరిష్కారం లేదంటారు! ఆస్తికి తిలోదకాలే ?

నరహరి : అబ్బే! నేనలా అన్నానటండీ ? చక్కని రాజమార్గం లేకపోయినా ఏవో డొంకతిరుగుళ్ళు లేకపోతయ్యా ? 'లా'లో వున్న గొప్పతనమే అది! అయితే తమలాంటి పెద్దవాళ్ళకి చెప్పటానికి సంకోచంగా వుంది.

సావిత్రి : ఉన్నపళంగా ఉపద్రవం వచ్చిపడుతూ వుంటే సంకోచిస్తారేమిటి ? ఫరవాలేదు, చెప్పండి.

నరహరి : (నసుగుతూ) మరి... మీరేమీ... అనుకోరుగదా!

పురుషోత్తం : అనుకునేట్లయితే నీ సలహా కోసం ఇంత ప్రాధేయపడట మెందుకూ ? ఊ!

నరహరి : (బెదురుగా) ఈ పరిస్థితుల్లో ఒక్కటే ఉపాయం వుంది. చట్ట ప్రకారం ఆస్తి భార్యా భర్తలిద్దరికీ కలిపి పరిమితం చేస్తున్నారు కదా! కిటుకంతా అందులోనే వుంది. భార్యాభర్తలు కనక వేరైతే —

సావిత్రి : (కంగారుగా) ఏమిటంటున్నారు ? మేము వేరైపోవాలా ? సలహా ఇవ్వమంటే మీరు చెప్పేదిదా ? భలే ప్లీడరువయ్యా!

నరహరి : చెప్పనో దేవుడా అంటే ఏమీ ఫరవాలేదని గొంతుమీద కూర్చున్నారు. తీరా చెప్పిన తర్వాత నానా మాటలూ అంటున్నారు మాకున్న బాధలే యివి. నేను విడిపొమ్మన్నానా ? అలాంటి దురుద్దేశం ఉంటే ఈ నరహరికి నరకం తప్ప వేరే లేదు. పోనీలెండి, వస్తా. (లేవబోతాడు)

పురుషోత్తం : నరహరిగారూ, కూర్చోండి. మా ఆవిడ స్వతహాగా తొందర మనిషి ఇలాంటి విష యాలు నిదానంగా ఆలోచించాలి. ఇంతకీ మీరు చెప్పే సలహా —?

సావిత్రి : బోడి సలహా! ప్రొద్దున్నే వచ్చి మనల్ని వేరైపొమ్మంటున్నాడు!

పురుషోత్తం : (కొంచెం విసుగ్గా) నువ్వు కాస్సేపు ఊరుకోందూ. ఆయన్ని పూర్తిగా చెప్పనీ.

నరహరి : ఈ బెడద తప్పించుకోడానికి కొంత మంది లాంఛనప్రాయంగా విడాకులు పుచ్చుకుంటు న్నారు అలా అయితే ఎవరి ఆస్తి వాళ్ళకి ఉంటుంది.

పురుషోత్తం : ఆస్తి కోసమని విడాకులు తీసుకుని ఊళ్ళో బ్రతకగలమండీ ?

నరహరి : అవ్వా కావాలి, బువ్వా కావాలంటే ఎలా కుదురుతుంది ? మీరు ముందుగానే మేలు కొనివుంటే, ఏ బావమరిదికో, ఎప్పుడో పుట్టబోయే మనవడికో పంచేసి రాజాలాగ కాలుమీద కాలు వేసు కుని కూర్చుండేవారు. అలా చేసిన వాళ్ళంతా దూర సంధాగ్రాహులు. మీ విషయం వేరు. అటో ఇటో మీరే తేల్చుకోవాలి.

సావిత్రి : ఆలోచిస్తుంటే నరహరిగారు చెప్పేదికూడా సబబుగా ఉన్నట్లే వుంది.

పురుషోత్తం : (నిర్ఘాంతపోయి) నువ్వు క్షణ క్షణానికీ ప్లేటు మార్చేస్తుంటావు. కొంపతీసి నాకు విడాకు లిచ్చేస్తావా ఏమిటి ?

సావిత్రి : నిజంగా విడాకులు కావుగదండీ!

నరహరి : బాగా చెప్పావమ్మా. అసలు పాయింటే అది! గిరీశంగారు ఎప్పుడో చెప్పినట్లు మనం సమయానుకూలంగా ఎత్తులు వెయ్యకపోతే నెగ్గుకురాలేంగా!

పురుషోత్తం : యింతకీ మేము విడాకులు తీసుకోవాలంటారు. అందులో ఎన్ని చికాకు లున్నాయో గమనించారా? అసలు సంగతి — మా ఆవిణ్ణి విడిచి నేనొక్క నిమిషం వుండలేను.

సావిత్రి : నిజమే! నేనుమాత్రం వుండ గలనా ?

నరహరి : అంతదాకా రానిస్తే నేనెందుకూ అంట! ఈ విడాకులు చట్టంకోసమేగా! వాటి దారిన అవి, మీదారిన మీరూ వుంటారు.

సావిత్రి : (గాభరాగా) అమ్మబాబోయ్! నేను చచ్చినా వేరుగా వుండలేనండీ. (అనుమానిస్తూ) మాఆయన స్వతహాగా మంచివారే ... కాని ఎంత మంచివాళ్ళయినా భార్య దగ్గరగా లేకుంటే బుద్ధి పెడదార్లు పడుతుంటుంది.

పురుషోత్తం : చాలువాళ్ళే! ఇన్నేళ్ళొచ్చినా నీకీ అనుమాన పిశాచం వదల్లేదు. (కోపంగా) ఇంట్లోకి పో!

[ఇంకా వుంది]

త్వరలో
రాజీ
పెద్ద కథ

* సినిమా విశేషాలు *

"జన్మ జన్మల బంధం"

వెంకటరమణా పిక్చర్స్ రంగుల్లో నిర్మిస్తున్న "జన్మ జన్మల బంధం" చిత్రం యొక్క రషస్ చూశాను లక్ష్మణగోరే ఛాయాగ్రహణం ఎంత కన్నుల పండుగ చేసిందో! అగ్రనటి వాణిశ్రీ ముఖంలో కొత్త అందాలు అగుపించాయి స్వీట్ సిక్స్‌టీన్ అంటారే, అలా వున్నది వాణిశ్రీ

హీరో కృష్ణ యింత అందంగా ఏ చిత్రం లోనూ కనిపించలేదేమో అనిపించింది పాలబుగ్గల పసివాడు చందాన చక్కగా వున్నాడు గుమ్మడి ఎంత బాగా వున్నాడో తెలుసా?

ఈ చిత్రం పి చంద్రశేఖరరెడ్డి అంతమ్మ సించడం తథ్యము లనిపించింది "ఈనాటి బంధము ఏనాటిదో ఏనాటికయినా యీ బంధము వాంఛనీయము" అనెడి ప్రేమ సూత్రంపై అల్లబడిన యీ కధను పి లలిత రాసింది మహారధి మాటలను వ్రాయి, మహదేవన్ సంగీతాన్ని సమకూర్చ ల శాఖలకు పరిపూర్ణత రాకుండా వుండదు? ఎల్ వి స్వామి నిర్మాత

రామ్ -రహీం"లో ఒక సన్నివేశం



జమునకు 24 ఏండ్లు

రాబోయే మార్చినాటికి జమునకు యిరవై నాలుగు వెళ్ళి, యిరవై అయిదు వస్తుంది ఒకనటి కధానాయికగా యిన్నేండ్లు రాణించడం జమునకు మాత్రమే చెల్లింది ప్రపంచ చిత్ర చరిత్రలో యిది అపూర్వమైన విషయం


స్వర్గీయ రాజారావు చూపెట్టిన మహానటి యిప్పటికీ ప్రేక్షకుల హృదయాన గట్టి స్థానాన్ని ఏర్పరచుకొని యున్నదంటే, ఎంతటి తపస్సంపన్నురాలై యుండాలి జమున మీద ప్రజలకు ప్రత్యేకమైన ప్రేమ వున్నది గొటట్టే, రెండున్నర దశాబ్దాలుగా యింతటి మహర్దశను అనుభవించగలిగింది

వచ్చే ఏడు రజతోత్సవ వైభవాన్ని చేసుకునే హక్కు జమునకు వున్నా, యింత చరిత్రను సృష్టించిన వుత్తమ కళాకారిణిని పరిశ్రమ పరంగా సత్కరించి, ఆశీర్వదించడం న్యాయ మనిపిస్తుంది

ప్రస్తుతం జమున నటిస్తున్న చిత్రాలెన్నన

మనోరంజనీ పిక్చర్స్‌వారి "భారతి", వనజా వారి "వనజ – గిరిజ", జె కె ప్రొడక్షన్స్‌వారి "బాల నాగమ్మ", పీసస్ – మహీజా పిక్చర్స్‌వారి "యశోదా కృష్ణ", నహతా ఎంటర్ ప్రైజెస్‌వారి 'సూర్యకాంతి', ఆదిత్య చిత్రవారి కొత్త చిత్రం, అనిల్ ప్రొడక్షన్స్‌వారి "సంసారం", సూర్య చిత్ర వారి "మంచి రోజు" వంశీకృష్ణా ఫిలింస్‌వారి "డాక్టర్ అరుణ" చిత్రాలలో జమున వైవిధ్యమున్న, విశిష్టమైన పాత్రలను పోషిస్తున్నది. నాకు తెలిసి ఆమె వదిలేన చిత్రాలు నాలయిదు వున్నాయి నేను ౦ న్న తొమ్మిది చిత్రా లో జమునకు ప్రాధాన్యత వున్న వేష లేకపోతే అ౦ చెయ్యదన్న నిజ ఆ దరికీ తెలి నదే

ఇరవై రెండు వత్సరాలు అయిన తరువాత దర్శకత్వ ట్లు ఆ క్తిని కన రచి జము కు నావళి య య ధ్వను తో త్కారి చగ దన్న నమ్మక నాకు వున్నది ముౘ దర్శకురాలిగా మ చి చిత్రాన్ని అ దివ్వగ దని ఆశిస్తున్నాను



"సూర్యకాంతి"లో ఒక దృశ్యం



"కాదంబరి" (హిందీ)లో విజయ్ అరోరా

యశోదా కృష్ణ!

పీసస్ - మహీజా పిక్చర్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన యీ పౌరాణిక చిత్రం లోగడ వచ్చిన ఎన్నో పౌరాణికాలను అధిగమించే విధంగా నిర్మితమైంది భారీ చిత్ర నిర్మాణం అంటారే అయ్యది "యశోదా కృష్ణ"లో కనిపిస్తుంది సెట్ల నిర్మాణమయితేనేమి, ఆభరణ అలంకారాలయితేనేమి ప్రేక్షకులను ఆశ్చర్య చకితుల్ని చేస్తుంది నిర్మాత సి హెచ్ ప్రకాశరావు పౌరాణిక చిత్ర నిర్మాణంలో అద్వితీయుడు అనిపించుకునే విధంగా యీ చిత్రం తయారైంది

చిత్రం గూర్చి వ్రాయాలంటే, ఒక గ్రంధం రాయదగిన విధంగా దర్శకుడు సి ఎస్ రావు, రచయిత ఆరుద్ర, సంగీత సారధి రాజేశ్వరరావు, ఛాయాగ్రాహకుడు జి కె రాము తమ ప్రతిభా సంపత్తినంతా ధారపోశారు ఆ రోజుల్లో "లవకుశ"ను ప్రజలు ఎంతగా మెచ్చుకొన్నారో, యీ రోజుల్లో "యశోదా కృష్ణ"ను ప్రజ అంతగా మెచ్చుకొంటారు ఇది అతిశయోక్తి కాదు చిత్రం అంత అందంగా, ఆనందించదగిన విధంగా వచ్చింది

పాత్రధారులయిన ఎస్వీ రంగారావు, జమున,



"అమ్మాయిలూ జాగ్రత్త"లో ప్రభ, నరసింహరాజు

గుమ్మడి కృష్ణకుమారి శ్రీధర్ చంద్రమోహన్ మ జా పురాణా లో విని చే వాటిని యధాతధ గా తెరపై సాక్షాత్కరి పచేశారు రామ కృష్ణను రాముడుగా కృష్ణుడుగా మహా విష్ణువుగా శ్రీనివాసుడుగా చాలా అం ద గా పురాణ పురుషుడిగా చిత్రి చిన దర్శకుడ్ని అభిన ది చాలి డబ్బు వర్ష కురి చే నా చిత్రానికి నవయుగ ఓదారులు



''ఓ సీతకథ''

వైజయంతి మూవీస్ !

''నటరత్న'' నటించడానికి అంగీకరించిన మరొక కొత్త సంస్థ యిది. దీనికి అశ్వినీదత్ అధినేత. ఈయన ''ఓ సీతకథ'' చిత్ర నిర్మాతలలో ఒకరు. ఎన్టీరామారావు ధరిస్తున్న పాత్రలో స్పెషాలిటీ వున్నదని కథకుడు భమిడిపాటి చెప్పారు ఈ చిత్రానికి భాస్కరరావు ఛాయగ్రహణాన్ని, మహదేవన్ సంగీతాన్ని నిర్వహిస్తున్నారు. కె. బాపయ్య దర్శకుడు. ఈ చిత్రంలోని కథానాయిక పాత్రను వాణిశ్రీ పోషిస్తున్నది. ఇతర ముఖ్య భూమికలను జగ్గయ్య, సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య ధరిస్తారు

జనవరి ఆరునుంచి రెగ్యులర్‌గా షూటింగు జరుగుతుంది లక్ష్మి ఫిలింస్ ద్వారా యీ చిత్రం విడుదల గావడం విశేషం. ఈస్ట్‌మన్ కలర్‌లో

సినిమా

నిర్మితమయ్యే యీ చిత్రంలో ఎన్టీఆర్ ఎంతో వైవిధ్యమున్న పాత్రను పోషిస్తున్నారు.

వర్థమాన దర్శకుడు బాపయ్యకు వచ్చిన బలే ఛాన్సుయిది. ఇందులో తన ప్రతిభను చూపెట్టి ప్రజల మన్ననలను పొందగలిగితే, రాబోయే రోజులు చాలా ఆశాజనకంగా వుంటాయి.

అపజయం ఎరుగని జంట

మహానటుడు ఎన్టీరామారావు, అగ్రనటి వాణిశ్రీ కలిసి నటించిన చిత్రాలన్నీ ప్రజాదరణ పొందిన నిజాన్ని ఎవరూ కాదనలేరు.

''కోడలుదిద్దిన కాపురం, నిండుహృదయాలు, దేశోద్ధారకులు, మనుషుల్లో దేవుడు'' మున్నగు చిత్రాలలో ఎన్టీఆర్—వాణిశ్రీ జంటను ప్రేక్షకులు విపరీతంగా మెచ్చుకొన్నారు. ఈజంటకు అపజయం లేదు.. యిక ముందు రాదు

త్రివేణితో కొత్త సంవత్సరం

ఆంధ్రుల అభిమాన నటుడు, నందమూరి తారకరామ నామధేయుడు వొప్పుకుంటే, ఆయనతో చిత్రాలను నిర్మించాలని తహతహలాడేవాళ్లు అనేకులు వున్నారు. అందరినీ తృప్తిపరచడం చాలా కష్టం. అందుకే కథనుబట్టి, అందులో తను ధరించే పాత్రనుబట్టి చిత్రాలను వొప్పుకోవడం జరుగుతూంది. ఎన్టీఆర్‌కి బాగా నచ్చిన కథను త్రివేణి పేర్రాజు వర్ణ చిత్రంగా నిర్మిస్తున్నారు.

త్రివేణితో ఎన్టీఆర్ కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. జనవరి ఒకటే నుంచి ''బంగారు మనిషి'' షూటింగు జరుగుతుంది. యావద్భారత ఖ్యాతి నార్జించిన ఏ. భీమ్‌సింగ్ ఈ చిత్రానికి దర్శకుడు. దీనికి గొల్లపూడి రచనను, మహదేవన్ సంగీతాన్ని, విఠల్‌రావు ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు ముఖ్య పాత్రలను లక్ష్మి, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, అల్లురామలింగయ్య, రమాప్రభ పోషిస్తున్నారు. ఈ చిత్రానికి వలంపురి సోమనాథ్ ట్రీట్‌మెంటును సమకూర్చారు బంగారం పండించే కథలో బంగారు మనిషిగా నటరత్ననటించ వసూళ్లకు వగచపనిలేదు.

శ్రీ త్రి మూర్తి ఎంటర్ ప్రైజస్

ఈ సంస్థకు యన్. అంబికేశ్వరరావు, జి. యల్. యన్. ప్రసాద్ అధినేతలు. వీరు నిర్మిస్తున్న చిత్రం పేరు ''మంచికోసం''. యం: కృష్ణ దర్శకత్వంలో, కె వి. మహదేవన్, ఘంటసాల, విజయకుమార్‌ల సంగీత నిర్దేశకత్వంలో, ఆనిశెట్టి మాట, పాటలతో రమ్యంగా తయారవుతున్న ఈ చిత్రంలో మక్కళ్ తిలగం యం జి. ఆర్, జయలలిత, నంబియారు, భారతి, మనోహర్, గీతాంజలి, వి. కె. రామస్వామి, పండరీభాయి, నాగేష్, మనోరమ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రం జనవరిలో విడుదలౌతుంది.



''రోటీ''లో రాజేష్‌ఖన్నా, ముంతాజ్

అగ్రనటి అంగీకారం

ఆంధ్రుల అగ్రనటి, ప్రేక్షకుల కిష్టమైన నటి అయిన వాణిశ్రీని యిటీవల "కథానాయకుని కథ" సెట్లో కలిశాను. ఆమెను చూడడానికి వచ్చిన అభిమానులు వందల సంఖ్యలో వున్నారు. వారందరితో ఆమె చాలాసేపు కబుర్లు చెప్పింది. కొందరికి ఆటోగ్రావ్‌లో సంతకం పెట్టింది. వాళ్ళు వాణిశ్రీని కోరిన కోరికను నేను విన్నాను. అదేమిటంటే. ఎక్కువ చిత్రాలలో నటించమని.

ఇప్పుడామె అంగీకరించిన చిత్రాలను పాఠకులకు తెలపవలసిన బాధ్యత నాకు ఎంతేని వుంది.

తారకరామా పిక్చర్స్‌వారి "కథానాయకుని కథ", పి ఎస్ ఆర్. పిక్చర్స్‌వారి "మాయా మశ్చీంద్ర", సురేష్ మూవీస్‌వారి "శాంతినికేతన్", ఏ. వి. ఎమ్. వారి రెండు చిత్రాలు, వైజయంతీ మూవీస్‌వారి చిత్రం, భాస్కర చిత్రవారి కొత్త చిత్రం, మారుతీ ప్రొడక్షన్స్‌వారి "బాబు", రంజిత్ మూవీస్‌వారి "చీకటి వెలుగులు", త్రిమూర్తి ప్రొడక్షన్స్‌వారి "కరుణ" చిత్రాలలో విభిన్న మనస్తత్వాలు గొన్న ప్రత్యేకత వున్న పాత్రలను పోషిస్తున్నది. నడిగర్ తిలగం శివాజీగణేశన్‌తో రెండు తమిళ చిత్రాలను అంగీకరించింది.

విప్లవ వనిత "కరుణ"గా వాణిశ్రీ

త్రిమూర్తి ప్రొడక్షన్స్‌వారి రెండవ చిత్రానికి "కరుణ" అని పేరు పెట్టారు, దర్శకుడు డూండీ. కరుణ పాత్రను అగ్రనటి అనమానంగా పోషించినట్టు వార్త. సంఘంలో స్త్రీ జాతికి వున్న ప్రత్యేక అంతస్తును, గౌరవాన్ని చాటిచెప్పే సంచలనాత్మక చిత్రమే "కరుణ". పరిశ్రమలో ఎన్నో శాఖలలో ఎంతో అనుభవం గడించిన డూండీ "కరుణ" చిత్రాన్ని సర్వజన రంజకంగా రూపొందించినట్టు వార్త ఈ చిత్రంలో కృష్ణ ద్విపాత్రాభినయం ప్రేక్షకుల ప్రత్యేక ప్రశంసలకు పాత్రమయ్యే విధంగా ఆయన నటించినట్టు వార్త.

"మరపురానికథ" జంట మరపురాని నటన "కరుణ" చిత్రానికి హైలైటు. చక్రవర్తి సంగీతం, రామలక్ష్మి సంభాషణం, దేవరాజ్ ఛాయాగ్రహణం ఈ చిత్రంలో పోటాపోటీగా పనిచేశాయి.

కొత్తదనం కాంక్షించే సినిమా వీక్షకులకు నిర్మాతలు జి. సాంబశివరావు, పి. బాబ్జి అందించే ఆణిముత్యం "కరుణ" చిత్రం ఇందులో ప్రమీల, ఎస్వరలక్ష్మి, టి. జి కమలాదేవి, ప్రభాకరరెడ్డి, శరత్, రావికొండలరావు, మాడా, పి జె. శర్మ, శుభ ముఖ్యపాత్రధారులు శ్రీఫిలింస్ విడుదలచేసే యీ చిత్రం హైదరాబాదు సారధిలో షూటింగు జరుపుకుంది.



కొత్త నటి సత్యప్రియ

సినిమారంగంలో కొత్తగా ప్రవేశించిన కొద్ది మంది మంచి తారలలో ఈ సత్యప్రియ ఒకర్తె అని రాయడానికి నేను సంశయించడంలేదు.

ఈమెకు రూపాన్ని, మంచి కంఠాన్ని భగవంతుడిచ్చాడు. ఈమెకు నృత్యాన్ని, వున్నత విద్యను తల్లిదండ్రులు చెప్పించారు. ఈమెకు నటించాలన్న కోర్కెను స్వర్గీయ డి ఎల్ నారాయణ కల్గించారు.

"పెద్దలు మారాలి" చిత్రం తరువాత డి. ఎల్. యీమెను హీరోయిన్‌గా పెట్టి కలర్ చిత్రం తీయదలిచారు. ఆయన ఆశ నెరవేరలేదు... ఆయనే లేకుండాపోయారు.

తనకు గొప్ప ఛాన్సు నిస్తానన్న డి. ఎల్. గారు మరణించడంతో, నిరాశతో వూరు వెళ్దామనుకొంటున్న సత్యప్రియను శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్ అధినేత సుబ్బరాజు పిలిపించి ఒక ప్రాధాన్యత వున్న వేషాన్ని 'పుట్టింటి గౌరవం" చిత్రంలో ఇచ్చారు. దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డి సత్యప్రియను మంచి నటిగా తీర్చిదిద్దారు. "జన్మ జన్మల బంధం" చిత్రంలో హీరో కృష్ణ సరసన మంచి వేషం యిచ్చారు, పి. సి. రెడ్డిగారు.

కిరణ్ ప్రొడక్షన్స్ వారి "బ్రతుకే ఒక పండుగ" వర్ణ చిత్రంలో బాగా చేసినట్టు వార్త.

'ఇల్లు – వాకిలి' చిత్రంలో, 'ఆడవాళ్ళు –అపనిందలు' చిత్రంలో తనకు ప్రాముఖ్యం వున్న వేషాలనిచ్చిన పి. డి. ప్రసాద్, బి. ఎస్. నారాయణ గార్లకు ఎంతేని ఋణపడివుంటాను అంటున్నది సత్యప్రియ.

ఈమె త్వరలో మంచి పాత్రలను పోషించి, పరిశ్రమలో సముచిత స్థానాన్ని, ప్రజలలో పలుకుబడిని సంపాదించగలదన్న నమ్మకం నాకున్నది. ఈమె మంచి నటి అయ్యే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి అనేడి అభిప్రాయం పి. సి. రెడ్డికి వున్నది.



ఆడది - అరిటాకు

ఒక వార పత్రిక జరిపేన దీపావళి కథల పోటీలో "కసి" అనే కథకు ప్రథమ బహుమతి లభించింది. జనతా ఆర్ట్సు కంబైన్స్ దాని రైట్స్ కొనేసారు. కథ అదే అయినా పేరు మాత్రం "కసి" కాకుండా, "ఆడది – అరిటాకు"గా మార్చి సినిమా అనువాదం చేస్తున్నారు

ఏ యస్ రాజు నిర్మించే ఈ చిత్రానికి జి. యస్. కృష్ణమూర్తి దర్శకత్వాన్ని, బి. గోపాలం సంగీతాన్ని, అప్పారావు కెమెరాను, దిలీప్‌సింగ్ కళను సమకూరుస్తున్నారు.

"దేవుడుచేసిన పెళ్లి"లో ⟶





తార జయంతి, దర్శకుడు కె. విశ్వనాథం
ఔట్‌డోర్ షూటింగ్ 'బ్రేక్'లో...

పదే పదే పాడుకునే పాట

నవత చిత్రవారి "జమిందారుగారి అమ్మాయి" ఆఫీసుకు వెళ్లినపుడు, నిర్మాత ఎన్ కృష్ణంరాజు రేపు చేసిన పాటలను వినిపించారు ఎనిమిది పాట లున్నాయి. వాటిలో దీపావళి పాట, చాకిరేవు పాట, కొండపల్లి బొమ్మ పాట నాకు నచ్చాయి. అందరికీ నచ్చే పాట, పదే పదే పాడుకునే పాట మరొక టున్నది. అదేమిటన కవి దాశరథి రాసిన :

"మ్రోగింది వీణా పదే పదే హృదయాలలోన,
ఆ దివ్యనాదం అమరాగమై సాగిందిలే"

అనేడి పాటను సుశీల కమ్మ కమ్మగా పాడింది జి. కె. వెంకటేష్ సమకూర్చిన సంగీతం మధుర మధురంగా వున్నది. ఈ పాటకు పదేండ్ల జీవం వుండేట్టు, దాశరధి, వెంకటేష్, సుశీల కృషి సలిపారు.

"పాత్ర పోషణ"

నవత చిత్ర అధినేత కృష్ణంరాజు నిర్మించిన "జమిందారుగారి అమ్మాయి" చిత్రంలో గుమ్మడి కధానాయకుడి పాత్రను పోషించారు ఈ వేషంలో కొత్త గుమ్మడి కనిపిస్తారు. ఆయన కుమార్తెగా శారద జీవితపు తీపి, చేదును అనుభవించిన పాత్రను నేర్పుతో పోషించింది. ఇతర పాత్రలను రంగనాథ్, గిరిబాబు, రావి కొండలరావు, మమత, అల్లు రామ లింగయ్య, కాకరాల, పి. జె. శర్మ, కృష్ణకుమారి, జయవిజయ, బేబి సరళ, టి. జి. కమల పోషించారు. హాస్య రాజాకు కొత్త జోడీ గిరిజారాణి బాగానే సరి పోయినట్టు వార్త. ఈ చిత్రంలో నూతన నటుడు వెంకటేశ్వరరావు చక్కగా నటించాడట. ఈ చిత్రా నికి డి. వి. నరసరాజు రచయిత అవడంచేత శీలం, పవిత్రత వుంటుంది. దర్శకుడు సింగీతం శ్రీనివాస రావు తన మేధా సంపత్తితో "జమిందారుగారి అమ్మాయి"ని అందరికీ నచ్చే అమ్మాయిగా తీర్చి దిద్దారు. ఆయనకు జి. వి. కె. శంభుప్రసాద్ సహాయకుడు. అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల చేసే యీ చిత్రానికి డి. శ్రీరంగరాజు, ఆర్. విజయ రామరాజు సహనిర్మాతలు.

సినిమా

అమ్మాయిల శపథం

సురేష్ ఇంటర్నేషనల్ తీస్తున్న చిత్రం పేరిది. ఈ చిత్రం తమిళ భాషలో విజయవంతంగా ప్రదర్శింపబడింది. తెలుగు చిత్రం ప్రముఖ నిర్మాత రామానాయుడి ఆధ్వర్యంలో తయారవుతున్నది. ఈ చిత్రానికి జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకుడు సంగీతం విజయభాస్కర్‌కి యివ్వబడింది కన్న డంలో ది బెస్ట్ అనిపించుకొంటున్న విజయభాస్కర్ తెలుగులో అదేవిధంగా రాణించే అవకాశాన్ని ఈ చిత్రం కలగచేస్తుంది.

తల్లి ఆజ్ఞను శిరసావహించి, ఐకమత్యంగా వున్న కుటుంబాన్ని విడదీసిన యిద్దరమ్మాయిల కథ యిది. అమ్మాయి వేషాలను చంద్రకళ, లక్ష్మి ధరిస్తున్నారు. చంద్రకళ పెనిమిటిగా రామకృష్ణ, లక్ష్మి భర్తగా చంద్రమోహన్ నటిస్తున్నారు. అమ్మాయిల తల్లిగా విస్సరలక్ష్మి, అబ్బాయిల తండ్రిగా సత్యనారాయణ నటిస్తున్న ఈ చిత్రానికి సముద్రాల రచనను, జి వి. సుబ్బారావు కళను, మార్తాండ్ కూర్పును, హెచ్. ఎస్. వేణు ఛాయను నిర్వహిస్తున్నారు. సహాయ పాత్రలను అల్లురామ లింగయ్య, శాంతకుమారి, రావికొండలరావు, రమా ప్రభ పోషిస్తున్నారు. ఈ చిత్రం ఆంధ్రా — సీడెడ్‌లో నవయుగ ద్వారా, నైజాంలో విజయా — సురేష్ ద్వారా విడుదలవుతుంది.

ముగ్గురమ్మాయిలు

ఒక బస్తీలో కమల్ అనే యువకు డొకడు విలాస సుఖభోగ లాలసుడుగా విహరించి విర్రవీగు తున్నాడు. అందం డబ్బు దర్పం వున్నందువల్ల తను కోరిన యువతుల లిస్టు తయారు చేసుకుని, ఒక్కొక్కర్నే రకరకాల ఎత్తులు జిత్తులతో ఆక ర్షించి, ప్రేమ నటించి, అనుభవించి, ఎంగిలి విస్తరిలా పారేసి మురుస్తున్నాడు. ఎందరు యువ తుల జీవితాలనో పాడుచేసిన అతడిని ఎదిరించి, విమర్శించి, మందలించి, ఛాలెంజి చేసిన ఒకే ఒక యువతి పద్మ

"నీడలేని ఆడది" ఫేమ్ ప్రభ పద్మగా నటించి: "ట్యూబ్‌లైట్" అనిపించుకున్న హీరో నరసింహరాజు కమల్‌గా నటించి, "అమ్మాయిలూ, జాగ్రత్త!" తో మరింత ప్రశంస లందుకుంటారు


పద్మలాంటి యువతి తెలిసికూడా కమల్‌వంటి నీచునికి తన శీలాన్నే ఎందుకు బలిచేసింది ? ఏ మహాదాశయంతో అంతపని చేసింది ? ఏమి సాధిం చింది ? అయినాసరే — నిప్పులాంటి స్త్రీగానే ఎలా నిరూపించుకుంది ?

ఇలాంటి ప్రశ్న లన్నింటికీ మీరు సంక్రాంతి నుంచీ ఆంధ్రప్రదేశ్‌లో విడుదల కానున్న "అమ్మా యిలూ, జాగ్రత్త!" చిత్రంలో చక్కని సమా ధానాలు చూస్తారు.

పై యిద్దరితోపాటు ఉమ, సుజాత, వాణి, సుధీర్, పి. ఎమ్. నారాయణ, ఆర్. రామచంద్ర రావు, మధుబాబు, శ్రీకృష్ణచైతన్య, ఎ. వి. రమణ, బాబూరావు ప్రభృతులు నటించిన ఈ రంగుల సాంఘిక చిత్ర దర్శకుడు పి సాంబశివరావు; నిర్మాత పి. గంగాధరరావు, ఛాయ ఎస్ ఎస్ లాల్; రచన కన్యశ్రీ, సంగీతం సత్యం, ఏ. మూరన్న

జానకి, కృష్ణకుమారి తమ్ముడు భాస్కర్
వివాహ సందర్భంలో తీసిన ఛాయాచిత్రం





కృష్ణవేణి శతదినోత్సవంలో

"రామయతండ్రి"

మనమంతా నిమిత్తమాత్రులం. విధి ఆడించే వింత నాటకంలో ఆటబొమ్మలం. ఈ నిజం తెల్సిన "రామయతండ్రి" విధి విషపు కోరల్లో చిక్కుకుని, ఎన్నో విషాదాలు ననుభవించినా, వెనుకడుగు వేయ లేదు. ముందడుగే వేసాడు. విధి విషపు నవ్వులకు తల వంచలేదు. నిబ్బరంతో బ్రతుకునావను నడి పాడు. అతనెదుర్కొన్న సమస్య లేమిటి ? అవెలా సమసిపోయాయి ? వీటికి సమాధానమే రంగుల "రామయతండ్రి" చిత్రం.

మల్లెమాల సుందరరామిరెడ్డి తానే చిత్రాను వాదం, మాట, పాటలను వ్రాసి కౌముదీ పిక్చర్స్ పతాకం క్రింద నిర్మించిన ఈ చిత్రంలో సత్యనారా యణ, రంగనాథ్, రాజబాబు, ముక్కామల, లక్ష్మీకాంత్, రావి కొండలరావు, జయంతి, ప్రభ, పండరీభాయి, పుష్పకుమారి, అపర్ణ, మాష్టర్ రాము, మాష్టర్ రమేష్ ప్రధాన తారాగణం.

బి వి. ప్రసాద్ దర్శకత్వంలో యం యస్. రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి సత్యం సంగీతం, కె. యస్. ప్రసాద్ ఛాయాగ్రహణం బాధ్యతలను నిర్వహించారు. ఈ చిత్రం ఆంధ్రాలో విజయా పిక్చర్స్ ద్వారా, నైజాంలో శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ ద్వారా, మైసూర్‌లో "సుధా చిత్ర" ద్వారా డిశంబరు 27 వ తేదీ విడుదల

శ్రీనివాస్

మీరు మీ జీవితంలో బాధ్యతలు లేక, సంతోషముగా గడపవలసిన కాలాన్ని మొటిమలు మచ్చల మందు కొరకు వెదకుతూ గడిపి వేస్తారా లేక వాటిని తక్షణం వదిలించుకుంటారా?



రక్త దోషాంతక్,

మొటిమలు, మచ్చలకు మూలకారణములను తొలగించే సాటిలేని లోపలికి తీసుకునే మందు



స్వచ్ఛమైన ఆరోగ్యమైన రక్తము మీకు గాఢా అయిన దోషములేని తెల్లటి శరీరపు కాంతిని ఇస్తుంది ఇందుకు విరుద్ధంగా కలుషిత రక్తమువలన మొటిమలు, మచ్చలు కలుగుతాయి

కలుషిత రక్తమునకు కారణములు ఏమిటి?

1 విష పదార్థములు మీ పొట్ట సరిగా లేకపోతే, హాని చేసే విష పదార్థములు రక్తములోనికి పంపబడతాయి.
ఫలితము: కలుషిత రక్తము

రక్త దోషాంతక్ మీ పొట్టను శుభ్రము చేసి విష పదార్థములను నాశనము చేసి మీ రక్తమును స్వచ్ఛముగా ఉంచి అనేక రకాల మూలికల సారములను కలిగి ఉంటుంది

2 ఎక్కువ పైత్యరసము మీ లివర్ సరిగా పని చేస్తుండకపోతే మీ రక్త ప్రసరణ ఎక్కువ ఎసిడిక్ సరఫరా పనికిరాని పైత్యరసములను పొందుతుంది ఫలితము:
కలుషిత రక్తము

రక్త దోషాంతక్ మీ లివరను శుభ్రము చేసి మీ రక్తమును స్వచ్ఛముగా ఉంచుతుంది

3 ప్రాణవాయువు కొరత
ప్రాణవాయువు మీ ఊపిరి తిత్తులలోని రక్తమును శుభ్రపరుస్తుంది ఊపిరి తిత్తులు సరిగా లేకపోతే తగినంత ప్రాణవాయువు ఉండదు
ఫలితము: కలుషిత రక్తము

రక్త దోషాంతక్ ఊపిరి తిత్తులపైన పనిచేస్తుంది దీనివల్ల మీ శరీరములో శుభ్రమైన రక్తము ప్రసరిస్తుంటుంది

రక్త దోషాంతక్ మాత్రమే మొటిమలను మచ్చలను నాశనము చేయటానికి లోపలనే 3 విధములుగా పని చేస్తుందిమరియు మీ ముఖమునకు ఆరోగ్యమైన అందమైన వెలుగును ఇస్తుంది

రక్త దోషాంతక్‌ను ఒక 20 రోజులు మాత్రమే ఉపయోగించి మీ మొటిమలు మచ్చలపైన కలిగే అసాధారణమైన అభివృద్ధిని గమనించండి

"మచ్చలు మొటిమలు నా జీవితంలో బాధ్యతలు లేక సంతోషంగా గడపవలసిన కాలాన్ని కష్టకరంగా మార్చాయి అని [illegible] శ్రీమతి [illegible] చెప్పినారు



"డాక్టర్లు అవసరమయ్యే వస్తువుల నన్నిటిని ప్రయత్నించాను లోషన్లు క్రీములు సబ్బులు, పాలు మొదలగునవి కాని ఏదీ పనిచేయలేదు వివాహము అయి భారతదేశం వచ్చేక తెలిసిన వారొకరు రక్త దోషాంతక్ ప్రయత్నించమని సలహా ఇచ్చేరు నాకు ఈ ఓరియంటల్ పద్ధతులలో ఏ మాత్రమూ నమ్మకము లేదు కాని ఎందుకు ప్రయత్నించకూడదని అనుకున్నాను ఇప్పుడు నా ముఖమునకు ఏమైందో మీరే చూడండి గత 6 నెలలుగ ఒక్క మొటిమ కూడా లేదు"

అపోలి ఫార్మాసెటికల్స్ లిమిటెడ్

రక్త దోషాంతక్

ఆప్టే గ్రూపువారి ఎంటర్‌ప్రైజ్
స్టేషన్ రోడ్, అహమదనగర్

అతని గుండె వేగంగా కొట్టుకుంది అతను సమస్తమూ మర్చిపోయేడు ఒకనాడు ఆ శ్యామలే తన అహంకారం మీద దెబ్బ తీసిందనీ తన మనసును తూట్లు పరచిందనీ అన్నీ మర్చిపోయేడు మహా వెల్లువలాంటి మోహావేశంలో పగ శ్యామల అహంకారం ఆమె బలహీనతలు అన్నీ మరుగున పడిపోయినయ్

ఆమె అనాడన్న మాటలన్నీ పెనుతుఫానులా వీస్తున్న అతని కోరికల తాకిడికి నిలవలేక చెల్లా చెదురై పోయినయ్

అతని కళ్లకు కనపడుతున్నది అనాచ్ఛాదంగా ఉన్న ఆమె శరీరం మాత్రమే! వంటింట్లో మూలగా నిల్చున్న ఆమె కళ్లలోని తళతళలు!

బయట ఫెళ ఫెళ మన్న మేఘాల గర్జనలు చర్రుమని లేస్తున్న మెరుపు తీగలు

ఆ క్షణంలో శ్యామల తప్ప మరేమీ వద్దనుకున్న ఆ తీవ్రమైన కోరిక అతనిని వంటింటి వైపుకు నడిపించింది

3

తీరా అతను వంటింట్లోకి వెళితే అక్కడ శ్యామల లేదు శ్యామల లేని ఆ వంటిల్లు అతనిని చూసి వెక్కిరిస్తున్నట్లనిపించింది

స్టౌమీద ఆమె పెట్టిన కాఫీనీళ్లు పొంగి స్టౌ మంటను ఆర్పివేసినయ్ గదంతా కాలిన కాఫీ పొడరు వాసనతో నిండివుంది

చేసేదిలేక అతను వెనక్కుతిరిగి వచ్చేడు

అతను ఎటుపోవటమా అని ఆలోచిస్తుండగా శ్యామలే వచ్చింది జరీ అంచు ఆకుపచ్చని చీరను రెండు బుజాల నిండుగా కప్పుకుని నిలబడిన ఆమెను చూడగానే అతనికి అంతకుముందు తనలో కలిగిన భావాలన్నీ ఎల్లీ గా కనపడినయ్

అప్పటికి అతని కోరికల ఉధృతం తగ్గినా మనసులోని మృదుత్వం మాత్రం యింకా పమసిపోలేదు

ఆ క్షణంలో అతనికి అహంకారంతో తనని తిరస్కరించిన శ్యామలకన్న పది సంవత్సరాలుగా తను కోరికలు పెంచుకుని ఆరాధించిన శ్యామలే గుర్తుకువచ్చింది

ఏం శ్యామలా! ఇంటికి అతిధి వస్తే కాఫీ యివ్వాలన్న ధ్యాసైనా లేదే? అన్నాడు నవ్వుతూ

అతని కంఠస్వరంలోని మృదుత్వాన్ని గమనించి నమ్మనట్లు అతనివంక చూసింది

తరువాత తనుకూడా మామూలుగా నవ్వేసి మువ్వు నాన్నగారితో మాట్లాడుతుంటావనుకుని నేను స్నానానికి వెళ్లేను తీరా తిరిగివచ్చి బట్టలు కట్టుకునేసరికి కాఫీకాస్తా పొంగిపోయింది ఇప్పుడే కలుపుకువస్తాను కాఫీ అంటూ వంటింట్లోకి వెళ్లింది

అప్పుడతనికి శ్యామల వంటయింట్లో అటు వైపు వున్న ద్వారం ద్వారా తన గదిలోకి వెళ్లి ఉంటుందన్న ఆలోచన వచ్చింది

కటువుగా నవ్వుకున్నాడు

ఐదు నిమిషాల్లో కాఫీకప్పుతో తిరిగివచ్చింది శ్యామల కాఫీ కప్పును ట్రేలో పెట్టుకువచ్చి ట్రేని

(గత సంచిక తరువాయి)

అతనిముందు పెట్టి నిల్చుంది శ్యామల

కప్పును చేతికిస్తే అతని చేతివేళ్లు తనని ఎక్కడ తాకుతాయో అన్న భయంతో ఆమె అలా అందించింది

ఆ సంగతి అతనుకూడా గ్రహించకపోలేదు

ముల్లు గుచ్చుకున్నట్లు బాధ పడ్డాడు

వెంటనే ఏమీ జరగనట్లు నుబ్బమ్మ లేదా? అనడిగేడు

లేదు పనిలోనుండి మానివేసింది అని సమాధానమిచ్చింది శ్యామల

అదేం? ఎందుకు మానివేసింది?

కారణాలు ప్రత్యేకించి ఏముంటాయి? పని మనుషులకు కష్టాలలో ఉన్న యజమానులను మరిన్ని

సీరియల్

అహం-అనురాగం

జి. పరిమళా సోమేశ్వర్

కష్టాలలో పెట్టి వెళ్లిపోవటం మామూలే! ఓపక్క నాన్న అనారోగ్యంతో నేను బాధ పడుతుంటే పని ఎక్కువగా ఉందనీ ఒంట్లో బాగాలేదనీ నాలుగు రోజులు గుణిసి విన్న పనిలోనుండి వెళ్లిపోయింది కాలేజీకి సెలవు పెట్టి వంటపని నాన్న పని అంతా నేనే చూసుకుంటున్నాను అంది

అలాగా! ఐతే పాపం చాలా కష్టపడుతున్నట్లున్నావు

నీ సానుభూతి నాకేం అక్కర్లేదులే

సానుభూతి కాదు ప్రేమ !

చంద్రా!

శ్యామలా! మరొక్కసారి యీ అవకాశాన్ని వినియోగించదలచుకున్నాను శ్యామలా! నిన్ను నిన్ను నేను గాఢంగా ప్రేమిస్తున్నాను నువ్వు నాకు కావాలి శ్యామలా! నాకు కావాలి! ఆవేశంగా అతను లేచి నిలబడ్డాడు

చంద్రా! ఆగు! ఒక్క అడుగు ముందుకు వేసినా నేనేం చేస్తానో నాకే తెలియదు జాగ్రత్త!

గట్టిగా నవ్వేడు చంద్ర

ఏం చేస్తావేమిటి? కొడతావా? కొట్టు నీ చేతి స్పర్శ ఆ విధంగానైనా నాకు సోకనీ

ఛీ! దుర్మార్గుడా! నిన్ను నేను చేతో కొట్టి నా శరీరాన్ని మలినపరచుకుంటాననుకున్నావా? ఎన్నటికీ అలాంటి పని చెయ్యను మరొక్క అడుగు ముందుకు వేసేవంటే యీ కుర్చీతో నీ తల బ్రద్దలుకొట్టి నీ రక్తం కళ్ల జూస్తాను అన్నది ఆవేశంతో వణికిపోతూ శ్యామల

ఇందాక వంటింటి మూలలో బెదురుచూపులు చూస్తూ నిలబడిన నగ్న సుందరికీ అగ్నిలా ప్రజ్వరిల్లుతున్న యీ ప్రళయ సుందరికీ పోలికే లేదు

చంద్ర విచారంగా నవ్వేడు

నువ్వు పొరపాటుపడ్డావు శ్యామలా! నీ యిష్టం లేకుండా నీ శరీరాన్ని పొందటం నా అభిమతం కాదు నీ మనసును వశపరచుకుని నిన్ను నాదానిగా చేసుకోవాలనుకుంటున్నాను చెప్పు నన్ను పెళ్లి చేసుకుంటావా? నువ్వు ఊఁ అంటే చాలు అంతకుముందు నువ్వన్న మాటలన్నీ మర్చిపోతాను

నీయెడల నాలో ఏమాత్రమైనా కాస్త మృదువైన భావం వుంటే అది యిందాక వంటింట్లోకి నువ్వు దొంగలా చొరబడిన క్షణమే యిగిరిపోయింది నీలో యింత విషం వున్నదని నేను ఎన్నడూ ఊహించుకోలేదు అవతల తలుపు తీసుకుని నేను వెళ్లిపోబట్టి సరిపోయింది – లేకపోతే

శ్యామలా! నేను అంతటి నీచుడిని కాదు నువ్వనుకున్నంత దుర్మార్గుడినే అయినట్లయితే యిప్పుడుమాత్రం నిన్నిలా ఒంటరిగా వదిలిపెట్టేవాడినా? ఈ క్షణంలో నిన్ను బలాత్కరిస్తే వచ్చి రక్షించే నాథుడు లేడు

నువ్వు బలాత్కరించటం అనేది జరిగితే నా శవాన్ని మాత్రమే నువ్వు పొందగలవు

శ్యామలా!

ఔను నీలో అంతటి విషం ఉన్నదని నాకూ తెలుసు అందుకే ఆ రోజు నువ్వు నా చేతిని పట్టుకుంటే ఏం చేసేనో తెలుసా? నీ స్పర్శ సోకినంత మేరా నా చేతి వేళ్లను కాల్చుకున్నాను

శ్యామలా! ఏమిటి నువ్వు మాట్లాడుతున్నది?

నేను నిజమే మాట్లాడుతున్నాను ఆ రోజు నువ్వు ముట్టుకున్న వేళ్లను స్టౌ మంటలో పెట్టి కాల్చుకున్నాను ఈ రోజు నువ్వు నా శరీరాన్ని తాకటమే జరిగితే నీ కళ్లముందే యీ శరీరానికి నిప్పంటించుకుని మసైపోతాను

శ్యామలా! నేనంటే నీ కింత అసహ్యం అని నాకు తెలియనే తెలియదు ఏదో పడుచుదనం పొగరులో చదువుకున్న అహంకారంతో నా ప్రేమను కాదన్నావనుకున్నాను నేను ముట్టుకుంటేనే మైల పడిపోయానని భావించేంత అసహ్యం నామీద నీకున్నదని తెలిస్తే మరల అభిమానాన్ని చంపుకుని ప్రేమకోసం నిన్నిలా యాచించేవాడిని కాను నన్ను క్షమించు ఇంక జన్మలో నీ జోలికి రాను అన్నాడు

గదిలోనుండి వెంకటేశ్వరరావు దగ్గుతో ఉక్కిరిబిక్కిరవుతున్న చప్పుడు వినిపించి శ్యామల తండ్రి గదిలోకి పరుగెత్తింది

చంద్ర ఆమె వెంట నడిచేడు

వెంకటేశ్వరరావు ప్రాణం క్షణాలలో ఉంది

రెండు మూడు రోజులనుండి అతనిని అపస్మారకంలాంటి నిద్ర ఆవహిస్తోంది

దగ్గు తెర ఆగిన తరువాత కళ్లు తెరచి ఎదుటగా పక్క పక్కనే నిల్చున్న చంద్రనీ శ్యామలనీ చూసేక కొడిగట్టే వత్తి చమురు తగలగానే వెలు

గును నింపుకున్నట్లు ఆయన కళ్ళు ఒక్కసారిగా వెలిగేయి

బాబూ! చంద్రా వచ్చేవా?

అన్నాడు ఆనందంగా

'మీ ఆరోగ్యం ఎలావుంది? అన్నాడు సాధ్యమైనంతవరకు తన మనసులోని భావాలు పైకి కనపడకుండా ప్రయత్నిస్తూ చంద్ర

వెంకటేశ్వరరావు అంతా అయిపోయింది అన్నట్లు చెయ్యి ఊపేడు

చంద్ర చెయ్యి పట్టుకుని ఆయాసంగా అమ్మాయి శ్యామల! అన్నాడు ఆమె పేరు ఎత్తగానే ఆయన కళ్ళలో నీళ్ళు తిరిగినయ్

చంద్ర గుండెలో మంటలు రేగినయ్

తనని తాను సంబాళించుకుని అన్నాడు చంద్ర శ్యామలను గురించి మీరేమీ భయపడకండి ఆమె కిష్టమైన వరుడిని చూసి వివాహం చేసే బాధ్యత నాది అన్నాడు

ఆ మాటలు తండ్రినేకాదు కూతురునికూడా కదిలించినయ్

వెంకటేశ్వరరావు మాట్లాడలేకపోయేడు కళ్ళ వెంబడి ధారాపాతంగా కన్నీరు కారుతోంది ఆ మాట చాలు ఇంక నాకేం అక్కర్లేదు అన్న భావం ఆయన ముఖంలో ద్యోతకమవుతోంది చెయ్యెత్తి చంద్రని ఆశీర్వదించేడు

అంతిమ ఘడియలలో వున్న ఆ వృద్ధుని ఆశీర్వాదం చంద్ర మనసును కలచివేసింది

కళ్ళనీళ్ళను రుమాలుతో తుడుచుకున్నాడు "ఇంక నేను యింటికి వెళ్తాను అమ్మావాళ్ళు నాకోసం ఎదురు చూస్తుంటారు మీరు విశ్రాంతిగా నిద్రపోండి నేను వెళ్తాను అంటూ గబగబ బయటకు వెళ్ళిపోయేడు

వర్షం పూర్తిగా వెలిసిపోయింది స్కూటర్ స్టార్టు చేసేడు చంద్ర

ఇక్కడ గదిలో వెంకటేశ్వరరావు కూతురుని దగ్గరకు తీసుకుని 'అమ్మా! అమ్మా! అమ్మా! అంటూ ప్రాణం విడిచేడు

శ్యామల నాన్నా! అంటూ ఒక్క అరుపు అరచి తండ్రి దేహంమీద వాలిపోయింది

ఆమె వేసిన ఆ కేక స్కూటరు చప్పుడులో లీనమైపోయింది

వెంకటేశ్వరరావు మరణం సంగతి తెలిసి మర్నాడు ఉదయమే మరల వచ్చేడు జరిపించవలసిన క్రియలన్నీ జరిగిపోయేక అవసరం వస్తే కబురు పంపు' అని శ్యామలతో చెప్పి వెళ్ళిపోయేడు చంద్ర

శ్యామల యింట్లో ఉన్నన్ని రోజులూ చంద్ర ఆమెతో ఎప్పుడూ కలిపించుకుని మాట్లాడలేదు అవసరమైనపుడు ఆమె ముఖం వైపుకు చూడకుండా ఎటో చూస్తూ మాట్లాడేవాడు అతని ప్రవర్తన ఒకందుకు హాయిగానే ఉంది శ్యామలకు

అతనంత సహాయం చేసినా కనీసం థాంక్స్' కూడా చెప్పలేదు శ్యామల

చంద్ర ఆమె నుండి కృతజ్ఞతను ఆశించలేదు కూడా

వారం రోజుల తరువాత కాలేజికి వెళ్ళింది శ్యామల త్వరలోనే కాలేజీ పనులలో నిమగ్నమైన శ్యామల తన విచారాన్ని చికాకులను కొంతవరకు మర్చిపోసాగింది కాని యింటి దగ్గర మాత్రం ఒంటరితనం ఫీలవసాగింది వంటమనిషి వెళ్ళిపోయిన తరువాత మళ్ళీ మనిషిని పెట్టుకోలేదు శ్యామల తనొక్కదానికి వేరే వంటమనిషి ఎందుకని తానే స్వయంగా వంట చేసుకోసాగింది పై పనులకు ఒక పనిమనిషిని మాత్రం పెట్టుకుంది

తండ్రి చనిపోయిన తరువాత యింట్లో ఉన్నంత సేపు బాధలను మర్చిపోవటానికి కాలం గడపటానికి సాహిత్య పఠనం అలవరచుకుంది ఇంగ్లీషు తెలుగు భాషలలో కనపడ్డ ప్రతి పుస్తకాన్నీ చదివేది

అలా చదువుతున్న రోజుల్లోనే ఏదో వార పత్రికలో అచ్చయిన ఒక కథ ఆమెను విపరీతంగా ఆకర్షించింది ఒక విద్యాధికురాలైన స్త్రీని గురించిన కథ అది ఎమ్మే పస్టుక్లాసులో ప్యాసయిన ఒక అమ్మాయికి తమ యింట్లో అద్దెకున్న బియ్యే ప్యాసయిన ఒక గుమాస్తాతో పరిచయం కలిగి ఆ పరిచయం ప్రేమగా మారుతుంది తీరా పెళ్ళి చేసుకునే సమయానికి ఆమెకు తమ డిగ్రీలలోని భేదం అడ్డువస్తుంది అతను కేవలం బియ్యే



జరిగినకథ: స్త్రీల కళాశాల లెక్చరర్ శ్యామల విద్యార్థినులతో నెహ్రూ జూలాజికల్ పార్కుకు వెళ్లి వచ్చిన శ్యామల అక్కడ తనను ప్రమాదం నుంచి కాపాడిన అపరిచితుడిని మరిచిపోలేకపోతుంది తనని పెళ్లి చేసుకోవాలనుకుంటున్న చంద్రకి భార్యగా ఊహించుకోవటానికే అసహ్యం పడుతుంది శ్యామల తనను ప్రమాదం నుంచి కాపాడిన వ్యక్తి బి ఎ తప్పిన పేద నిరుద్యోగని తెలుసుకుంటుంది చంద్ర ప్రేమను శ్యామల నిరాకరించడంతో వెంకటేశ్వరరావు గారి ఆరోగ్యం చెడుతుంది

పైగా గుమాస్తా ఉద్యోగం చేస్తున్నవాడు ఎమ్మే ఫస్టుక్లాసులో ప్యాసయిన తనకి పెద్ద పెద్ద సంబంధాలు చూస్తున్నారు తల్లిదండ్రులు వరుళ్లంతా ఫారిన్ రిటర్న్‌డు పిహెచ్చిడీలు, డాక్టర్లూ, ఇంజనీర్లు — ఆ కోవకు చెందినవారే! వాళ్లందరి ముందూ పోల్చుకుంటే తన ప్రేమికుడు యెంతో అల్పంగా కనిపిస్తాడు ఆ గుమాస్తాను పెళ్లిచేసుకుంటే సంఘంలో తనకి ఉన్నతమైన స్థానం ఉండదనీ, ఆర్థికంగాకూడా తాను ఎన్నో అవస్థలు పడాలిసి వస్తుందనీ భయపడి చివరకు ఒక కంపెనీలో మేనేజరుగా పనిచేస్తున్న యువకుడిని పెళ్లి చేసుకుంటుంది ఆమెమీద ఎన్నో ఆశలు పెంచుకున్న గుమాస్తా తన కళ్లముందే ఆమె కళ్యాణం జరగబోతోందని విన్నాక మర్నాడు తెల్లవగా ఆ యిల్లు ఖాళీచేసి వెళ్లిపోతాడు ఆ అమ్మాయి పెళ్లయిన కొన్నిరోజుల వరకు సంతోషంగానే వుంటుంది కాని క్రమంగా భర్త ప్రవర్తన, అతని ఉద్యోగ వ్యవహారాలు అన్నీ తన అభిరుచులకు, మనస్తత్వానికి తగినట్లు లేవని గ్రహిస్తుంది ఉదయం పదిగంటలకు యిల్లు వదిలి వెళ్లిన భర్త మళ్లీ రాత్రి పదిగంటలకు గాని యిల్లు చేరుకొనేవాడు కాదు. ఆఫీసు పని పూర్తవగానే అటునుండి అటే స్నేహితులతో కలిసి క్లబ్బుకు వెళ్తాడు ఒక్కొక్కప్పుడు భోజనానికికూడా యింటికి వచ్చేవాడు కాదు స్నేహితులతో కలిసి హోటల్లోనే భోజనం చేసేవాడు అతనికోసం వంటచేసి, తను తినకుండా ఎదురు చూసి చూసి అర్ధరాత్రి ఒంటిగంటకు అతను యింటికి వచ్చి అన్నం తిన్నానని చెప్పాక యిక ఆమెకూడా అలాగే తినకుండా పడుకునేది దానికి తగ్గట్టు అతను క్లబ్బులో తాగటం, పేకాడటం, పరాయి స్త్రీల నడుము పట్టుకుని డ్యాన్సు చెయ్యటం అన్నీ ఆమె భరించలేకపోయేది ఆమె కొన్నాళ్లు సహించినా తరువాత తన అసమ్మతిని, తిరస్కారాన్ని భర్తకు చెప్పటం ప్రారంభించింది దాంతో అతడు అధికారపూర్వకంగా మాట్లాడటం, చెయ్యి చేసుకోవటంకూడా మొదలయింది అలా ఆరేళ్లు గడుస్తాయి

ఒకసారి ఏదో విందులో ఆమె తన పూర్వ ప్రియుడిని కలుసుకోవటం తటస్థిస్తుంది అతను అందరికీ "డాక్టర్ వేణు"గా పరిచయం చేయబడుతూ ఉంటే ఆమె ఆశ్చర్యపోతుంది. అతని పక్కనే అధునాతనంగా అలంకరించుకొని ఉన్న ఒక అందాల రాశిని "మిసెస్ వేణు ఎమ్మే"! అని పరిచయం చేస్తున్నారు. తరువాత ఆమెకు తెలుస్తుంది తను యిల్లు వదిలి వెళ్లాక అతను ఉద్యోగం చేస్తూనే ప్రైవేటుగా ఎమ్మేకు కట్టాడన్నీ, ఎమ్మే ప్యాసయిన తరువాత మూడేళ్లు సెలవు పెట్టి రాత్రింబవళ్లు కష్టపడి పిహెచ్చిడీ తీసుకున్నాడని, డాక్టరేట్ బిరుదు పొందేక తనతోపాటు ఎమ్మే పరీక్షలు వ్రాసి లెక్చరర్‌గా పని చేస్తున్న ఒకమ్మాయిని పెళ్లి చేసుకున్నాడనీను ఇవన్నీ అతనే ఆమెను కలుసుకొని ఏకాంతంగా చెప్తాడు "నువ్వు సంతోషంగా ఉన్నావా? నువ్వు సంతోషంగా ఉంటే నా కంతకన్న ఏం కావాలి? నా భార్య మాలిని ఎంత అందమైనదో అంత మంచిది ఎంత చదువుకున్నదో అంత సంస్కారం గలది" అంటూ ముగిస్తాడు ఆ మాట లెందుకో ఆమెను వెక్కిరిస్తూ అన్నట్లనిపిస్తుంది అతని భార్యలోని మంచితనం సంస్కారం తనలో లేనందువల్లనే అతనిని దూరం చేసుకుందని ఎత్తి చూపుతున్నట్లు తోచి బాధ పడుతుంది పైకి మాత్రం "నా భర్త చాలా మంచివాడు నన్ను బాగా చూసుకుంటున్నాడు" అని చెపుతుంది కాని సూక్ష్మగ్రాహియైన అతను ఆమె ముఖం చూసి ఆమె అబద్ధ మాడుతోందన్న విషయాన్ని గ్రహిస్తాడు ఇంటికి వెళ్లి తను జీవితంలో చేసిన పెద్ద పొరపాటును తలచుకుని కుమిలి కుమిలి ఏడుస్తుంది ఆమె

ఆ కథ శ్యామలను చాలా ఆలోచింపజేసింది పార్కులోని యువకుడు తను కాలేజీకి వచ్చినప్పుడు అతనిని గురించి తను ఎలా ఆలోచించిందో గుర్తుకు వచ్చింది ఏ కారణంవల్లనైనాకానీ అతను ఎందుకో ప్రథమ వీక్షణంలోనే తనని ఆకర్షించేడు కాలేజీలో కనపడినప్పుడు అతను కొంత చొరవ తీసుకుని అధికంగానే మాట్లాడేడు కాని అతని అంతస్తును దృష్టిలో ఉంచుకుని అతనితో సరిగ్గా మాట్లాడలేదు తను అనవసరంగా అతనిని దూరం చేసుకున్నానేమో నన్న ఆలోచన తనకి తరచుగా వస్తూనే ఉంది తన మనసులోని భావాలన్నీ చదివేడా అన్నట్లు తన కథనే వ్రాసేడా అన్నంతగా వ్రాసేడు రచయిత ఆ రచయిత పేరు 'రవి'ట! ఎవరో ఆ రచయిత! మానవ మనస్తత్వాన్ని - అందునా ఒక స్త్రీ మనస్తత్వాన్ని అంత లోతుగా పరిశీలించి వ్రాయగలటం విశేషమే! పురుషుడై ఉండి ఒక స్త్రీ యొక్క మనోభావాలను అంత సహజంగా చిత్రించగలటం నిజంగా గొప్ప వరం అనుకుంది శ్యామల

ఆ కథ చదివేక ఆ కథ ఎంతగా నచ్చిందో, ఆ కథలో కనపడుతున్న రచయిత యొక్క వ్యక్తిత్వం కూడా అంతగానూ నచ్చింది శ్యామలకు

రాను రానూ ఆ యిష్టం ఎంతో తీవ్రమై ఆమెకు అతనితో కనీసం ఉత్తరం ద్వారానైనా పరిచయం చేసుకోవాలన్నంత కోరిక కలిగింది వెంటనే ఆ రచయిత అడ్రెసు తెలుపమని కోరుతూ పత్రిక వాళ్లకి ఉత్తరం వ్రాసింది పత్రికవాళ్ల నుండి జవాబు వచ్చేసరికి పది రోజులు పట్టింది

తీరా చూస్తే అతని చిరునామా హైద్రాబాద్‌దే! ఆమె ఆనందానికి అవధులు లేవు. ఊళ్లో ఉన్నవాడికి ఉత్తరా లెందుకని, ముత్యాల కోవవంటి అక్షరాలతో అతని కథను తాను చదివిందని, అది తన నెంతగానో ఆకర్షించిందనీ తెలుపుతూ, అతనికి అభ్యంతరం లేకపోతే అతనిని యింటిదగ్గర కలుసుకుని మాట్లాడాలని ఉందనీ, అతని పరిచయ భాగ్యం లభించి, అతని సంతకాన్ని తన ఆటోగ్రాఫ్ పుస్తకంలో పెట్టించుకోవాలని ఉందనీ ఉత్తరం వ్రాసింది శ్యామల

ఆమె ఉత్తరానికి తిరుగు టపాలో జవాబు వచ్చింది ఆమెకు తన కథ నచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో పబ్లిక్ గార్డెన్సులో ఆమెకోసం నిరీక్షిస్తూ ఉంటాననీ, ఆమె గుర్తు పట్టేందుకు వీలుగా షర్టుదగ్గర లేత పసుపురంగు గులాబి పువ్వును పెట్టుకుంటాననీ వ్రాసేడు ఆ రచయిత

ఉత్తరం వచ్చిన దగ్గరనుండి ఆదివారం కోసం ఎంతో ఆత్రంగా ఎదురు చూడసాగింది శ్యామల తీరా ఆదివారం వచ్చేక ఆమె నేదో తెలియని భయం ఆవరించింది

ఇంత చదువుకుని, యింత వయస్సు వచ్చి కూడా ముక్కూ మొహం తెలియని ఒక పురుషుడికి — ఎంత రచయిత అయితే మాత్రం — అలా కలుసుకుంటానని ఉత్తరం వ్రాయటం ఏమీ బాగాలేదు అనుకుంది అతను ఎలాంటివాడో! కథలు చదివి మనుష్యుల స్వభావాన్ని ఊహించుకోవటమంత తెలివితక్కువతనం మరొకటుండ దనుకుంది అతను ఏ దుర్మార్గుడో అయితే? ఐతేమాత్రం పబ్లిక్‌గా పట్టపగలు పార్కులో కలుసుకోవటానికి ఎందుకు భయం? అంతమంది జనంలో అతను తననేం చేస్తాడు? మరీ అతని వరస నచ్చకపోతే ఆటోగ్రాఫ్‌లో అతని సంతకం పెట్టించుకుని వచ్చేయువచ్చు

అలా మనసు కుదుటబరచుకుని ఐదయేసరికల్లా ఆమె పబ్లిక్ గార్డెన్సు ముందు రిక్షా దిగింది.

ఉత్తరంలో వ్రాసినట్లే లేత పసుపు రంగులోని గులాబి పువ్వును షర్టుకు తగిలించుకుని అతను గేటు దగ్గరే నిలబడి ఉన్నాడు

అతను ఎవరో కాదు! ఆ పార్కులోని మనిషే!

ఎందుకో ఆమెకు పట్టరాని ఆనందం కలిగింది "మీరు ... మీరు ..." అంది

"ఔను సరిగ్గానే గుర్తు పట్టారు నేనే త్రేతాయుగం మనిషినే!" అన్నాడతను చిరునవ్వుతో

"ఎంత మోసం చేసేరు!" అంది

"నేనా? మిమ్మల్నా? మోసం చెయ్యటమా! అబద్ధం"

"మరి మీ పేరు 'రవి' అనీ, మీరు రచయిత అనీ, నాతో చెప్పలేదే?"

"మీరు అడిగితేగా చెప్పటానికి?"

"నిజమే పొరపాటయింది. మీ గురించి వివరాలేమీ అడగలేదు ఆ అవసరం కలుగలేదు"

"ఐతే యిప్పుడు 'అవసరం' కలిగిందన్న మాట!"

ఆమె సమాధానంగా నవ్వింది.

ఇద్దరూ వెళ్లి పార్కులో ఒకచోట కూర్చున్నారు.

[ఇంకా వుంది]

సీరియల్

ఇద్దరమ్మాయిల కథ

ఎమ్. హేమలత

(గత సంచిక తరువాయి)

21

''మమ్మీ! ఏంటలా వున్నావ్? ఆఫీసు కెళ్లలేదా?'' కాఫీ త్రాగుతూనే ఆప్యాయంగా అడిగాడు రవి.

''లేదు రవీ! అహాఁ వెళ్లివచ్చేసాను.''

''అన్నయ్యా! అమ్మతో నేను కూడా ఏరోడ్రోం కెళ్లాను. అక్కడేమో, అమ్మ ఫ్రెండట—ఒక ఆంటి కన్పించింది. ఎంచక్కా వుందో తెల్సా! అమెరికా నుండి వచ్చిందట అమ్మ చెప్పింది. అన్నయ్యా! అమెరికా అంటే చాల దూరం కదూ!'' కళ రవి వెంబడి పరుగులు తీస్తూ ప్రశ్నిస్తూంది.

''అదిసరేకాని దొంగా! ఏరోడ్రోం వంకలో స్కూలు మానేసావా? మమ్మీ దీన్నసలు స్కూలెందుకు మాన్పించావీ రోజు. ఇదిలాగే బడిదొంగ అవుతుంది.'' కాళ్లు చేతులు కడుక్కుంటూ రవి అంటున్న మాటలకి కళ, బుంగమూతి పెట్టి మూలన చేరింది

''ఏమోలేరా! ఎన్నాళ్లనుండో అంటూంది విమానం దగ్గరుండి చూడాలంటూ ...'' అనిత వంటింట్లోకి వెళ్లిపోతూ అంది.

''అమ్మో! ఎంత అలుక బుజ్జి చెల్లాయికి! ఏయ్ బంగారు చిట్టి కళా! చూడు, ఇలా అలిగితే ఎలాగా? మరి నిన్నటి కథ పూర్తిచెయ్యద్దా!''

''జాన్ను కథ. అన్నాయ్!కథ చెప్పవూ.'' రవి ఒళ్లోకెక్కి కూచుంది కళ, సర్వం మరచిపోయి

'చూడు చెల్లాయ్! మనం స్కూలు మాత్రం ఎప్పుడూ మానకూడదు పెద్ద వాళ్లెలా వాళ్ల పనులు ఒక్కరోజు కూడ మానకుండ చేస్తారో, అలాగే మనం ప్రతి రోజు బడికెళ్లి చదువుకోవాలి. ఊఁ. మరేమో నిన్నటి కథ కదూ అడిగావు. రైలుబండిలో దొరికిన అరుణని తెచ్చి అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారని చెప్పాను కదూ! అరుణకి చదువంటే ఎంతో శ్రద్ధ రఘుకి చదువుకోవడం అంటే ఇష్టముండేది కాదు అరుణ అప్పుడప్పుడు గుర్తు చేసేది, రఘును శ్రద్ధగా చదువుకోమని ''కథతో బాటు ''కరుణామయి అరుణ'' కథ వింటున్న అనిత గాఢంగా నిట్టూర్చింది చిన్న వాడయిన రవి ఎంత చక్కగా బుద్దులు చెప్తున్నాడు

చక్కటి క్రమశిక్షణ, మంచి నడవడి పిల్లలప్పుడే అలవడాలి. అవి లోపించిన తన జీవితం అందుకే ఇలా బ్రద్దలయింది


హుఁ. ఎందుకంత నిరాశ పెంచుకోవాలి! తన అంధకార జీవితంలో ఆశాకిరణాలు కావూ ఈ వెలుగు రేఖలు కనీసం వారి బాటలయినా వెలుగుమయం చేయాలి తాను.

''అన్నయ్యా! పాపం అరుణకి తన తల్లెవరో—తండ్రెవరో తెలీదు కదూ!'' కళవళ పాటుతో కళ వాళ్లన్నయ్యకేసి చూసింది.

''అదేమరి! తల్లిదండ్రులులేని అనాథ అరుణ. అదృష్టంకొద్దీ దేవుళ్లాంటి తండ్రి దొరికాడు. మరిచాను, మా బడిలో తెలుగు మాస్టారు చెప్పారు, అమ్మా నాన్నలు దేవుడితో సమానమట. అంచేత మనం వారేది చెప్పినా వినాలి నడుచుకోవాలి''

కథతోపాటు నీతినికూడ బోదిస్తున్న రవి వంక చూసింది అనిత ఈ చిన్నవాడి కడుపులో ఎన్ని ఆలోచనలు! వాడంతవయసు తనకున్నప్పుడు ఇలాంటి ఆలోచనలు చేసేదా? అసలు మంచేదో, చెడేదో కూడ తెలుసుకొనేంతటి విచక్షణ, గ్రహింపు తనకు ఉండేదా! పైగా తన నెచ్చెలి మాధవి ఎప్పుడైన రవిలాగ మాట్లాడపోతే తానెంత హేళన చేసి త్రోసి పారేసేది!

ఆనాడు తనకి బాగా గుర్తు బిళ్లలు రేగి పండ్లు, వేరుశనక్కాయలు అమ్ముకునే అవ్వని తను, తన స్నేహితురాండ్రు ఏడ్పించ దల్చుకొని పరుగున వచ్చి ఢీకొని, అవ్వని—ఆవిడతో పాటు తట్టని క్రింద పడగొట్టారు. పాపం ముసల్ది నేలపాలైన వస్తువులను చూసి



గోలెత్తడం తనకి తన స్నేహితురాండ్రకి వేడుకగా తోచింది కాని, ఆ నాడు మాధవి తనని మందలించింది బీదవాళ్ళని అందులోను ముసలివాళ్లని ప్రేమగా చూడాలంటూ హిత బోధలు చేసి అవ్వను లేవనెత్తింది ఇలా ప్రతి విషయంలో మాధవి నీతిబోధలు చేయబూనడం కూడ అనాడు తనకి కోపకారణ మయిందేమో! కొన్నాళ్లు మాటలు కూడా మాను కున్నాం—అనాలోచితంగా చిరునవ్వు తళుక్కుమని మెరిసింది అనిత పెదవిపై

"ఏంటోయ్! నీలో నువ్వు నవ్వుకుంటున్నావు. వంటయిందేమిటి? తీరుబడిగా కూచున్నావ్." ఎప్పుడొచ్చాడో మోహన్‌రావ్, సైకిలుకి స్టాండ్‌వేసి ఇంట్లోకి వచ్చాడు.

"ఆఁ ఏంలేదు. ఈరోజు అనుకోకుండా నా చిన్ననాటి స్నేహితురాల్ని కల్సుకున్నాను ఏవో చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తే నవ్వువచ్చింది." ఇంట్లోకి దారితీస్తూ అంది అనిత

సెక్రెటేరియట్‌లో యు డి సి గా పని చేస్తున్న మోహన్‌రావ్ పార్ట్‌టైం జాబ్‌గ సాయంత్రాలు 'దివ్యజ్యోతి' పత్రికలో సహాయ సంపాదకుడిగా పనిచేస్తున్నాడు. ఎంత డబ్బు వచ్చినా చాలదు హైదరాబాదు మహానగరంలో అందులో ఇద్దరు పిల్లలకి సక్రమమైన విద్యాబుద్ధులు చెప్పించి వారి భవిష్యత్తుకో సరియైన దారి చూపించాలంటాడు మోహనరావు అందుకే శరీర శ్రమకి కూడా వెరువకుండ సాయంత్రాలు పత్రికాఫీసులో పని చేస్తాడు

ఇంత టిఫిన్ తిని మళ్ళీ బయల్దేరిన భర్తకేసి చూస్తూ నిల్చుంది అనిత. నిజంగా తనింత మాత్రం సుఖపడడానికి, ఇంతైనా శాంతిగా జీవించడానికి కారణం తన భర్తే తనవంటిమూర్ఖురాల్ని—సంసార కష్టసుఖాలు అవగాహన చేసుకోనందుకు భర్తచేయు ప్రయత్నాలన్నింటిని అడ్డగిస్తూ, అవకర్షిస్తూ వస్తున్న మొండిఘటాన్ని —అతను కాబట్టి భరించ గల్గుతున్నాడు

వీక్లీని తెరచిపట్టుక కూచుంది అనిత పిల్లలు భోంచేసి పడుకున్నారు. ఇల్లు నిశ్శబ్దంగా వుంది. మోహన్ ఇల్లు చేరడానికి ఇంకొక గంట పట్టుంది పత్రిక పేజీలు తిరగేస్తున్న అనిత పేజీలవంక చూడ్డం మానేసింది. అలా శూన్యంలోకి చూస్తున్న

జరిగినకథ 5: కాన్వెంటు చదువును భరించడం కష్టమయినా, మంచి విద్య నేర్పించాలని కూతురు మాధవిని కాన్వెంట్‌లో చేర్పిస్తారు సుగుణమ్మ రామారావులు ధనవంతులైన రంగారావు కాత్యాయనిల కుమార్తె అనిత సహాధ్యాయిని అయిన మాధవితో స్నేహం ప్రారంభిస్తుంది. చదువులలోనూ, నాటకంలోనూ మొదటి బహుమతి పొందిన మాధవిపై ఈర్ష్య పడుతుంది అనిత మొదటిసారిగా. తండ్రికి ట్రాన్స్‌ఫర్ అవటంతో తనకి చెప్పకుండానే హైదరాబాద్ వెళ్ళిపోయిన అనిత ప్రవర్తనకి బాధపడుతుంది మాధవి. గతాన్ని మర్చిపోయి ఉత్తరాలద్వారా మళ్లా తమ స్నేహాన్ని వృద్ధిచేసుకుంటారు అనితా మాధవిలు. తండ్రి ఉద్యోగం పోగా హాస్టలులో చేరుతుంది అనిత. ఉద్యోగ నిర్వహణలో విమానాశ్రయానికి వెళ్లిన అనిత అక్కడ మాధవిని కలుస్తుంది.

అనిత కళ్లకి మళ్లీ, గత జీవితపు స్మృతులు గుర్తుకు రాసాగాయ్

22

రజని, అనిత ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు వ్రాసేటప్పటికే నిశ్చయానికి వచ్చారు, తామిద్దరిలో ఎవ్వరో ఒక్కరు కిరణ్ కుమార్ని పెండ్లి చేసుకోవాలని కాని ఎలా సాధ్యమిది? కుమార్ పాల్గొన్న టోర్నమెంట్స్ అన్నీ చూశారు అతని పుట్టు పూర్వోత్తరాలు — ఫోటోలు అన్నీ సేకరించారు. అనిత కయితే క్లబ్బు ద్వారా కిరణ్ కుమార్ చిరపరిచితుడే. పరీక్షల్లో నెగ్గే నమ్మకంలేని అనిత, రజనితో సంప్రతించి కిరణ్‌కుమార్ ఇంటికి పయనం కట్టింది. బహుశా వరాన్వేషణలో నైన రాసు నెగ్గగల నన్న ధైర్యమే తననలా చేయించి వుంటుంది. పరీక్షపోతే ఇప్పట్లో మళ్లీ హైదరాబాదు వచ్చేపని వుండదు. కిరణ్ని మరి కల్సుకోవడమెలా!? మనసులోని మాటను చెప్పేయాలి! చెప్పడం ఎలా!"

"రజనీ! కిరణ్ కుమార్ ఫేమస్ ప్లేయర్ కదా! మరి మనమిలా అర్థాంతరంగా వెళ్లి—'మేన్ మేరి మి' అంటూ అడగ

బి


హెచ్ ఆర్ ఎలమంచిలి.

పనిపాటు లేకుండా విడుదలైన ప్రతి సినిమా చూసే కొంతమంది ఆడ వారిపై మీ అభిప్రాయం ?

మధ్య నా అభిప్రాయం దేనికి? వాళ్లని నమ్మకొనే చాలామంది సినిమాలు తీస్తుంటే

వై. వి. ఆర్ ఆర్ దుళ్ళ.

మీ స్వభావం మార్చుకోకపోతె మీ జవాబులను పురుషలోకం విమర్శించడం మానదు



ప్రశ్నావళి

— కె రామలక్ష్మి

ఇప్పుడు విమర్శించితే భయపడి చచ్చేదేవరండీ ? . విమర్శిస్తారని నేను నమ్మని దోరణిలో రాయలేను

ఆర్. ఎల్. వి పి. ఆర్. సికింద్రాబాదు.

నీరు పల్లమెరుగు—నిజము దేవుడెరుగు—అనిన ?

నీరుపల్లమెరుగు—నిజము దేవుడెరుగు అని !

కె ఎల్. కె ఎస్ గుంటూరు.

యద్దనపూడి సులోచనారాణిపై మీ అభిప్రాయం ?

అంతనోరులేని పిల్లన్నే నెక్కడా చూడలేదు !

ఎ కె ఆర్ పాలకొండ

నేటి సినిమాలు కళను పోషించడానికి కాకుండా అదిఒకవ్యాపారంగా సాగుతూంది ?

సినిమా భారీ వ్యాపారం ! అందులో కళకు స్థానం తగ్గిపోతోంది అని బాధ డ్డం శుద్దదండుగ లక్షలుపోసి సినిమా తీయడానికి కళాభిలాష ఒకటే కారణం అయితే—ఒక సినిమా తరవాత—యింకొకటి తియ్యలేరు.

సి. ఆర్ ఆర్ గుంటూరు

“వుయ్ మేల్స్ ఆర్‌ది గ్రేట్ పీపుల్” ఎందుచేతనండీ .

వివరణ కూడా ఎందుకు బాబూ, ఐ బి లీవ్ యు !

కె ఎస్. ఎల్. రాజమండ్రి

నేటి ఆధునిక స్త్రీలపై మీ అభిప్రాయం ?

సంధియుగంలో నలిగిపోతున్నది నేటిస్త్రీ అటు పాతకాలపు సంప్రదాయాలను, కట్టుబాట్లను పూర్తిగా ఒదిలించుకోలేక, ఇటు ఆధునికయుగం ఇస్తున్న స్వేఛ్ఛా

డం ఏం బాగుంటుంది ..?”

జవాబివ్వకనే నవ్వేసింది రజని ఆరంజి కలర్ షా-న్ నైలెక్స్ చీరని స్టైలుగా కట్టి, అదేరంగు షార్టుస్లీవ్స్ బ్లౌస్ వేసింది అనిత. జుట్టుని బాగా క్రిందికి దువ్వి చెవుల మీదుగా తెచ్చి ఒక జడ వేసింది ఎడమ చెవి క్రింద నుండి భుజం మీదికి వేలాడేటట్లుగ కనకాంబరం దండని పెట్టింది రెండు చెవుల క్రింద, ఇంత జుట్టును లాగి రింగులు తిప్పి వదిలింది. అసలే తెల్లటి తెలుపు – ఆరంజ్ రంగు డస్సులో మెరిసి పోతూంది అనిత అనితకేసి కాస్సేపు అలానే చూసింది రజని.

“అనితా ! నువ్విప్పుడెంత బ్యూటిఫుల్‌గా వున్నావో తెలుసా ! వైజయంతెందుకు పని కొస్తుందోయ్ నీ ముందు ! నిన్నూ, నీ అందాన్ని కాదనే గుండె – దమ్మూ ఏ మగాడి కుంది. నీకు తెలీదు కాని, కిరణ్ నిన్ను చాలా లైక్‌చేస్తాడు మొన్న చూళ్లేదు –క్లబ్బులో నీ తోటి అంతసేపు మాట్లాడేడు” అనితకి ధైర్య వచనాలు చెప్తూ ముందు నడిచింది రజని.

“ఔను తనకేం తక్కువని కిరణ్ వద్దంటాడు డాడీ మమ్మీలకు కూడా చాల లైకింగ్ కిరణంటే కిరణ్‌తో పెండ్లవగానే– అబ్బో – ఎన్నిపూర్లు టూర్ చేయొచ్చు ! బహుశా వింబుల్‌డన్ కూడా వెళ్లొచ్చు టెన్నిస్ స్టార్ క్రిష్ణన్ కూడా అంతేట. వీలయినంతవరకు టూర్స్‌లో భార్యను మిస్ చేయట్ట” అప్పుడే తనకీ కిరణ్‌కి పెళ్ళయినట్లు, తామిద్దరూ చెట్టాపట్టా లేసుకొని విదేశాల్లో విహరిస్తున్నట్లు వూహించుకుంటూ, గాలిలో తేలిపోతూ, మధురోహాలలో వూగిపోతూ, కిరణ్ కుమార్ ఇంటిని సమీపించింది అనిత

బయట లాన్‌లో కూచుని సినిమా పత్రిక తిరగేస్తున్నకిరణ్ తలెత్తి వీరిద్దరిని చూచి ఒక్కక్షణం విస్తుపోయాడు. “ఈ కన్నెపిల్లలు చీకటిపడుతున్న ఈ వేళటప్పుడు ఎందుకింత శ్రమపడి వచ్చారా !” అన్న ప్రశ్నార్థక భావం అతని ముఖంలో ప్రస్ఫుటమైంది. కాని, వెంటనే తేరుకొని, “కమాన్, కమాన్ ! ప్లీజ్ బి సీటెడ్...” అంటూ వాళ్లని సాదరంగా ఆహ్వానించి లాన్ ఛేర్లలో కూర్చోమని, లోపలికి వెళ్లాడు.

కాస్సేపటికి, బాయ్ ‘నిమ్మరసం’ గ్లాసులు, ఒక ప్లేట్లో బిస్కట్లు గల ట్రే తెచ్చి టీపాయ్ మీద పెట్టి వెళ్లిపోయాడు. జ్యూస్‌ని రజని, అనితలకు యిచ్చి తనూ ఓ గ్లాసందుకున్నాడు కిరణ్. ముగ్గురూ నిశ్శబ్దంగా త్రాగుతున్నారు.

ఇద్దరమ్మాయిల కథ

“ఎందుకొచ్చారో ఈ పిల్లలు ? బహుశా ఏదో డ్రామా టిక్కట్లు అమ్మడాని కొచ్చుంటారు ఒక వేళ కాలేజీడే ఫంక్షన్కి పిలిచేందు కేమో !” పళ్లరసం త్రాగుతూ ఆలోచనలో పడ్డాడు కిరణ్

ఎంతో ధైర్యంగా బయలుదేరివచ్చిన అమ్మాయిలకి తీరా కిరణ్ ముందుకొచ్చాక భయం, సిగ్గూ పుటుకొచ్చాయ్ దించినతల ఎత్తకుండానే క్రిందున్న పచ్చికనే చూస్తూ కూచుంది అనిత ‘వసపిట్ట’ ‘వాగుడుకాయ’ బిరుదాంకితురాలు రజని కూడా, ఎందుకో, ఎవరో పీకపట్టి నొక్కేసారా అన్నట్లు మూగవోయి కూచుంది ఎటో చూస్తూ. “ఎంత నెమ్మదిగా త్రాగినా గ్లాసులోని పానీయం–ఇంత త్వరగా అయిపోయిందేం చెప్మా !” అన్నట్లు, ఒకరి మొహాలొకరు చూసుకున్నారు అమ్మాయిలిద్దరూ.

సిగరెట్ అంటించుకుంటున్న కిరణ్ తన ఎదురుగానున్న మూకీకృత జీవుల్ని చూసి నవ్వుకున్నాడు

“బోయ్! జ్యూస్‌లో ఏమ్మైనాకలిపేవటరా ? పాపం, వీళ్లు మాట్లాడలేకపోతున్నారు...!” వెగటాళిగా అన్నాడు కిరణ్‌కుమార్

స్వాతంత్ర్యాలను అనుభవించ లేక—సతమతమై పోతూ నిలబడాలని—అదీ తన స్వంత కాళ్లమీద మనిషిగా గుర్తింపబడాలని-అదీ తను కోరుకున్న భర్తచేతకూడా-కోరికలతో ఉక్కిరి బిక్కిరి అవుతూంది

పి. ఎస్ ఎన్ అల్తూరి

మీరు ఏడిస్తే నవ్వినట్లుంటుంది నవ్వితే ఏడుస్తున్నట్లుంటుంది అవునంటారా ?

ఎలా అంటాను—నేనేం హేమమాలినినా—నవ్వినా ఏడ్చినా ఒకలా వుండడానికి!

ఆర్ ఆర్. వి మార్కాపురం.

తన్నులు తినకుండా అమ్మాయిని ప్రేమించాలంటే ?

చిన్నని రాజమార్గము ం పివరె

మీరు తీరిక వేళల్లో ఏం చేస్తూంటారు ?

నాకు తీరిక వుండదు

కె ఎల్. ఎన్. ఆర్. హైదరాబాదు

శ్రీ శ్రీ మాటకి నిలకడలేదు ప్రవర్తనకి అంతకంటేలేదు సాహిత్య అకాడమీ అవార్డు డబ్బు మింగి తరువాత నాకొద్దు పొమ్మన్నాడు కేంద్ర సాహిత్య అకాడమి బహుమతి గుప్‌చిప్‌గా అందుకుని తరవాత తిరస్కరిస్తానని బెదరించాడు. ఇవన్నీ ఏమిటి ? వ్యక్తికి ఇంకా విలువెలా ఇవ్వాలి ? ఎందుకివ్వాలి ?

కొందరు వ్యక్తులుంటారు. వారి లోపాలు గూడా వారి వ్యక్తిత్వాన్ని పెంచుతాయి—శ్రీశ్రీ కిలాగ అదే కొందరుంటారు వారి సుగుణాలు కూడా వారి పరువు తగ్గించేవిగా వుంటాయి గజ్జెలవారి ఉపన్యాసాల్లాగా ? ఏం చేస్తాం చెప్పండి ?

వి.ఎమ్. ఎస్. ఆర్. ఎస్. తెనాలి


స్త్రీ శీలానికేగాని పురుషుని శీలానికి ప్రాధాన్యం ఇవ్వరెందుకు ?

ఈ నీతి సూత్రాలని మగవాడు రూపొందించినది అందుకే తన పరంగా రాసుకున్నాడు అయినా, తన స్త్రీమీద గౌరవం నిజమైన ప్రేమవున్నవాడు తనూ పవిత్రంగా వుండాలనే కోరుకుంటాడు

ఓ. జె ఎమ్ కొయ్యూరు

నేను టెన్త్ క్లాసులో ప్రయివేటుకి వెళ్ళేదాన్ని ఆ పరిచయం ప్రేమగా మారింది

బాగుంది . మా రచయిత్రుల్లో కొందరు ఆరో ఏట తొలి రచన చేసినట్లుంది ! పదో క్లాసు పిల్లకి ప్రేమేమిటి నా ముఖం ! ఆ వయస్సులో హీరో వర్‌షిప్ వుంటుంది.



కొంచం వుంజాకుంది రజని, కిరణ్ మాటలు విని. "అనితా ! మీడడీకెలావుంది ? రాయవేలూరులోనే వున్నారా ?". సంభాషణ ప్రారంభించింది రజనే అయినా, కిరణ్ కేసి చూస్తూ జవాబిచ్చింది అనిత. "ఔనండి ! డాడీకి అక్కడా తగ్గకపోతే మెడ్రాస్ వెళ్దామనుకుంటున్నామ్. మెడ్రాస్‌లోని న్యూరో సర్జన్ డాక్టర్ జయరాంకి ఇంటర్నేషనల్ రెప్యుటేషన్ వుందట గదండీ?"

"ఈజిట్! పాపం రావుగారు మెంటల్‌గా బాగా అప్‌సెట్ అయ్యారు" అనునయంగా అన్నాడు కిరణ్ కుమార్.

"వాట్ రజనీ ! టెన్నిస్ నేర్చుకుంటానంటావే కాని, కోచింగ్‌క్లాసస్‌కి మొహమైన చూపవేం!" తనవంక కండ్లప్పగించి చూస్తున్న రజనిని కదిపాడు కిరణ్:

"నాకట్టే ఇంటరెస్ట్ లేదండి. ఏదో కంపెనీ కోసమని అనితతో వస్తూంటానప్పుడప్పుడూ. అనితకి టెన్నిస్ అన్నా, టెన్నిస్ ప్లేయర్స్ అన్నా వల్లమాలినపిచ్చ . మాడ్ క్రేజ్!" తన కాలితో అనిత కాలు కదుపుతూ కొంటెగా అంది రజని

"ఈజిట్! "అంటూ నవ్వేశాడుకిరణ్.

"ఈజిట్లు కిరణయ్యగారూ, కాస్త నోరు విప్పి మాట్లాడవయ్యా" అందామనుకుంది అనిత

ఇంతలోకి, రజని "పరీక్ష లయిపోగానే, అనిత వాళ్ళూరు వెళ్తుందట. ఇది చెప్పిపోదామని వచ్చాము" అంది

"అలాగా ! మళ్ళీ కాలేజి తెరవంగానే రాకుండా ఎలా వుంటావ్.. ?" సిగరెట్ ప్యాకెట్టులోంచి మరొకటి అందుకుంటూ అన్నాడు కిరణ్.

"అనిత ఒక వేళ రావడం ఆలస్యమయినా, రాలేక పోయినా మీకు తన మనస్సుచెప్పాలి కదండీ !అందుకనే వచ్చాం! "

రజని చెప్తున్న దేంటో అసలు అర్థం కాలేదు కిరణ్‌కి. విస్తుపోయి ఆ అమ్మాయిల వైపే చూస్తూ కూచుండిపోయాడు నోట్లో సిగరెట్ నోట్లోనేవుంది గీచిన అగ్గిపుల్ల కాలుతూనే వుంది చేతిలో

"అదేనండి. అనిత మిమ్మల్ని తప్ప ఇంకెవర్ని పెళ్ళిచేసుకోదట "

చురుక్కుమంది చేతిలోని అగ్గిపుల్ల. చివాలున పుల్లని వదిలేసి నిటారుగా కూర్చున్నాడు కిరణ్‌కుమార్. కాస్సేపు మౌనంగా వాళ్లిద్దరివే పుచూస్తూ కూచుండిపోయాడు. తానొచ్చినపని ముగిసిందన్నట్లు కుర్చీలో వెనక్కివ్వాలి సినిమా బొమ్మల పత్రిక అందుకుంది రజని. కిరణ్‌కుమార్ జవాబుకోసం వళ్ళంతా చెవులు చేసుకొని కూచుంది వన్నెలాడి అనిత.

"పూర్తిగా పదహారేండ్లు నిండీనిండని ఈ కన్నెపిల్లల హృదయంలో ఇంత అలజడి ఆశలు రేపానా నేను " అని అనుకోగానే కిరణ్‌కుమార్ ఒక్కక్షణం గర్వపడ్డాడు. మరుక్షణమే నవ్వుకున్నాడు వాళ్ళకి ఇష్టమైన టెన్నిస్ ఆటగాడు తనొక్కడే కానీ, తనకిలాంటి ఫ్యాన్స్ ఎంతమంది ? ఊరూరు నుండి హృదయాలను సమర్పిస్తున్నామంటూ రాస్తుంటారు కన్నెలెందరో ! అలా వచ్చిన జాబుల్ని చదివి నవ్వుకునే వాడు కిరణ్. ఎదురైన కన్నెపిల్ల తననిలా, ముఖంమీద 'పెళ్లిచేసుకోవూ' అంటూ అడిగేస్తుందని కలలోనైనా వూహించలేకపోయాడు కిరణ్. స్నేహంగా మాట్లాడినంత మాత్రాన మనస్సు ఇచ్చేయడమే !" అనిత మీద కిరణ్ కుమార్‌కి కోపం వచ్చింది వెంటనే జాలి కల్గింది.

"ఎలా . ? ఈ లేత కన్నె హృదయానికి అర్థమయ్యేలా చెప్పడ మెలా ?" ఆలోచిస్తున్న కిరణ్ బుర్రలో ఒక వూహ తళుక్కుమంది.

"మిస్ అనితా ! ఇట్స్ ఆల్ రైట్. చూడండి మీ నాన్నగారి అడ్రస్ ఇవ్వండి. మీ డాడీకి ఉత్తరం వ్రాస్తాను. సరేనా!"

అంటూ, లేచిపోయాడు కిరణ్ అదే తమని వెళ్లమన్న సిగ్నల్‌గా భావించి అనిత, రజని, కిరణ్‌కుమార్ దగ్గర సెలవు తీసికొన్నారు అనితా వాళ్ల తండ్రి అడ్రస్‌ని అడిగి రాసుకున్నాడు కిరణ్ కుమార్.

"డాడీకి వుత్తరం నేడో రేపో రాస్తారు కాబోలు వాటె నైస్ చాప్... మై డార్లింగ్ కిరణ్ ... !" అనుకుంటూ ఇల్లు చేరిన అనితకి, టెలిగ్రాం వెయిట్ చేస్తూంది — ఫాదర్, సీరియస్ అంటూ అనితా వాళ్ల గ్రామం నుండే వచ్చిందా తంతి ఏడుస్తూన్న అనితని వెంటబెట్టుకొని రత్నమాంబ బయలు దేరింది ఊరికి.

అనిత చేరేటప్పటికి రంగారావ్ భౌతిక కాయం అగ్నిదేవునికి ఆహుతయింది. భర్తని కోల్పోయిన కాత్యాయని కూతుర్ని కావిలించుకొని గొల్లు గొల్లున ఏడ్చింది. ఢిల్లీ నుండి రంగారావు తమ్ముడు కాంతారావ్, అతని భార్య అమల, అనిత తమ్ముడు బాబ్జి వచ్చారు. చేయవలసిన తతంగ మంతా పూర్తి చేసారు కార్యాలవీ పూర్తయ్యాక లెక్కలు చూసుకున్న కాంతారావ్ ఖంగు తిన్నాడు. ఏదో పెన్నిధి వున్నట్లు భ్రమసిన కాత్యాయని కూడా తరిగిపోయిన తమ బ్యాంకు బేలన్స్‌ని, పెరిగిపోతున్న కూతురు అనితను చదివి వృద్ధిలోకి రావలసిన కొడుకుని చూసి ఖిన్నురాలయింది.

కాంతారావే ధైర్యం చెప్పాడు. బాబ్జి చదువూ సంధ్యల పూచీ తన దన్నాడు ఉన్న కొద్ది ఆస్తితో అనిత వివాహం జరిపిద్దామన్నాడు. పెండ్లి అనగానే అరికాలు మీద పైకి లేస్తుందేమో అనుకున్న కూతురు అనిత మౌనంగానే వుండిపోవడం కాత్యాయనికి ఆశ్చర్యం కల్గించింది పాపం ఆవిడకేం తెలుసు—టెన్నిస్ స్టార్ కిరణ్‌కుమార్ తోటి వైవాహిక జీవితాన్ని గురించి కన్న కూతురు కలలు కంటోందని...!

22

కిరణ్‌కుమార్ రాసినవుత్తరం రంగారావుకే అయినా దానిని చేజిక్కించుకొని చదివింది అనితే.

"రంగారావ్ గార్కి,

నమస్కారాలు మీ ఆరోగ్యం ఇప్పుడు బాగుందని తలుస్తాను (పాపం! కిరణ్‌కి తెలియదు కాబోలు- డాడీ పోయినట్లు!) [illegible] వేలూరు నుండి, సంపూర్ణారోగ్యాన్ని

ఇద్దరమ్మాయిల కథ

పొంది మీ వూరు వచ్చేసి వుంటారన్న వుద్దేశంతో మీ వూరి అడ్రసుకే-వుత్తరం రాస్తున్నాను

అనిత, ఈ మధ్య నాదగ్గరికి వచ్చింది—తన స్నేహితురాలు రజనీ తనూ కలిసి, బహుశా, ఏ బెనిఫిట్ షోకి టికెట్లమ్మేందుకో, కాలేజీడే ఫంక్షన్కి ఆహ్వానించేందుకో, వచ్చిందనుకున్నాను. ఊహూఁ అందుక్కాదు. తన జీవిత సహచరుణ్ణి ఎన్నుకుండే సాహసం నా ముందు చేస్తుందని అనుకోలేదు అనిత, నా కళ్లకింకా చిన్నపిల్ల స్కర్ట్సులో గంతులేస్తూ, నా రాకెట్టు పట్టుకలాగుతూ, "సర్వీస్ నేర్పించరూ... బ్యాక్‌హాండ్ నేర్పించరూ!"అంటూ, మారాం చేసే చిన్నపిల్లే! అనితను ఇంతవరకు నేను వేరే విధంగా వూహించలేదు అలాంటిది, ఓ సాయంత్రం

పై వారమే

భవబంధాలు

ప్రారంభం !

తిన్నగా ఇంటికొచ్చి, "మీరేనాభర్త, మిమ్మల్నే నాడో పెండ్లాడాలని నిర్ణయించుకున్నాను... మీరు కాదంటే చచ్చిపోతాను"—అంటూ చిన్న పిల్లలా మారాం చేయడం చూస్తే నాకు కోపం-జాలి పుట్టుకొచ్చాయ్

ఏ బాలికైనా తనని బాగా ఆకర్షించిన సినిమా స్టారునో, క్రికెట్ ఆటగాడినో తన భర్తగా వూహించుకోవచ్చు. ఆవూహ పుట్టి ఎక్కడదన్న నిజం తెలిసిన నాడు ఆమె కృంగిపోతుంది. ఇవన్నీ తాత్కాలికం. కొద్దిరోజుల్లో మరచిపోతారు మరచిపోవాలి కూడ. అనితకి చదువుమీద శ్రద్ధలేకుంటే వెంటనే పెండ్లి చేసేయండి మంచి వరుణ్ణి చూసి......"


ఇంతవరకు ఉత్తరాన్ని ఎలా చదవగల్గిందో అర్థం కాలేదు అనితకి. ఇకముందుకు పోలేకపోయింది. ఉత్తరాన్ని వుండచుట్టి, కసిగా కాలి క్రింద వేసి త్రొక్కింది. తాను ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్న వుత్తరం! ఉత్తప్తహృదయ అనిత. ఉచితానుచితజ్ఞానం కోల్పోయింది. ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చింపి, మండుతున్న పొయ్యిలోకి విసిరింది. మండుతున్న కాగితంతో పాటూ తన హృదయం కూడా మండిపోతున్నట్లుయింది, అనితకి

అనిత కిరణ్‌కుమార్ జ్ఞాపకాల నుండి తప్పించుకోడనికే చిన్నాన్న కాంతారావ్ తెచ్చిన మోహన్‌రావ్ సంబంధానికి వెంటనే ఒప్పేసుకుంది. బలంగా, పొడవుగా, మంచి ముఖవర్చస్సుతో వున్న మోహన్‌రావు చేస్తున్నది ఓ పెద్దాఫీసులో చిన్న వుద్యోగమే అయినా, కాత్యాయనికి కూడా నచ్చాడు. ఇంకేం—వివాహం వెంటనే జరిగిపోయింది.

హైదరాబాదులో వధువుగా తిరిగి కాలు పెట్టడం అనితకి క్రొత్త అనుభవం ... బాబ్జితో పాటు కాత్యాయనికూడా ఢిల్లీ వెళ్లిపోయింది, వున్న కొద్దిడబ్బులో కొంత అనితకిచ్చి. చిరుద్యోగి మోహనరావు చిన్న ఇల్లొకటి అద్దెకు తీసుకున్నాడు. క్రొత్తలో అనితకి వైవాహిక జీవితం సుఖంగా సుమధురంగా తోచింది కాని, క్రమేణా అసంతృప్తి పెంచుకోసాగింది ఇంటర్ నేషనల్ ప్లేయర్ కిరణ్‌తోటి జీవితాన్ని కలలుగన్న అనితకి చిరుద్యోగి మోహన్‌రావ్‌తోటి జీవితం తృప్తి నివ్వలేకపోయింది. కిరణ్ మీది కోపంతో, ఇంటర్ పరీక్ష పోవడంతో, ఇటు తండ్రి మరణం పాలవడంతో— ఎటూతోచని అనిత మోహన్‌రావ్‌ని పెండ్లాడడానికి వప్పేసుకోవడంలో ఆశ్చర్యంలేదు.

అనిత అంటే అంతులేని అనురాగమే మోహన్‌రావ్‌కి. కాని అర్థంలేని అలకలు సాగించే అర్ధాంగిని మాత్రం లక్ష్యపెట్టేవాడు కాదు. తనపట్టుదలే సాగాలంటుంది అనిత. పాపం! అనిత కేంతెలుసు? చిన్ననాటి తన ఇష్టాఇష్టాలని తల్లితండ్రులు పాలించినట్లే కట్టుకున్న భర్తకూడా ఆలకిస్తాడనే వూహించింది. అనితలాగా, మోహన్‌రావ్ వూహాజీవి కాదు కష్టసుఖాలని పుట్టుక నుంచి సమానంగా అనుభవించినవాడు. చిన్ననాటనే తల్లిదండ్రులను పోగొట్టుకున్న నిర్భాగ్యజీవి మోహనరావు.

మేనమామకరుణ వల్ల కష్టపడి చదివి, పెద్దవాడై నేటి కింతవాడయ్యాడు అనిత బాల్యం ఎంత ఆడంబరంగా గడిచిందో పూర్తిగా తెలియనివాడు కాదు మోహన్‌రావ్. కాల, పరిస్థితులని ఆకళింపు చేసుకొని మసలుకోవాలనే అతడు అనితను కోరేవాడు. సాధ్యమైనంతవరకు అనితను ఆనంద పెట్టడానికే ప్రయత్నించేవాడు.


డెట్ ఉతికే బిళ్ల
సబ్బు కంటె 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది ఉప్పు నీళ్లలో కూడ.
డెట్ ఉతికే పౌడరు
ఎంచుకొందుకు వీలుగా ఎన్నో సైజుల ప్యాకులు మీరు చేయవలసినదంతా బట్టలను తడిపి జాడించడమే మీ చేతులను మృదువుగా కూడ ఉంచుతుంది.
ఎన్ - డెట్
మరకలను తొలగించే ఎన్‌జైమ్ ఉతికే పౌడరు గుణకర మైనది కాని హాని చెయ్యదు.
new!
det
detergent washing cake
NEW!
TRIPLE ACTION
white
det
WASHES WHITEST
enzyme
det
washes away stubborn stains
ఇదివరకు ఎన్నడూలేనంత తెల్లదనము—డెట్ ఉత్తమ తయారులతో!
Shilpi HPMA 6A/74 Tel

కాని, అనితే మోహన్‌రావ్ మంచితనాన్ని ఆసరా చేసికొని మరీ మంకుపట్టు పట్టేది నెల జీతమంతా గృహోపకరణాలకే చాలడంలేదే అంటూ వాపోయేది ఇంత బతుకూ బ్రతికి నెలకొక వందరూపాయల చీరైనా లేకుంటే ఎలా! అంటూ బాధపడేది గుమ్మం దాటితే టాక్సీని కేకేసేది మోహన్‌రావ్‌కి భార్యనెలా సరిదిద్దాలో పూర్తిగాఅర్థమయ్యేదికాదు జీతాన్నంతా తెచ్చిఅనితచేతిలోపోసేవాడు,కుటుంబం జరపమని అల్లాగయినా బాధ్యత తెలిసి వస్తుందని అతని అభిప్రాయం డబ్బు చేతుల్లోపడ్డ వారంరోజులకే 'హాండ్స్ అప్' అనేది చేసేదిలేక అప్పుచేసేవాడు. అనిత అలుకలకి, కోపతాపాలకి ఒకటే ఆయుధం- అదే సత్యాగహం అనితతో మాట్లాడేవాడుకాదు గాంధీజీ ఆదర్శాన్నే అమల్లో పెట్టేనాడు అహింసను చేబట్టాడు భర్త అనురాగాన్ని అప్పటికే అనుభవించి వున్న అనిత భర్త ముభావాన్ని భరించలేకపోయేది భర్తసరదాగ మాట్లాడితే చాలని తనే దిగివచ్చేది ఇలా వారి దాంపత్యం వైకుంఠపాళిలాగఓనాడునిచ్చెనలలో ఇంకోనాడు పాములో పడుతూ-లేస్తూ నడవసాగింది.

ఆర్నెల్లు తిరిగేటప్పటికి అనిత ఏ అరవై సార్లో అనుకుంది-"పరిగెత్తి అమ్మదగ్గరికి పారిపోతేనో" అని కాని అమ్మమాత్రం చిన్నాన్న పోషణలో లేదూ! తనుమాత్రం వెళ్ళి చేసేదేముంది- అభిమానం అడ్డువచ్చేది వెధవది క్లబ్బు కెళ్ళాలంటే అంక్ష సినిమా కెళ్ళాలంటే డబ్బు చూసుకోవాలి అస్తమానం నెలాఖరు రోజులే! "ఛ... బోరింగ్ అండ్ థ్రిల్ లెస్ లైఫ్", అంటూ వాపోయేది కానీ అంతటి అసంతృప్తిమధ్య భర్త మోహన్‌రావ్‌ని చూడగనే ఆనందమే అనుభవించేది అనిత. అనితకే అర్థంకాని అట్టి అయోమయ విపత్కర పరిస్థితుల్లో అయాచితంగా రజని అనితకో సలహా విసిరింది ... అదే యదునాథ్ వద్ద సెక్రటరీగా పని చేయడం.

"నాకూ, జాబ్ చేయాలనుంది. రజనీ నాన్నగారికి తెలిసిన ఓ కంపెనీలో సెక్రటరీ వుద్యోగం కాళీగా వుందట!" సంతోషంగా అంటున్న అనితకేసి, ఆశ్చర్యంగా చూశాడు మోహన్‌రావ్

"వద్దందామా," అనుకున్నాడు కాని, వెను వెంటనే ఆగిపోయాడు కాలేజీని అప్పుడే వదిలిన కన్నెపరువం ఎంత గృహిణిగా వుంటూన్నా చిన్నతనం వదల్లేదు "పోనీ, కొద్దిరోజులు చేయనీ ఇంతలో ఏమునిగి పోయిందని," నవ్వుతూ "సరే" అన్నాడు మోహన్‌రావ్.

తన సరదాలకి, విలాసాలకి, చిన్న చిన్న కోర్కెలకి సరిపడా డబ్బు వస్తోంది అంతే కాదు బోలెడంత కాలక్షేపం మొదట్లో అటు ఇంటిపని, ఇటు వుద్యోగం — కాస్త కష్టమనిపించేది అనితకి మోహన్‌రావ్ కూడా ఇంట్లో వున్నంత వరకు, సాధ్యమైనంతవరకు అనితకి సాయం చేసేవాడు

ఏడాది తిరక్కుండానే, పండంటి బాబు నెత్తుకుంది అనిత ఆమెలోని అసంతృప్తి అలజడులు మటుమాయమయ్యాయ్ మాతృత్వం, స్త్రీలో తెచ్చే వింత మార్పుల్ని, ఆశ్చర్యంగా ఆనందంగా తిలకించాడు మోహన్‌రావ్ అలకలు సాగించే అందాల అనిత చేతిలో గారాబాలు పోయే వరాల బిడ్డడు బాబుకి ఆర్నెల్లు వచ్చేవరకు సెలవు తీసుకుంది. కష్టమైతే వుద్యోగం మానేయమనే చెప్పాడు మోహన్‌రావ్ కాని, అనిత అందుకు అంగీకరించలేదు పెరుగుతున్న కుటుంబ బాధ్యతలకు, చిన్నా సన్నా ఖర్చులకి, అనుకోకుండా వచ్చే అనారోగ్యాలకి, అనిత సంపాదన కూడా అప్పుడప్పుడు విష్ణుచక్రంలా అడ్డుపడేది

బాబు తర్వాతా— కళ కళ తర్వాత ఆపేశారు చిన్న సంసారమే సుఖసంతోషాలకి నిలయం పిల్లిద్దర్ని పెంచి, విద్యాబుద్ధులిచ్చి పెద్దచేస్తే అదే గొప్ప తన హట్టహాసపు బాల్యాన్ని మరచి తన బంగారు బిడ్డల బాల్యంలో రోజులు గడుపుతున్న అనితకి, అనుకోకుండా చిన్ననాటి స్నేహితురాలు మాధవి కలవడం, మళ్ళీపాతరోజులుగుర్తుకువచ్చాయ్.

23

నిదురోతున్న కళని చూస్తూ ప్రక్కనే కూచుంది అనిత చదువుతూ, చదువుతూ ముందుకు తూలి పడబోయిన రవిని కేకలేసి, పడుకోమంది "ప్రొద్దున్నే లేవమ్మా-తప్పక" అంటూ, పక్కమీదికి చేరిన రవితో,"అలాగే" అంటూ, వాడికి దుప్పటి కప్పింది అనిత. "చదివేది చిన్న చదువే అయినా తెల్లారగట్ల లేచి చదవందే వాడికి తృప్తి వుండదు- చిన్న సన్నాసి!" అనుకుంటూవున్న అనిత, తలుపు చప్పుడవడంతో లేచి వెళ్ళింది - మోహన్‌రావ్ వచ్చాడు లోపలికి

ఇద్దరూ భోంచేసి వరండాలోకి వచ్చి కుర్చీ వేసుక కూర్చున్నారు

నవ్వుతూ, "వాట్ న్యూస్ మేడమ్...!" అన్నాడు, మోహన్‌రావ్

"రోజులాగ కాదండీ! ఇవ్వాళ చాలానే వుంది న్యూస్ ."నవ్వుతూ అంది, అనిత.

"ఓహో! ఏది-ఆన్ చేయండి మరి..."



"అబ్బ! చాలా చీకటిగా వుంది-లైట్ వేయనా.."

"వొద్దు అనూ! లైటు వేయకు ఇలాగే వుండనీ కాస్సేపటికి చల్లగా వెన్నెలరాదూ!"

"ఔనౌను చీకటిలోంచే వెన్నెలొస్తుంది వెన్నెట్లోంచి చీకట్లోకి వెళ్లేకన్నా–చీకట్లోంచి వెన్నెల్లోకి రావడమే హాయి–సుఖం"

"అబ్బ! ఏవిటి, నీవూ రచయిత్రివవుతున్నావా? బోల్డు న్యూసన్నావు ఈ చీకటి–వెలుగుల కవిత్వమేనా నువ్వు చెప్పదల్చుకుంది! ఇంతకీ నీకు తెల్సునో లేదో– వెన్నెలయినా చీకటయినా ఎప్పుడూ అలాగే వుండిపోవు"

"మీరన్నది నిజం కాని, మనం సుఖంలో వున్నప్పుడు కష్టాలగురించి ఆలోచించం కష్టంలో వున్న మనిషి మాత్రం సుఖాన్ని అన్వేషిస్తూ మార్గాలు వెదుకుతాడు, అభివృద్ధిలోకి రావడానికి ప్రయత్నిస్తాడు సుఖం తెచ్చిపెట్టిన అలసత, మనిషిని మూర్ఖుణ్ణి చేస్తుంది"

"ఇంతకీ శ్రీమతిగారి ఈ వుపోద్ఘాతం దేనికో. !"

"ఆఁ ఏంలేదండి ఏదో అలా అన్పించింది అది సరేకానీ ఈరోజు మా మాధవి దగ్గరి కెళ్ళొచ్చాను!"

"ఔనౌను ప్రొద్దుటే అన్నావుగా, వెళ్ళావా? ఏమంటోంది మీ నెచ్చెలి? ఇక్కడే వుండిపోతుందంటనా! లేక మళ్ళీ స్టేట్స్‌కి వెళుతుందటనా ?"

"ఓ మూణ్నెల్లు వుంటారట ఈమారు, సుమ ఉమల్ని, కూడా తీసుకెళతారట."

"ఓ ట్విన్స్ కదూ! సుమ – ఉమ, పేర్లు బాగున్నాయ్"

"ఎంచక్కా వున్నారో పిల్లలిద్దరూ ఐదేండ్లుంటాయేమో" మాధవి వాళ్ళమ్మ, సుగుణమ్మగారు లేరూ, ఇన్నాళ్ళూ, పాపల్ని చూసుకుంటూ ఇక్కడే వున్నారట

మాధవి ఆప్యాయంగా కబుర్లు చెపుతూ మా చిన్ననాటి జీవితాన్ని గుర్తుచేస్తుంటే, నాకు చచ్చే సిగ్గేసింది"

"ఛా ఛా! ఎందుకంత బాధపడాలి! ఎవరి అదృష్టం వాళ్ళది అయినా పాపం! నువ్వుకూడా ఏపెద్ద డాక్టరునో, ఆక్టరునో పెళ్ళాడవలసిన దానివి నీ దురదృష్టంకొద్దీ నాపార్ట్నర్ అయ్యావ్!" ఎగతాళిగా, కొంత నిజాన్నికూడా జోడించి అన్నాడు, మోహన్‌రావ్

"అలా అనకండి మిమ్మల్ని పెండ్లాడడమే నా అదృష్టంగా భావిస్తున్నాను" గర్వంగా అంది అనిత.

భార్యమాటలకు కదిలిపోయాడు మోహన్‌రావ్ భార్య ఎందుకో బాధపడుతూంది.

"అనితా! నువ్వనవసరంగా బాధపడకు. ఎవరి జీవితాలని ఎలా మలచుకొనేది ఎవరి చేతిలోనూ లేదు భగవంతుడెలా నడిపిస్తే అలా నడవటమే మనం చేయగల్గింది."

"ఈ మాటలు నన్ను వూరటపరిచేందుకు మీరంటున్న మాటలు 'చేసుకున్నమ్మకు చేసుకున్నంత' అన్న ఆర్యోక్తి మీరు వినలేదా? కష్టపడి లడ్లు చేసుకుంటే – అవే తింటాప్ బద్దకించి గంజికాసుకుంటే–ఆ గంజినే తాగాలి ఇంతెందుకు నా సంగతి మాధవిసంగతి తీసికోండి అంతులేని గారాబంతో, ఎనలేని సౌఖ్యాలతో పెంచారు నన్ను నా తల్లిదండ్రులు కోరిన కోర్కెలన్నీ కనకంతో తీర్చారు. జీవితమంతా ఇలాగే గడుస్తుందన్న భ్రమలో గడిచిపోయింది నా బాల్యం చదువుమీద అట్టే శ్రద్ధలేని నా విద్యాజీవితం ఎండి మోడయింది. అదే మాధవిని చూడండి. స్వయంకృషితో, పట్టుదలతో, సక్రమమైన శిక్షణతో, తల్లిదండ్రుల సరియైన బోధనలతో ఓ పరిపూర్ణ స్త్రీగా నిల్చింది నేను కలలోకూడా సాధించలేని మహోన్నత శిఖరాలనెక్కిన మాధవిని చూస్తే, నాకిప్పుడు చాలానంతోషంగా వుంది ఆవిడ నా స్నేహితురాలైనందుకు గర్వంగ కూడా వుంది!

మాట్లాడుతూన్న అనిత కూచున్న చోటికి, సగం–సగం పరుచుకుంటూ వచ్చిన వెన్నెల ఇప్పటికి పూర్తిగా అనితను నింపేసింది, ఆ చల్లటి వెన్నెల్లో, అనావిలమైన మనస్సుతో మాట్లాడుతున్న అనితనుచూసి మోహన్‌రావ్‌కి ముచ్చటేసింది.

"పోనీ, మాధవినే ఆదర్శంగా పెట్టుకొని నీ పిల్లల్ని పెంచరాదూ! లే, ఇక వెళ్దాం– ప్రొద్దుపోయింది"

"ప్రయత్నిస్తాను ... ..." భర్తను లోపలికి వెంబడిస్తూ అంది అనిత

తిమిరాన్ని తరిమివేస్తూ, తదియనాటి వెన్నెల వరండాన్ని పూర్తిగా ఆక్రమించింది.

* * *

బేగంపేట విమానాశ్రయం బోయింగ్ విమానం టేకాఫ్‌కి సిద్ధంగా వుంది. నూతన వధూవరులు–డాక్టర్ రవికిరణ్, ఎం ఎస్సీ, సుమంగళ బి యస్సీ పై చదువుల కోసరం అమెరికా వెళుతున్నారు వారిరువురికి వీడ్కోలివ్వడానికి వచ్చిన వియ్యపురాండ్రు – అనిత, మాధవి – ఆనందంగా చేతులూపుతూ నిలబడ్డారు విమానం అంతకంతకు పైకెగసి ఆకసంలోకి దూసుకుపోతోంది. అనిత వదనంలో అంతులేని ఆనందం – ఉరకలు వేస్తున్న వుత్సాహం మందస్మిత వదనంతో అనిత గట్టిగా చెయ్యూపుతూనే వుంది

దిగ్గున మేల్కొన్నాడు రవికిరణ్. "అమ్మా! అమ్మా! లే.." వూపుతూన్న చేతిని గట్టిగా పట్టుకొని, నిదురలోనే నవ్వుకుంటున్న అమ్మని కుదిపి లేపాడు

"ఏంటమ్మా! త్వరగా లేపమని చెప్పలేదూ !ఆరుగంట లయిపోయిందప్పుడే. !"

కోపంగా చూస్తూ తన చెంత నిల్చున్న కొడుకు రవికేసి చూసింది అనిత

వీడ్కోలిచ్చి విమానంలో పంపిన తన రవి మళ్ళీ ఎలా వచ్చాడు? హఠాత్తుగా ఇంత చిన్నవాడెలా అయ్యాడు..??

మరుక్షణమే అనిత బుర్ర పనిచేయ సాగింది.

తనింతదనుక విహరిస్తున్నది, స్వప్నలోకంలోనా .! ఎంత మధురంగా వున్నదా స్వప్నం! ఆ కమనీయానుభూతి ఇంతకీ కలయేనా ?

కల కావచ్చు కాని, కల్లమాత్రం కాకూడదు–కానేరదు తన కలలను పండించుకునే శక్తి తన చేతిలోనే వుంది. "కలకి ప్రత్యక్ష రూపకల్పన చేసి తీరుతాను" దృఢనిశ్చయంతో లేచింది అనిత

(అయిపోయింది)

కంచెమేసిన చేను

జపాన్‌లోని ఫకుషిమా కోర్టులో న్యాయమూర్తిగా ఉన్న టోరు సెకిగుచ్ ఇటీవల తన పదవినుంచి తొలగించబడ్డాడట ఈ మధ్య ఈయన ఓ సూపర్ మార్కెట్‌కి వెళ్లి డబ్బు చెల్లించకుండా 10 వేల ఎన్‌లు విలువచేసే వస్తువులు బయటకు తీసుకు వస్తూంటే పట్టుబడాడట


హైదరాబాద్ నోట్ బుక్ —తిరుమల రామచంద్ర

అరవైయేళ్ల 'గొడవ' కవి

మిత్రులు, స్వాతంత్ర్యోద్యమ కవి వైతాళికులు శ్రీ కాళోజీ నారాయణరావు ఎంత అరమరలు లేనివారో, ఎంత మొగమాటం లేని వారో అంత అరమరలులేక, మొగమోటం రవ్వంతయినాలేక జరిగింది ఆయన అరవై ఏళ్ళపండుగ. ప్రసంగించిన ప్రతివారూ కాళోజీకి ఏదోవిధంగా సన్నిహితులు గనుక ఆయన గుణగణాలతోపాటు లోపాలని జనసామాన్యానికి తోచేవాటిని తెలుపుతుండగా, సాయంకాలం ఆరుగంటలకు ప్రారంభమైన ఈ ఉత్సవం రాత్రి పన్నెండుగంటలదాకా ఏదో పెద్ద అరవైవేల అడుగుల జానపద చిత్రం చూసినట్లనిపించింది. నవంబరు 27న కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం డాబా మీద జరిగిన ఈ ఉత్సవానికి నారాయణత్రయంలో ఒకరైన శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత వహించి "కాళోజీది ఆర్ద్రహృదయం, ఆయన తపనను నిగ్రహించుకోలేరు. అదే ఆయన కవితకు టీవగ్ర" అన్నారు. ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కొండామాధవరెడ్డి "కాళోజీ న్యాయవాదిగా అంత ఉన్నతి సంపాదించక పోయినా, కవిగా జ్ఞాపకం వుంటారు. తెలంగాణా నుడికారాన్ని సాహిత్య స్థాయికితెచ్చారు" అన్నారు. శ్రీ కొండపల్లి శేషగిరిరావు చిత్రించిన శ్రీ కాళోజీ చిత్రాన్ని అధికారభాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆవిష్కరిస్తూ, "వెన్నకు వెట్ట తగిలితే కరగడం ఎంత సహజమో, కాళోజీ హృదయం ప్రజల కష్టాలకు అంతగా ద్రవిస్తుందన్నారు. కొత్తగాపెంచిన మీసాలు ఆయన సహజ మందహాసాన్ని మరుగు చేస్తున్నవి గనుక మరుగులు లేని కాళోజీకి ఈ మరుగెందుకనీ వావిలాల అన్నారు. శ్రీ దేవులపల్లి రామానుజరావు సహాధ్యాయుడుగా కాళోజీ తన చిన్ననాటి విషయాలు చెబుతూ కాళోజీ ఎక్కడా ఇముడ లేడని అదే ఆయన వ్యక్తిత్వమని, ఉద్రిక్తత ఆయన వూపిరని, ఏ ఉద్యమంలోనైనా ఆలోచించక దూకుతారని ప్రజల గొడవే తన గొడవ అనీ, తెలంగాణా చరిత్రలో విశిష్ట వ్యక్తిఅని అన్నారు. కాళోజీ అనే దీపాన్ని కాపాడుకొని వస్తున్న ఆయన సోదరులు రామేశ్వరరావును శ్రీ రామప్ప ప్రశంసించారు. కల్తీలేని కవి కాళోజీఅని శ్రీ బోయిభీమన్న అన్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ, "కాళోజీ వ్యక్తిత్వం. ప్రభావం నెరపిన వ్యక్తి. కాళోజీ కాన్షస్‌నెస్ అనేదివచ్చింది. "యహ బడాఖతర్‌నాక్ ఆద్‌మీ హై"—అనివిద్యార్థి దశనుంచే ప్రభుత్వ దృష్టిలో పడడంవల్ల, ఈనసోబతే పడితె నువ్వూ చెడిపోతవు—అని అందరూ అనడం వల్ల భయంతో మేమంతా ఆకర్షితులమయ్యాము. వందేమాతరం ఉద్యమంలో "బందే మక్కాం,బందేహుజూరం—'అని కాళోజీ వ్రాసిన ఒక ఉరుదూ వ్యంగ్య కవిత పది ఉద్యమాల మార్పు తెచ్చింది. ఈయన లతీఫాలు —టిట్‌బిట్లు, హాజర్ జవాబీలు గొప్పవి. ఆయన ఆవేదన సౌజన్యంతో కూడినది. కాళోజీ జీవితం అనిర్వచనీయం. ఆయన ఇలాగే నూరేళ్ళు మమ్మల్ని తిడుతూ వుండాలి" అన్నారు. కాళోజీ దాపరికం లేని వ్యక్తిఅని, ఈ క్లిష్టసమయంలో ఆయన గళంఎత్తి జనాన్ని కదలించాలని శ్రీ వి. పి. రాఘవాచారి అన్నారు. ఇప్పుడు 60 ఏళ్ళు పెద్ద వయస్సుగాదు, 70 ఏళ్ళ ఉత్సవం పెట్టుకోవాలి—అని శ్రీమతి సీతాకుమారి అన్నారు. డాక్టర్ బిరుదురాజు రామరాజు ప్రసంగిస్తూ "కాళోజీకి మంత్రులన్నా, అధికారులన్నా, దుమ్మెత్తిపోసే ఎలర్జీ. అప్పలసు వావివరసలు లేకుండా తిట్టడం కాళోజీకి సరదా. ఎక్కడ, ఇమడని వ్యక్తి" అన్నారు. చలం, కాళోజీ ఒక్కటని శ్రీ నెల్లూరి కేశవస్వామి అన్నారు. డాక్టర్.ముకురాల రామిరెడ్డి, వెల్దుర్తి మాణిక్యరావు, ఇరివెంటి కృష్ణమూర్తి మొదలయినవారి ప్రసంగాల తర్వాత శ్రీ కాళోజీ మహోద్రేకంగా సమాధాన మిచ్చారు. "నాకు ఎం. ఎల్. ఎ. గాళ్ళమీద, మంత్రి గాళ్ళ మీద కోపంలేదు. అన్యాయం జరిగితే ఎవరినైనా ఎదిరిస్తా. అన్యాయంతోనే నాగొడవ అంతా" అన్నారు. సభకు దాదాపు రెండు వేల మందికి పైగా హాజరయ్యారు. ఎన్నో సంఘాలు కాళోజీని పూలమాలలతో గౌరవించాయి. శ్రీ కొండపల్లి వాసుదేవరావు వెయ్యిన్ని నూటపదహార్లు బహూకరించారు. శ్రీయుతులు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, నీలా జంగయ్య, ఎదిరె చెన్నకేశవులు, తుల్జాపూర్‌కర్ మొదలైనవారు పద్యాలు సమర్పించారు. సభ శ్రీ పాండురంగాచార్యుల వేద పఠనంతో, కృష్ణదేవరాయాంధ్రభాషా నిలయం గౌరవ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు స్వాగత వచనాలతో ప్రారంభమయింది. కాళోజీ సతీమణి శ్రీమతి రుక్మిణీదేవి వేదికపై ఆసీనులయివున్నారు.

ఉపశ్రుతి :

"కవితతో కాళోజీ మార్చేసిండు అంతా బదలాయించిండంటనే, ఏంది బదలాయించింది?" అని ప్రశ్నించాడు కాళోజీ సభలో ఒక శ్రోత పక్కవారిని, "కవితతో దేశం కదలదు అని డాక్టర్ రామరాజుగారే చెప్పినారు గదా, ఇంక నన్ను అడుగుతావెందుకు?"అని అతడు పృచ్ఛకుని గద్దించాడు. ●


సోమవారం
ఫ్లాష్
సమకూర్చే సున్నితమైన
ముఖక్షౌరంవలన ఎంతో నున్నగా
గెడ్డము గీసుకున్న అనుభూతి
మంగళవారం
అదనంగా
మరో 24 గంటలు
నిలిచే అనుభూతి
బుధవారం
ఫ్లాష్
సమకూర్చే సున్నితమైన
ముఖక్షౌరంవలన ఎంతో నున్నగా
గెడ్డము గీసుకున్న అనుభూతి
గురువారం
అదనంగా
మరో 24 గంటలు
నిలిచే అనుభూతి
శుక్రవారం
ఫ్లాష్
సమకూర్చే సున్నితమైన
ముఖక్షౌరంవలన ఎంతో నున్నగా
గెడ్డము గీసుకున్న అనుభూతి
శనివారం
అదనంగా
మరో 24 గంటలు
నిలిచే అనుభూతి
బ్లేడ్ ఒక్కంటికి 20 పైసలు. స్థానిక పన్నులు అదనం.
బ్లేడ్ ఒక్కంటికి 14 పైసలు స్థానిక పన్నులు అదనం
Flash
STAINLESS
STAINLESS
Flash
TEMPERED STEEL
Flash
ED STEEL
Flash
ఫ్లాష్ ఓ అద్భుతమైన బ్లేడ్ అది ఎంతో నున్నగానూ సున్నితంగానూ గెడ్డాన్ని గీస్తుంది
నున్నగా గెడ్డాన్ని గీసుకున్న అనుభూతిని మీలో నిజంగా ఎంతో కాలం కలిగిస్తుంది

ధర్మపథం

తత్త్వవేత్తల మందహాసం


బులుసు వెంకటరమణయ్య

నవ్వు పెక్కు విధాలు వాటిలో మందహాసం— చిరునవ్వు ఒకటి ఇది కొన్ని సమయాల్లో ఆనందాన్నీ, యోగక్షేమాన్నీ సూచిస్తుంది కొన్ని సమయాలలో అధిక్షేపణను, ఎదుటి వారి అజ్ఞానాన్నీ వ్యక్తం చేస్తుంది తత్త్వవేత్తలు తప్పుదారిని పడేవాళ్లను మాటలతో మందలించకుండా చిరునవ్వుతోనే ఎదుటివారి అసామర్థ్యాన్ని సూచిస్తూ, తప్పను వెల్లడిస్తారు దాన్ని గ్రహించినవారు మంచిదారికి వస్తారు

మందహాసంలో ఇంత అర్థం ఉన్నది.

తత్త్వవేత్తలకు రెండే అంటే రెండు సమయాల్లోనే చిరునవ్వు కలుగుతుందట' ఒకటి – ధనవిషయంలోనూ, రెండు– ప్రాణ విషయంలోనున్నూ

ఒక శ్రీమంతుడికి ఇద్దరు కుమాళ్లు. వారికి యుక్తవయస్సు వచ్చిన కొద్ది రోజులకే ఆ ధనికుడు మరణించాడు అన్నదమ్ములు కొన్నాళ్లు కలిసిమెలిసి ఉన్నారు అయినా ఖర్చువెచ్చాలలో ఒకరిపై ఒకరికి సందేహం ఏర్పడింది. వేరు పడిపోతేనే మేలని ఉభయులకూ తోచింది. అందువల్ల వారు చరాస్తినీ స్థిరాస్తినీ పంచుకోవడం ప్రారంభించారు దీన్ని చూసి తత్త్వవేత్త చిరునవ్వు నవ్వాడు "అయ్యో! వీరు అశాశ్వతమైన డబ్బును గురించి కలతలుపడి ఆస్తి పంచుకుంటున్నారు ఇంతకంటే అజ్ఞానం ఉన్నదా' ఈ భ్రాంతి వీరిని లొంగదీసుకున్నదికదా!' అని ఆ నవ్వుయొక్క అభిప్రాయం!



ఒకడు పెద్ద జబ్బుతో బాధపడుతున్నాడు. వైద్యుడు చికిత్సలు చేస్తూనే ఉన్నాడు, గాని గుణం కనబడలేదు బంధుమిత్రులు చాలా నిరాశగా ఉన్నారు. కాని వైద్యుడు "మరేం సర్వాలేదు ఈ రోగాన్ని తప్పకుండా కుదురుస్తాను భయపడకండి" అని ధైర్యం చెపుతూనే ఉన్నాడు దీని నంతటినీ గమనిస్తున్న తత్త్వవేత్త మందహాసం చేశాడు.

"ఈ వైద్యుడెంత భ్రాంతిపడుతున్నాడో? క్షణ క్షణానికి దగ్గిరపడుతున్న మృత్యువును గమనించి కూడా తన మందులేమో ఆ మృత్యుదేవతను అడ్డగించగలవని ధీమాతో ఉన్నాడు యముని ముందు ఈ మందులు ఏం పనిచేస్తాయి?" అని ఆ మందహాసం అభిప్రాయం

తత్త్వాన్ని తెలుసుకున్నవారు ధన, ప్రాణాలు స్థిరంగా వుండేవని భ్రాంతి పొందరు

స్వరాజ్యం లేచి పోయింది

(17వ పేజీ తరువాయి)

ఏకాంతంలోకూడా బావ తనను అసభ్యంగా చూశ్శేదంటే—గుణవంతుడే అనాలి మరి!

అమ్మ ఎన్నుకున్న పెళ్ళికొడుక్కు ధనంతోపాటు గుణంకూడా వుండేవేగా!

ఆ మధ్య పక్కింటి పంకజం మొగుడు ఓ సంబందం తెచ్చాడు అబ్బాయి పేరు ఆనందరావు, అందగాడే ఉద్యోగం దగ్గరే వచ్చింది చిక్కు

'అదేమంత చెప్పకోదగ్గ పురుష లక్షణం కాదు' అని, పెదవి విరిచింది అమ్మ

అక్కయ్యలిద్దరు ఏకగ్రీవంగా అమ్మను బలపర్చారు పెదబావ వంటపలికాడు చినబావ మాత్రం చిన్న ఉపన్యాసం దంచేశాడు

'ఆర్ టి సి' కండక్టరంటే అల్లాటప్పాగాడనుకుంటున్నారా? జీతంలో పైసా ఖర్చు కాని ఉద్యోగం వుంటే – అది కండక్టరే డ్యూటీలో వున్నాడంటే – దారి పొడుగునా తిండి ఉచితం. ఏ డబ్బా హోటల్ దగ్గరో బస్సు ఆపేస్తాడు. ప్రయాణీకులు చచ్చినట్టు అందులో గడ్డి తింటారు. హోటలు వాడు కండక్టర్ని ఇంటల్లుడిలాగ చూసుకుంటాడు ఇక చిల్లర విషయం సరేసరి 'మిగిలిన పైసలె కలసి రూకలౌను, రోజులు గడిచిన వందలౌందలౌను' – చిల్లర లేదు – అనే పదంతో తెలివిగల కండక్టర్లు రిటైరయ్యేలోగా ఇల్లు కట్టుకోగలరు'

బావగారి వాదం బాగానే వుందనిపించింది ఇంచుమించు ఒప్పేసుకున్నట్లే తలాడించింది అమ్మ. ఇంతలో అమ్మ తాలూకు జన్మభూమి నుండి, పెత్తండ్రి పంపిన పెద్ద మనిషి యింటికి చేరుకోవడంతో పంకజం మొగుడు పారిపోవలసి వచ్చింది.

కొన్నేళ్లుగా మాటా మంతీ లేని పెత్తండిగారి నుండి కబురొచ్చిందంటేనే, కొండెక్కినంత సంబరపడిన అమ్మ—పెత్తండ్రిగారి ఏకైక సంతానానికి మునిసిపాలిటీ హెల్త్ డిపార్టుమెంటులో ఒక ముఖ్య పురుష లక్షణం దొరికిందనేసరికి ఉబ్బి తబ్బిబ్బయి పోయింది. ఆ పైన— ఆ పెద్దమనిషి మనువు మాటెత్తేసరికి, అమ్మకు పండుగే అయింది.

పైపెచ్చు ఆ పెద్దమనిషి చెప్పిన మరో విశేషం అమ్మను బాగా అలరింప జేసింది.

పురుష లక్షణం ప్రాప్తించిన మొదటి నెలలోనే హోటళ్ళవాళ్ళని హడలెత్తించాట్ట! ఆదెబ్బతో జీతానికి రెట్టింపు ఆదాయం కళ్ళ చూశాట్ట!!

ఈ విషయాలన్నీ విన్న అక్కయ్యలు, అమ్మతోపాటు హర్షించలేకపోయారు నిండ పున్నమినికూడ అమావాస్యగా భ్రమింప జేస్తాడని ఆరోపించారు

అక్కయ్యల ఆరోపణలో అతిశయోక్తి పాలు కాస్త హెచ్చుగావున్నా, అసత్యంమాత్రం లేదు. ఏడాది క్రితం అతగాణ్ణి తనూ



మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్నభాగం ఉంది

ఏకోన ఫ్రెంచి భారతదేశపు ద్రాక్షపళ్ళ బ్రాండీలలోంచి ఉత్కృష్టంగా బ్లెండు చేయబడినది.



హనీ బీ బ్రాందీ చవిచూడండి
ఒక్క సారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి

హనీ బీ బ్రాంది

ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!



"మార్కెట్ చేయువారు హెర్ బర్ట్ సన్స్ లిమిటెడ్"
"బాటిల్ చేయువారు మెక్ డొవెల్ డిస్టిలరీస్"

dCP/HBB/1a Tel

చూచింది. ఒళ్ళు ఎంత నలుపో పళ్ళు అంత తెలుపు. నవ్వినప్పుడు — అమాస రేయిలో నెలవంక ఉదయించినట్లుంటుంది.

'మీకేమ్మా! మీరు గట్టెక్కినవాళ్ళు; ఏమైనా అంటారు మీ నాన్నే వుంటే, చిన్నదాన్నికూడ గొప్పింటి కోడలుగా పంపే వారే! కూడబెట్టిందంతా మీ యిద్దరి పెళ్ళిళ్ళకే వూడ్చియిచ్చాం. నాఅదృష్టంకొద్దీ అయినవాళ్ళు వెతుక్కుంటూ వచ్చారు. అల్లుడైనా కొడుకైనా వాడే అనుకుంటాను' —అంటూ, ముక్కు చీదేసింది అమ్మ.

బావగార్లు కలుగ జేసుకుని, అమ్మను ఊరడిస్తూ, అక్కయ్యలను మందలించారు. అంతటితో ఆనాటి రభస ముగిసింది.

నిజంగా అమ్మ దూరదృష్టి ఎంతగొప్పది! వాస్తవానికి అక్కయల పెళ్ళిళ్ళు నాన్నగారు చెయ్యలేదు ఆయన తెచ్చిన సంబంధాలలో కొన్నింటిని అమ్మే త్రిప్పికొట్టింది. అమ్మకు ముందుగా పురుషలక్షణం నచ్చాలి; తర్వాతనే ఆస్తిపాస్తులు. నెలజీతం కాదు ముఖ్యం; పై సంపాదన.

పూట పూటకు ధరలు అంచెలంచెలుగా అంతరిక్షంలోకి దూసుకు పోతున్న యీ రోజుల్లో— పరిమిత సంపాదనతో సామాన్యులుపడుతున్న బాధలు తను చూడ్డంలేదూ!

ఎదురింటి వెంకాయమ్మ భర్త హైస్కూలు టీచర్. ఆ ముష్టి జీతమైనాసకాలంలో అందదు పాపం! చంటాడికి పాలడబ్బా కొనేందుకు డబ్బులేక అభిమానం చంపుకొ అమ్మను అప్పు అడిగింది. ఆ డబ్బుతో ఆమెభర్త మార్కెటుకు వెళ్లే సరికే డబ్బారేటు పెరిగింది. ఆబ్లాక్ మార్కెట్టుకు భయపడి పిల్లాడికి తనే పాలివ్వసాగింది. ఒక్కనెలకే బక్కదైపోయింది. అందచందాలు అదృశ్యమయ్యాయి.

అలాంటి పరిస్థితులకు తను తట్టుకో గలదా? ప్రభాకరం బావను వరిస్తే— తన అందచందాలకు గ్యారంటీ వుంటుందా?

అక్కయ్యలవలె తను క్లబ్బులకు వెళ్లాలన్నా, సుఖాలు పొందాలన్నా, అమ్మ మాట జవదాట రాదు—

ఇంచుమించు ఒక నిర్ణయానికి వచ్చిన స్వరాజ్యం—నిశ్చింతగా నిద్రను ఆహ్వానించింది, ఆలింగించింది.

స్వరాజ్యం లేచి పోయింది

అంతలో వేపచెట్టు మీద కలకలం.


స్వరాజ్యం పక్కమీద ఒత్తిగిలి కిటికీలోంచి పెరట్లోకి చూచింది. చీకటి పలచబడుతూంది. చెట్టుమీద కోతులు కాబోలు గంతులు వేస్తుంటే, కాకులు గోల చేస్తున్నాయి.

వంటయింట్లోంచి పార్వతమ్మ రంగడికి చివాట్లు వడ్డిస్తూ, రమణికిపనులు పురమాయిస్తోంది.

పాలమనిషి గేదెను తోలుకొచ్చి పెరటి గుమ్మం దగ్గరనిలిపి, బిగ్గరగా కేకపెట్టింది. రంగడు ఆదరా బాదరా పరుగెత్తుకొచ్చి— 'యియ్యాల సుట్టాలొస్తుంద్రు. సేరున్నర పోయ్' అన్నాడు.

'ఏందబ్బా.. కత'—అంది పాలమనిషి.

'సిన్నమ్మ గోరికి లగ్గం పెట్టుకుంటుండారు'—రంగడి జవాబు.



'అల్లుడిగోరిదేవూరు; ఏం పని ?'— పాల మనిషి ప్రశ్న

'అమ్మగోరి సొంతూరే; అయినోళ్ళే; మంచి పోలీటేలో వుద్యోగం. కల్తీ పాలమ్మే నీలాటోల్లని పట్టుకునే వుద్యోగం'

—రంగడు కిసుక్కున నవ్వాడు.

'ఓర్నాయినో! అట్టైతే ప్రమాదమే'— అని, క్షణమాగి 'ఏటబ్బా... పాలు సాలవే'— అంది పాలమనిషి.

పార్వతమ్మగారు అటుగావచ్చి— 'ఇదుగో! వెంకమ్మా! చుట్టాలొస్తున్నారు. నువ్వు ఎలాగో సర్దుబాటు చేసుకుని, అర్ధశేరు అదనంగా పోసిపో'—అని, తిరిగి వంటగదికేసి నడిచింది.

వెంకమ్మ సణుగుతూనే తపేళాను రంగడికిస్తూ, బొడ్లోంచి ఏదోతీసి, వాడిచేతిలో పెట్టి— 'ఊఁ... తపేళా కడుక్కురా' అంది.

రంగడు తపేళా కడుగుతుంటే, రమణి అడిగింది—'ఏంది మామా! జాగర్తగా దాసుకుంటుండావ్ ?'

'అరవమాక ... అర్దరూపాయ్' — రమణి చెవిలోవూది, తపేళా వెంకమ్మ కందించాడు రంగడు.

వెంకమ్మ పాలు పితికేటప్పుడు వచ్చే శబ్దం—స్వరాజ్యానికి అపసవ్యంగా తోచింది. సందేహం లేదు; రంగడు తపేళాలో నీళ్ళుంచాడు.

స్వరాజ్యం మంచందిగి, వంట గదిలోకి వెళ్ళి, అమ్మతో గుసగుసలాడి, పెరట్లోకి వచ్చేసరికి, పాల తపేళాతో ఎదురొచ్చేడు రంగడు.

స్వరాజ్యం రమణిని సమీపించి— 'ఈజెర్సీ జాకెట్టు నీకెంతో బావుంది; ఎప్పుడు కొన్నావే మిటి?'—అంది మెచ్చుకోలుగా.

'మా మావ తెచ్చిండు...నిన్న' గర్వంగా చెప్పింది రమణి.

'మీ మావకేం మహారాజు. నీళ్లని పాలు చెయ్యగలడు. ఆరకిలో వంకాయల్ని కిలో చెయ్యగలడు. ఆ కమీషన్ తోనే పెళ్ళానికి జల్సా చెయ్యగలడు'—

స్వరాజ్యంవేసిన బాణాలురమణికి సూటిగా తగిలాయి.

'అన్నాయం సిన్నమ్మగోరూ! ఆడు అట్టాంటోడు కాదు'— అహం దెబ్బతిన్నట్టు చూచింది రమణి.

పాలను పరీక్షించిన పార్వతమ్మగారు చీపురు కట్టతో రంగ ప్రవేశం చేసి — 'పోరా దొంగ వెధవా' — అని, రంగడికి రెండు వడ్డించేసరికి, రమణి నోరు చేసుకుంది.

'యెదవా గిదవా అంటే మరియాదుండదమ్మగోరూ ?'

స్వరాజ్యానికి కోపం కట్టలు తెగింది.

'మొగుడు దొంగైనందుకు బాధలేదుగాని వెధవా అంటే పొడుచుకొచ్చిందే పౌరుషం.'

'అర్ధరూపాయ్ కి ఆసపడినోడు యెదవైతే, వందలూ, యేలూ దోసుకునేవోల్లు యెదవన్నరెదవలు. సిన్నమ్మగోరూ: ఇల్లిల్లు తిరిగే వోల్లం. గొప్పోల్ల గోత్రాలన్ని మా కెరికేనండి. మీ బావయ్యల బతుకెట్టాంటిదో, రేపు రాబొయ్యే మీ ఆయన బతుకేందో —

మాకూ తెల్సు అల్లంతా పెబిల్చి దోసు కుండే దొరగార్లు, కూటికి లేనోళ్లం పైసలు తిన్కుంటే యెదవలం, యిదే ఏంటమ్మా — మీ సదువుకున్నోళ్లు సెప్పే న్యాయం ?'

— దులిపి పారేసింది రమణి

స్వరాజ్యం అవాక్కయి నిలబడింది పార్వతమ్మగారు నోరు పెద్దది చేసి, యిరుగు పొరుగును పోగేసింది

పక్కింటి పంకజం వచ్చి రావడంతోనే, రమణితో లడాయి పెట్టుకుంది

'నీ దొంగబుద్ధి పోనిచ్చుకున్నావు కాదే! ఇందుకేగా నిన్ను నేను పన్లోంచి తరిమేసింది! పార్వతమ్మగారు నేను చెప్పినా వినుకోలేదు — అంటూ జనంవైపు తిరిగి 'వీడికి యిదే నేర్పి పుంటుందండ'—అని, ఆరోపించింది

రమణి, పంకజం ధాటికి పారిపోలేదు

'పంకజమ్మగోరూ! మీ సంబడం మాకు తెల్దేంటి! బీదోల్లకి రాల్లబియ్యం పోసి, కల్తీ సరుకులియ్యటం దొంగతనం కాదేంటి? ...న్న తప్పుకు గొంతులు కలిపి ...ంచుకుంటుం ...డారు మీ దంత ఒకటే జాతం — అని, ...ంచినట్టుగా చూసి రంగు చెయ్యి ...ట్టుకు లాక్కుపోయింది రమణి

'మీదంతా ఒకటే జాతి — అనే అట్టు స్వరాజ్యం చెవుల్లో ప్రతిధ్వనించింది అంటే ...మంతా తనకంటె హీనులమని దాని తాత్పర్యమా?

...జానేమో? ...ది కూటికిలేక మొగుడి ...సాలను ప్రోత్సహించింది మరి తాము? ...న్నది చాలక, తిన్నది అరగక అక్రమార్జనకు ...శపడుతున్నామా!?

తర్కించుకొన్న కొలది స్వరాజ్యానికి — భారత మహిళాలోకమే కలుషిత మైనట్లని ...న్నిస్తోంది దేశంలో ప్రతి అనర్థానికి మహిళ బాధ్యులం వుందా? అనే సంశయం కలుగుతోంది పూర్వం—పురుషుల చేతుల్లో స్త్రీలు ...లుబొమ్మలన్నారు మరి నేడో? అన్ని రంగాలలో ముందడుగులో వున్న స్త్రీ జాతి హస్తాలలో పురుషుడు ఎండి బొమ్మలా!

ఆరోజు చిన్నక్కతో లేడీస్ క్లబ్బుకు వెళ్ళినప్పటి సంఘటనలు, సంభాషణలు నెమరువేసుకుంది స్వరాజ్యం అక్కడ అక్క ద్వారా తనకు పరిచయమైన ప్రతి గృహిణి — పతి అవినీతికి హారతి పట్టడంద్వారా, విలాస జీవితం అనుభవిస్తున్నదే అప్పుడది వాళ్ళ గొప్పతనంగా, అదృష్టంగా భావించింది—తను

తన కొడుకు లంచగొండి కావాలని తల్లి, తన భర్త అక్రమార్జనకు పాల్పడాలని భార్య, తన వరుడు అవినీతి పరుడు కావాలని వధువు —మనసార కోరుకొనే దేశంలో నీతికి చోటెక్కడ? జాతికి నీతెక్కడ?

స్వరాజ్యం తల తిరిగిపోతోంది దేశంలో నిర్విఘ్నంగా సాగుతున్న అవినీ క్రతువుకు అక్కయ్యలవంటి తమూ, ఒక సమి కావలసిందేనా?

స్వరాజ్యం లేచి పోయింది

స్వరాజ్యం పిచ్చిగా జుట్టు పీక్కుంది. శయ్యమీద పడి అసహనంగా దొర్లింది.

'ధనమా – గుణమా' అనే సమస్యలోని గూఢార్థం రమణి తిట్లద్వారా, స్వరాజ్యానికి అర్థమయ్యే సమయానికి సూర్యోదయమైంది.

నూతనోత్సాహంతో బాలభానుని దర్శించిన స్వరాజ్యం లేచి కూర్చుని–'నేను అవినీతిని వరించను' అని, పిడికిలి బిగించి శపథం చేసింది.

'ఏమిటే...నీలో నువ్వు గొణుక్కుంటున్నావు! పెళ్ళివారొచ్చే వేళవుతోంది. లేచి తల స్నానం చెయ్' –ఆదేశిస్తూ సమీపించిన పార్వతమ్మగారు, కూతురి వాలకాన్ని చూచి–'పొద్దున్నే వెధవ గోలతో మనసు పాడుచేసుకున్నట్టున్నావు; లేచి పద' –అంది ఆప్యాయంగా.

'పోతున్నానమ్మా; లేచిపోతున్నా'నంటూ, మంచం దిగిపోయింది స్వరాజ్యం...అంతే.

* * *

మరునాటి నుండి పార్వతమ్మగారు — ఎవరెదురైై ఏమడిగినా–'నాచిన్నకూతురుస్వరాజ్యం లేదూ. అది దాని మేనత్తతో లేచిపోయింది' –అని, కసిగా చెప్పడం ప్రారంభించింది.

ప్రశ్నావళికి తమ సందేహాలు పంపేవారు కవర్ పై లేదా కార్డు పై శీర్షిక పేరు వ్రాసి, సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వార పత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003 అనే చిరునామాకే తమ సందేహాలు పంపాలి

సం.



స్వాతంత్ర్య సమరయోధురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి. అత్యంత ప్రముఖ ప్రజా సేవకురాలు, ఆచార్య కృపలానీ సతీమణి అయిన శ్రీమతి సుచేత కృపలానీ గారు నెల డిసెంబరు 1 వ తేదీన న్యూఢిల్లీలో గుండెజబ్బుతో కాలధర్మం చెందారు ఆమె వయస్సు 67 సంవత్సరాలు

అవీ–ఇవీ–అన్నీ

వి ఫి. సో చిత్రోత్సవం

విజయవాడ ఫిలిం సొసైటీవారు తమ మొదటి వార్షికోత్సవ సందర్భంగా జాతీయ సమైక్యతా చలన చిత్రోత్సవాన్ని ఏర్పాటు చేశారు

ఈ చిత్రోత్సవంలో మొదటి చిత్రంగా డిసెంబర్ 1వ తేదీన స్థానిక శ్రీవెంకటేశ్వరాథియేటర్‌లో 'ఎడకల్లు గుడ్డ మేలె' (ఎడకల్లు కొండ మీద) అనే కన్నడ చిత్రాన్ని ప్రదర్శించారు

అరిషడ్వర్గాలు సౌశీల్యబలహీన క్షణాల్లో విజృంభించి మనిషి పతనానికి ఎలా దోహదం చేస్తాయో నిరూపించే కథ యిది చక్కని సాంకేతిక విలువలతో, ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన ఈ చిత్రం కన్నడ చిత్ర రంగంలో సంచలనాన్ని సృష్టించింది కథానాయికగా జయంతి నటన ప్రేక్షకుల హృదయాల్లో పది కాలాలపాటు నిలిచే విధంగా ఉంది

ఈ చిత్రోత్సవంలో మొత్తం 6 వివిధ భాషా చిత్రాలని ప్రదర్శించడానికి ఏర్పాటు చేశారు

—మాధవ్

రాష్ట్ర ఫిలిం అవార్డుల కమిటీ

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావును రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం అవార్డుల కమిటీలో సభ్యునిగా నియమించారు

Printed and Published by S NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street. Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna


రాజలక్ష్మీ కంబైన్స్
రామ్ రహీమ్
నిర్మాత కె ఆర్ వి ప్రసాదరావు
దర్శకత్వం బి ఏ సుబ్బారావు
సంగీతం S రాజేశ్వరరావు
అన్నపూర్ణ పిలింస్


ASOKA
AMLA
BRILLIANTINE